సాహిత్య
గత వారంరోజుల్లో వెలువడిన
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం
fb.com/vaartha

గూగుల్ గుత్తాధిపత్యానికి అమెరికా చెక్
నటి కస్తూరికి బెయిలు మంజూరు
5లో

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
22-11-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 294 పేజీలు: 12 వెల: 6.50



గురువారం హైదరాబాద్‌లో జరిగిన కోటిదీపోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, నరేంద్ర చౌదరి తదితరులు

## ఏకత్వానికి ప్రతీక కోటిదీపోత్సవం

### అసత్యంపై సత్యం గెలుపే కార్తీకదీపాలు: రాష్ట్రపతి ముర్ము

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు21:** ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కోటి దీపోత్సవానికి విశిష్ట అతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం సాయంత్రం హాజరయ్యారు. కోటీ దిపోత్సవం వేదికగా భక్తులను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగించారు. దీపాలతో ప్రతి కార్యక్రమాన్ని ప్రారంభించడం మన సంప్రదాయమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. కోటీ దీపోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కార్తీక మాసంలో అందరూ శివున్ని కొలుస్తారన్నారు. అసత్యంపై సత్యం గెలిచన పండుగ ఇది అని తెలుగు నేలపై కార్తీక మాసం వేళ కోటీ దీపోత్సవం వేయడం ఎంతో ఆనందమని హర్షం వ్యక్తం చేశారు. అందరూ ఒక్కటై దీపాలు వెలిగించడం ఏకత్వాన్ని సూచిస్తుందని కోటీ దీపోత్సవం వేదికపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. అంతకు ముందు రాష్ట్రపతికి కోటి దీపోత్సవం నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొన్నారు. వారితో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి సీతక్క కోటి దీపోత్సవంలో పాల్గొన్నారు.

# కర్నూలులో హైకోర్టు బెంచి

### అసెంబ్లీలో తీర్మానం.. ఇప్పటికే ఆమోదించిన కేబినెట్

### కేంద్రానికి పంపుతున్నట్లు సిఎం చంద్రబాబు వెల్లడి

### కర్నూలు నుంచి లోకాయుక్త, హెచ్చార్సీ తరలింపు ఉండదన్న సిఎం

### గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడింది



**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇప్పటికే ఈ అంశంపై కేబినెట్ ఆమోదించిందని, అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని హైకోర్టు, కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని అన్నారు. హైకోర్ట్ బెంచ్‌ను కర్నూలులో ఏర్పాటు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన అనంతరం చంద్రబాబు మాట్లాడారు. లోకాయుక్త, హెచ్‌ఆర్సీ కార్యాలయాల తరలింపు ఉండదు. లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల కార్యాలయాల తరలింపు ఉండదు, అవి కర్నూలులోనే ఉంటాయి. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ఉత్తరాంధ్రలో విశాఖ, సీమలో కర్నూలు, తిరుపతి పట్టణాలను మరింత అభివృద్ధి చేస్తాం. మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం మూడు ముక్కలాటలాడి ఏ ప్రాంతం అభివృద్ధి కాకుండా చేశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మేము విశాఖ, కర్నూలులో కూడా అమరావతే రాజధాని అని ఆ ప్రాంత ప్రజలను ఒప్పించాం.

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి టిడిపితోనేసాధ్యం. గతంలో చేశాం. మళ్లీ చేసిచూపిస్తాం. రాయాలసీమగా ఎడారిగా మారుతుందని ఆలోచించి కృష్ణా జలాలను సీమకు తరలించాలని ఆలోచించింది ఎన్టీఆర్. ఇందులో భాగంగానే తెలుగుగంగ, హంద్రీనీవా, నగరి గాలేరు ప్రాజెక్టులను ఎన్టీఆర్ ప్రారంభించారు. వాటిని పూర్తి చేసేది కూడా ఎన్డీయేనే. నదుల అనుసంధానం చేసి, పోలవరం పూర్తి చేసి గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్తే గేమ్ ఛేంజర్ అవుతుంది. కియా పరిశ్రమను తీసుకొచ్చేందుకు యేడాదిలోనే గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తి చేశాం. కియా రాకతో అనంత జిల్లా ముఖచిత్రం మారిపోయింది. హార్టికల్చర్ అభివృద్ధి చేస్తే మహర్దశ వస్తుంది. అనంతపురానికి బెంగళూరు ఎయిర్ పోర్టు, కర్నూలుకు హైదరాబాద్ >>2



## ఐదేళ్లలో 5 లక్షల
# ఐటి జాబ్‌లు

### కేంద్ర డేటా పాలసీ ఖరారైతే రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు: అసెంబ్లీలో ఐటి మంత్రి లోకేష్

**మంగళగిరి,నవంబరు 21,ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో కొందరు ఐటి కంపెనీల్లో కూడా వాటాలు అడగడంతో వారు రాష్ట్రం విడిచి వెళ్లిపోయారని రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.విశాఖలో ఐటి పరిశ్రమ అభివృద్ధిపై శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్,గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్‌రాజు, ఈశ్వరరావు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ...రాష్ట్ర విభజన తర్వాత ఒకే రాజధాని,అభివృద్ధి వికేంద్రీకరణ అనే నినాదంతో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ముందు కెళ్లారు.అందులో భాగంగా విశాఖలో ఐటి పరిశ్రమ అభివృద్ధికి కృషిచేశారు.నేడు ప్రపంచవ్యాప్తంగా ఐటి రంగంలో 20శాతం మంది తెలుగువారు ఉండడం హర్షణీయం.2014-19నడుమ రాష్ట్రానికి దాదాపు 150కంపెనీలు రావడంతో 50వేల మందికి ఉపాధి లభించింది. డాటా సెంటర్‌ను రప్పించేందుకు అప్పట్లో అదానితో ఒప్పందం చేసుకున్నాం.విశాఖలో ఐటి రంగం ప్రముఖులతో కాంక్లేవ్‌పెట్టాం.ఐటి రంగంలో రాష్ట్రాభివృద్ధి చెందుతున్న తరుణంలో గత ప్రభుత్వం చర్యలతో బ్రేక్ పడింది.

గత ప్రభుత్వంలో ఒక మంత్రి కోడిగుడ్డు కథలతో రాష్ట్రాన్ని నవ్వుల పాల్జేశారు. ఇదివరకెన్నడూ లేని విధంగా ఐటి కంపెనీల్లో వాటాలడిగారు. నాటి ప్రభుత్వ అనాలోచిత చర్యలతో నిక్స్,ఎస్ టిబిఐ వెళ్లిపోయాయి. ఫలితంగా ఏపి యువత నష్టపోయింది. గత ఐదునెలల్లో ఐటి కంపెనీలు, ఐటా ప్రతినిధులతో మాట్లాడాను. తమ కృషి ఫలితంగా త్వరలో విశాఖకు టిసిఎస్ రాబోతోంది. మూడు నెలల్లో టిసిఎస్ విశాఖలో టిసిఎస్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. దీంతోపాటు విశాఖలో క్యాంపస్ ఏర్పాటుకు కూడా వారు ఒప్పుకున్నారు. ఇన్ఫోసిస్ సంస్థను కూడా క్యాంపస్ ఏర్పాటు చేయాలని కోరా.ఇందుకు అవసరమైన భూముల కోసం వెదుకుతున్నాం.ఆరునెలల్లో కొబ్బరికాయ కొడతాం.ముఖ్యంగా ఐటి పరిశ్రమలు రావడానికి అవసరమైన ఏకో సిస్టమ్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఐటి రంగంలో రాబోయే 5ఏళ్లలో 5లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నాం.

**డాటారంగంలో పెట్టుబడులపై దృష్టి**

ఇటీవల తాను యుఎస్ పర్యటనకు వెళ్లి పలువురు డాటా సెంటర్ల అధినేతలతో మాట్లాడాను. 2019-24నడుమ డాటా సెంటర్లపై ఎటువంటి ఫోకస్ పెట్టలేదు.దాంతోఆయా సంస్థలు ముంబై, తమిళనాడు, తెలంగాణాలకు వెళ్లిపోయాయి.సరైన పాలసీతో ముందుకు వెళ్లంటే విశాఖ డాటా సెంటర్ క్యాపిటల్ అయ్యేది. ఈ రంగంలో ప్రతి ఏటా 300 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయి. అందులో వంద బిలియన్ డాలర్లు ఏపికి తేవాలన్నది నా లక్ష్యం. నేను డాటా సెంటర్ కంపెనీలతో మాట్లాడినప్పుడు వారు పలు సమస్య లను నా దృష్టికి తెచ్చారు.ముఖ్యంగా డేటా సెక్యూరిటీ,ట్యాక్సేషన్,డాటా ఎంబసీలపై >>2



ప్రధాని మోడీకి 'డొమినికా అవార్డ్ ఆఫ్ ఆనర్' పురస్కారాన్ని అందజేస్తున్న డొమినికా అధ్యక్షురాలు సిల్వేనీబర్టన్

## మరో రెండు అత్యున్నత
# విదేశ పురస్కారాలు

### ప్రధాని మోడీని ఘనంగా గౌరవించిన గయానా, డొమినికా అధ్యక్షులు

2లో

## మన్ కి బాత్ తరహాలో ప్రజలతో ముఖాముఖికి
# సిఎం సిద్ధం

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబునాయుడు ప్రతివారం ప్రజలతో ముఖాముఖి సంభాషణను నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.ప్రధాని మన్‌కి బాత్ తరహాలో ఈ కార్యక్రమం చేపట్టే ఆలోచన చేస్తున్నారు.ప్రతి నెలా చివరి ఆదివారం ఉదయం కాగానే ప్రధాన మంత్రి మన్ కీ బాత్ గుర్తొస్తోంది. 2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోడీ ప్రజలతో ఏదో ఒక రూపంలో నిరంతరం సంప్రదింపులు జరిపి తన మనసులోని భావాలను వ్యక్తీకరించడానికి ఏర్పాటు చేసుకున్న వినూత్న కార్యక్రమం. ఈ తరహాలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ప్రజలతో నేరుగా మాట్లాడేందుకు సిద్ధమవుతున్నారు.

సంక్రాంతి నుంచి మీతో మీ చంద్రబాబు కార్యక్రమానికి శ్రీకారం చుట్టేదిశగా దీనిపై చర్చలు జరుగుతున్నాయి. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1995 నుంచి 2004 మధ్య డయల్ యువర్ సిఎం కార్యక్రమం నిర్వహించారు. ఇప్పుడు మన్ కీ బాత్, డయల్ యువర్ సిఎం కార్యక్రమాల కలయిక ద్వారా ప్రజలతో మమేకం అయ్యేందుకు సిద్ధమవుతున్నారు. త్వరలోనే ప్రజలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించనున్నట్లు బుధవారం శాసనసభ వేదికగా చంద్రబాబు ప్రకటించారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆడియో/ వీడియో విధానంలో దీన్ని నిర్వహించే అవకాశంఉంది. ప్రజలకు జవాబు >>2



## విశాఖలో 7 రెట్లు పెరిగిన
# వాయు కాలుష్యం
### -డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ తీరంలో వాయు కాలుష్య స్థాయి 7 రెట్లు పెరిగిందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు.విశాఖ తీరంలో వాయు కాలుష్యం పై శాసన మండలిలో ప్రశ్నోత్తరాలు నిర్వహించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమాధానమిచ్చారు. వాయు కాలుష్యం జరగకుండా పరిస్థితి మెరుగుకు చర్యలు చేపట్టామన్నారు. పారిశ్రామిక వృద్ధికి ప్రోత్సాహమందిస్తున్నట్లు చెప్పారు. విశాఖలో భారీ పెట్టుబడుల ఆకర్షణపై ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొన్నారు. పర్యావరణ క్షీణత, కాలుష్య ప్రభావం తగ్గించేందుకు చర్యలు చేపట్టాం. దీనిపై పిసిబి అధ్యయనం చేస్తోంది. 2025 జనవరిలో ఈ నివేదిక వస్తుంది. అది రాగానే విశాఖలో తగిన కార్యాచరణ చేపడతాం.

గ్రీన్ ఎనర్జీని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. కంప్రెస్డ్ బయోగ్యాస్ వినియోగంతో కాలుష్యం తగ్గిస్తాం. థర్మల్ పవన్ ప్రాజెక్టుల ప్లైయాష్ కూడా పొల్యూషన్‌కు కారణం.సిమెంట్ తయారీకి ప్లైయాష్‌వాడి దీన్ని కట్టడిచేస్తాం. విశాఖ, >>2

# సమస్యలపై స్పందించండి

### పార్లమెంటు సమావేశాల్లో అనుసరించవలసిన వ్యూహంపై చర్చ

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** పార్లమెంటు ఉభయ సభల్లోను పార్టీ మార్గదర్శకాలకనుగుణంగా సమస్యలపై స్పందించాలని వైయస్సార్సీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ ఎంపీలతో సమావేశమయ్యారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు.పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు తదితర అంశాలను కూడా పార్లమెంటులో ప్రస్తావించాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎక్కడా రాజీ పడబోమని వైయస్సార్సీ ఎంపీలు స్పష్టీకరించారు. సమావేశం తర్వాత ఎంపీలు పిల్లిసుభాష్. తనూజా రాణి, మేడా రఘునాధ రెడ్డి, గొల్ల బాబూరావుతో కలిసి మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సమావేశంలో చర్చించాం. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, అన్ని కీలక అంశాలను పార్లమెంటు ఉభయ సభల్లో లేవనెత్తుతాం. ప్రధానంగా రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించాలన్న నిర్ణయం వల్ల కలిగే నష్టాన్ని సభలో ప్రస్తావిస్తాం. ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తులో నిర్మించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తాం.

ప్రధానికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తాం. అలాగే ప్రాజెక్టు పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేయాలని, ఆర్ అండ్ ఆర్ నిధులు తక్షణమే విడుదల చేసి ముంపు ప్రాంతవాసులకు న్యాయం చేయాలని కోరుతాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రయత్నాన్ని అడ్డుకుంటాం. అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం. ఢిల్లీలో ధర్నా చేపడతాం. విభజన వల్ల తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా సాధించే విషయంలో ఏ మాత్రం వెనకడుగు వేయబోము. రాష్ట్ర ప్రజల చిరకాల కోరిక సాకారమయ్యేలా మా వంతుగా గట్టి ప్రయత్నం చేస్తాం. ఆ దిశలో కేంద్రంపై ఒత్తిడి



తీసుకొస్తాం. వక్ఫ్ బిల్లుకు సంబంధించి మేం చాలా పట్టుదలగా ఉన్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ బిల్లును ఆమోదించే ప్రసక్తి లేదు. దీనిపైనా ఆందోళన చేయాలని మా అధ్యక్షుడు నిర్దేశించారు. మనది సెక్యులర్ దేశం. వక్ఫ్ బిల్లుతో దానికి అర్థం లేకుండా చేస్తే.. ముస్లిం మైనారిటీల తరపున అవసరమైతే పార్లమెంట్‌ను >>2

## ఇంగ్లీషు లేదా తెలుగు మాధ్యమంలో టెన్త్ పరీక్షలు

### గందరగోళానికి తెరవేసిన ప్రభుత్వం

**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** పదో తరగతి విద్యార్థులు వారి సౌలభ్యాన్ని అనుసరించి తెలుగు లేదా ఇంగ్లిష్ మీడియంలలో పరీక్షలు రాసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. పబ్లిక్ పరీక్షలకు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసే సమయంలో మీడియంని ఎంపిక చేసుకోవచ్చని, ఇప్పటికే దరఖాస్తులు సమర్పించిన వారు కావాలంటే ఆప్షన్ను మార్చుకోవచ్చని సూచించింది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 16 తరగతుల వారిని ఒకేసారి ఇంగ్లిష్ మీడియంలోకి మార్చుతూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం 2020-21లో ఆదేశాలిచ్చింది. అయితే ఇంగ్లిష్ మీడియం అమలుపై సుప్రీంకోర్టులో కేసు దాఖలైనందున ఇంగ్లిష్ మీడియం అని వాడకుండా ఒకే మీడియం ఉండాలని ఆదేశించారు.అంటే అనధికారికంగా ఇంగ్లిష్ మీడియమే అన్నట్లు వ్యవహరించారు. ఒక్కో తరగతి ఇంగ్లిష్ మీడియంలోకి మార్చుతున్నట్లు ప్రకటిస్తూ, పదో తరగతిలోకి వచ్చిన విద్యార్థులు ఇంగ్లిష్ మీడియంలోనే పరీక్షలు రాయాలనే నిబంధన పెట్టారు. ఒకే మీడియం అమలు చేయాలని చెప్పడం మినహా ఏ మీడియం అనేది చెప్పకపోవడంతో చాలా పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లిష్ మీడియంలను కొనసాగించారు. ఇలా తెలుగు మీడియంలో చదివిన విద్యార్థులు తెలుగులో పరీక్షలు రాసేందుకు >>2



## రాయదుర్గం,మైలవరం, పామిడిలో
# టెక్స్టైల్ పార్కులు
### - చేనేత మంత్రి సవిత

**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలుచోట వీవర్‌శాలలు, కస్టర్లు ఏర్పాటు చేయబోతున్నామని రాష్ట్ర బిసి, ఇడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మిగనూరులో టెక్సటైల్స్ పార్కుపై టిడిపి ఎమ్మెల్యే బి.జయనాగేశ్వరరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సవిత సమాధానం చెప్పారు. 2015 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేనేతలకు ఆసరాగా ఉండేలా ఎమ్మిగనూరులో టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటుకు నిర్ణయించారు. ఇందుకు 90 ఎకరాలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేశారన్నారు.

తరవాత జగన్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల మాదిరిగా చేనేత రంగం కూడా పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. పేదల ఇళ్ల పేరుతో ఎమ్మిగనూరు టెక్స్ టైల్స్ పార్కులో 14 ఎకరాలను వైసీపీ ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ నిర్ణయంపై తాము కోర్టుకువెళ్లి స్టే తీసుకొచ్చి... టెక్స్ టైల్స్ పార్కు భూములను >>2

# మళ్లీ భారీ వర్షాలు
### 24 నుంచి అల్పపీడన ప్రభావం

**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రెవెన్యూ శాఖ (విపత్తుల నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా తెలిపారు. రైతులు తక్షణమే వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పలు జిల్లాలలో వరి కోతల సీజన్ ప్రారంభం కావడంతో ప్రత్యేకించి వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. విపత్కర పరిస్థితులను రైతులు ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడనుండగా, ఈ ప్రభావంతో ఈనెల 23న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందన్న అంచనాలు ఉన్నాయని సిసోడియా తెలిపారు.

మరో రెండు రోజుల్లో ఈ అల్పపీడనం వాయుగుండంగా మారుతుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోందని, ఫలితంగా ఈనెల 24వ తేదీ నుంచి అల్పపీడన ప్రభావంతో తమిళనాడు, కేరళలో విస్తారంగా, దక్షిణ కోస్తా, రాయలసీమలో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని రెవెన్యూ శాఖ (విపత్తుల నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా వివరించారు.



గురువారం కాగ్ చీఫ్‌గా సంజయ్‌మూర్తిచేత ప్రమాణస్వీకారం చేయిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## కాగ్ చీఫ్‌గా సంజయ్‌మూర్తి ప్రమాణం

**న్యూఢిల్లీ, నవంబరు 28:** ఉన్నతవిద్యాశాఖ మాజీ కార్యదర్శి సంజయ్‌మూర్తి కంట్రోలర్ ఆడిటర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంజయ్‌మూర్తిచేత ప్రమాణం చేయించారు. 1989బ్యాచ్ హిమాచల్‌కేడర్ ఐఏఎస్ అధికారిఅయిన మూర్తిప్రస్తుతం ఉన్న గిరిష్‌చంద్రముర్ము స్థానంలో నియమితులయ్యారు. రెండురోజులక్రితమే సంజయ్‌మూర్తిని కాగ్‌గా నియమిస్తున్నట్లు కేంద్రంప్రకటించింది. గిరిష్‌చంద్రముర్ము పదవీకాలం బుధవారంతో ముగియనున్నది. రాష్ట్రపతిభవన్ గణతంత్ర మండపంలో భారత కాగ్‌గా సంజయ్‌మూర్తి ప్రమాణంచేసారు. ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌కర్, విద్యామంత్రి ధర్మేంద్రప్రధాన్, వాణిజ్య శాఖ మంత్రి పియూష్‌గోయల్ తదితరప్రముఖులు ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఐదేళ్లలో 5 లక్షల ఐటి జాబ్‌లు

>> కేంద్రస్థాయిలో పాలసీ ఫ్రేమ్‌వర్క్ చేయాల్సి ఉంది,దీనిపై కూడా చర్చలు జరుపుతున్నాం. భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణ పనులు శరవేగంతో ముందుకు సాగుతున్నాయి. సోషల్ ఏకో సిస్టమ్ ఏర్పాటులో భాగంగా భారత్‌లోనే అతిపెద్ద కన్వెన్షన్ సెంటర్ త్వరలో విశాఖకు రాబోతోంది.దీంతోపాటు వేలాది గా హోటల్స్ కూడా రావాల్సి ఉంది.ఐటీతో టూరిజంను ఇండస్ట్రీగా గుర్తించే పాలసీ తెచ్చాం.నేను రెండోసారి మంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఐటిలో ఉన్న టాప్ 100 కంపెనీలతో ప్రాథమిక చర్చలు జరిపా,ఇప్పటికే విజయం సాధిస్తాం.ఆయా సంస్థలను విశాఖకు రప్పిస్తాం.ఫార్చ్యూన్ 500కంపెనీలు గ్లోబల్ డెలివరీ సెంటర్ల (జిసిసి) ఏర్పాటుకు కొత్త పాలసీ తేవాల్సి ఉంది.దీనిపై కసరత్తు ప్రారంభించాం,వచ్చేనెలలో పాలసీ తెస్తాం. విశాఖలో గ్రేడ్ ఏ ఆఫీస్ స్పేస్ అందుబాటులో కి తేవాల్సి ఉంది.ఇందుకోసం రియల్ ఎస్టేట్ డెవలపర్స్‌తో కూడా చర్చిస్తున్నాం.డేటా సెంటర్ పాలసీ-అవుట్ రీచ్- సోషల్ ఏకో సిస్టమ్ కోసం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నాం.ఐటి కంపెనీలకు సంబంధించిన ఇన్సెంటివ్స్ పెండింగ్‌లో ఉన్నాయి.ఇందుకోసం ఐటీపీఐ బడ్జెట్ 500కోట్లు కేటాయించాం.

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ముందుకు**

వివిధ సంస్థలు తమ యూనిట్లు ఏర్పాటు చేసేక్రమంలో ఒకనెల లేట్ అయినా తమ అంచనాలు తారుమారు అవుతాయని టాటా చైర్మన్ చంద్రశేఖరన్ చెప్పారు.అటువంటి సమస్యలు తలెత్తకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై ఫోకస్ పెట్టాం.పరిశ్రమలకు సంబంధించిన అనుమతులకు సంబంధించి ప్రతివారం ఫాలో అప్ చేస్తున్నాం.రిలయన్స్ బయో ఇంధన సంస్థ 700యూనిట్లు రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది.రాష్ట్రానికి రావడానికి ఆసక్తి కనబర్చే ఐటి సంస్థలతో పరిచయం ఉన్న ఎమ్మెల్యేలు,ఉన్నతస్థాయిలో ఉన్న తెలుగువారు తమకు తెలియజేస్తే వారితో చర్చలు జరుపుతాను ఎక్కడికి వెళ్లడానికైనా నేను సిద్ధంగా ఉన్నా..అందరం కలిసికట్టుగా మనందరం పనిచేస్తే రాబోయే ఐదేళ్లలో ఐటి రంగంలో 5లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని సాధిస్తాం. ఒకసారి భారీఎత్తున ఐటి పరిశ్రమలు విశాఖకు వస్తే ఏ ప్రభుత్వం వచ్చినా వాటిని ఏమీ చేయలేరు.టైర్-2, టైర్-3 సిటీలకు కోవర్కింగ్ స్పేస్ ఇచ్చి ఐటి కంపెనీలను రప్పించే విషయంపై కూడా ముఖ్యమంత్రితో చర్చిస్తున్నాం.నేను మంత్రి అయ్యాక అదాని డేటా సెంటర్ ఏర్పాటుపై ఆ సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపాను.నేషనల్ లేవల్‌డేటా పాలసీ వస్తే రాష్ట్రానికి పెద్దఎత్తున డాటా పరిశ్రమలు,పెట్టుబడులు వస్తాయి. ఇందుకోసం ఐటి హిల్స్‌పై భూముల కేటాయింపుకు సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. రాబోయే 3నెలల్లో కనీసం రెండు డాటా కంపెనీలు విశాఖకు వచ్చే అవకాశముంది.డాటా సెంటర్ల ఏర్పాటుకు ముఖ్యంగా సింగపూర్ నుంచి సి ల్యాండింగ్ కేబుల్ రావాల్సి ఉంది.దీనితోపాటు నిక్సీని కూడా విశాఖకు రప్పించడానికి కృషిచేస్తామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# కర్నూలులో హైకోర్టు బెంచి

>> ఎయిర్ పోర్టు, చిత్తూరుకు చెన్నై ఎయిర్ పోర్టులు దగ్గరగా ఉన్నాయి...ఈ మూడు అవకాశాలను అభివృద్ధికి ఉపయోగించుకోవచ్చు. సీమలోనూ మంచి రోడ్లు వచ్చాయంటే టిడిపి హయాంలోనే. ఓర్వకల్లులో ఎయిర్ పోర్టు పెట్టాం. తిరుపతి ఎయిర్ పోర్టును విస్తరించి సర్వీసులు పెంచేలా చేశాం. కడప ఎయిర్ పోర్టులో రాత్రి సమయంలోనూ విమానాలు దిగే అవకాశం కల్పించాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో నాలుగు ఎయిర్ పోర్టులు ఉన్నాయి. ఎడ్యుకేషన్ హబ్‌గా సీమను మార్చుతామన్నారు.రాయలసీమలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చాం. తిరుపతిని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చుతున్నాం. తిరుపతి ఐటీ, ఐజర్, కర్నూలులో ట్రిపుల్ ఐటీ, ఉర్దూ యూనివర్సిటీ, అనంతపురంలో సెంట్రల్ వర్సిటీ పెట్టి ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చాం. యువగళంలో ప్రకటించిన విధంగా మిషన్ రాయలసీమ హామీలను నెరవేర్చుతాం. హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు 90 శాతం రాయితీతో డ్రిప్ సబ్సిడీ ఇచ్చాం..కానీ గత ప్రభుత్వం దాన్ని కూడా రద్దు చేసింది. మళ్లీ రాయితీతో డ్రిప్ ను రైతులకు అందిస్తాం. గత ప్రభుత్వం రాయలసీమకు చీమంత మేలు కూడా చేయలేదు. తిరుపతి హార్డ్ వేర్ హబ్ గా మారింది టిడిపి హయాంలోనే. కేంద్రం రెండు ఇండస్ట్రియల్ పార్కులు ఇస్తే వాటిని కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తిలో ఏర్పాటు చేశాం. వీటి అభివృద్ధికి రూ.5 వేల కోట్లు మంజూరయ్యాయి. ఓర్వకల్లును డ్రోన్ హబ్ గా మార్చేందుకు 300 ఎకరాలు కేటాయించాం. కర్నూలను బెస్ట్ సిటీగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, లా అండ్ ఆర్డర్ వంటి అంశాలపై ప్రసంగించిన సీఎం.. ఇదే సమయంలో జగన్ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న దారుణాలపైనా చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇతర అంశాలపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు కీలక ప్రసంగం చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో గంజాయి నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని సిఎం చంద్రబాబు విమర్శించారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా.. వాటి మూలాలు ఏపీలోనే ఉండేవని.. వైసీపీ పాలన ఆ విధంగా సాగిందని దుయ్యబట్టారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తే టిడిపి ఆఫీసుపైనే దాడికి తెగబడ్డారన్నారు. గతంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.

**ఇది ఆనందించదగ్గ పరిణామం**

ఇక కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు తీర్మానాన్ని మంత్రి ఎండీఫరూక్ సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ..రాయలసీమలో హైకోర్టు బెంచ్ ప్రయత్నం ఎంతో ఆనందించదగ్గ పరిణామమన్నారు. వైసీపీ వచ్చాక మూడు రాజధానులు పేరుతో కర్నూలులో న్యాయ రాజధాని అని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. రాయలసీమ వాసులను నిలువునా మోసం చేశారు నాటి ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి అంటూ విరుచుకుపడ్డారు. అప్పట్లో 22 మంది ఎంపీలు ఉన్నా హైకోర్టు తరలింపుకు ఎలాంటి చర్య చేయలేదన్నారు. న్యాయరాజధాని కర్నూలు అని జగన్ అంటారని.. అదే జగన్ ఏపి జుడిషియల్ అకాడమీని మంగళగిరిలో ఏర్పాటు చేసునటు జీవో ఇచ్చారని తెలిపారు.

ఈ నిర్ణయం అత్యంత దుర్మార్గమన్నారు. హామీలను, ప్రభుత్వ ఉత్తర్వులకు ఆనాడు పొంతన లేదని అన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ పెట్టే ఆలోచన ఉందని.. అయితే ఆ ఆలోచన విరమించినట్లు 2022 నవంబర్ 25న సుప్రీంకోర్టుకు తెలిపిందన్నారు. తద్వారా జగన్ రాయలసీమ ద్రోహిగా మిగిలి పోయారని చెప్పారు. ప్రజాగళం యాత్రలో ఇచ్చిన హామీ మేరకు నిర్ణయం తీసుకొని కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రాసెస్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. దేశంలో వేరు రాష్ట్రాల్లో 16 బెంచ్‌లు పనిచేస్తున్నాయన్నారు. రాష్ట్ర జనాభా 5 కోట్లు అయితే రాయలసీమలో కోటి 50 లక్షలు మంది ఉన్నారని... విస్తీర్ణం 43శాతం ఉందన్నారు. రాయలసీమ బిడ్డగా సీఎం చంద్రబాబు నాయుడు రాయలసీమకు అందిస్తున్న వరంగా హైకోర్టు బెంచ్‌ని చెప్పుకోవాలని కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు.

## పర్యాటక రంగంలో అద్భుతమైన కార్యక్రమాలు: మంత్రి దుర్గేష్

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త టూరిజం పాలసీ ద్వారా పర్యాటక రంగంలో అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టనున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌తెలిపారు.శాసన మండలిలో పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు.నూతన పర్యాటక పాలసీతో పర్యాటక రంగానికి నూతనోత్తేజం వచ్చిందన్నారు. ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పర్యాటక రంగంలో నెంబర్ 1గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. పీపీపీ విధానంలో రాష్ట్ర పర్యాటక రంగం అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు మంత్రి కందుల దుర్గేష్,పెట్టుబడిదారులను ఆకర్షించేలా, రాయితీలు కల్పిస్తూ పర్యాటక రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. పర్యాటక ప్రాంతంలో పర్యాటకులు 56 రోజులు ఆహ్లాదంగా గడిపేలా టూరిజం సర్క్యూట్‌లు ఏర్పాటుటెంపుల్, అడ్వెంచర్, ఎకో టూరిజంలు కలుపుతూ టూరిజం సర్క్యూట్‌లు ఏర్పాటు మంత్రి దుర్గేష్‌చేస్తున్నామన్నారు.టూరిజం సర్క్యూట్ లు, టూరిజం హబ్ లతో రాష్ట్ర పర్యాటక రంగం అభివృద్ధి దిశగా అడుగులు: మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.9 జిల్లాల్లో 774 కి.మీల పరిధిలో ప్రతి జిల్లాకొక పర్యాటక కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. 25 టూరిజం సర్క్యూట్‌లు రూపొందించామని వెల్లడించిన మంత్రి దుర్గేష్., తద్వారా ఎకో, క్రూయిజ్,టెంపుల్, బీచ్, రిలీజియస్, వెల్ నెస్, అగ్రి టూరిజంలు అభివృద్ధి చేస్తామన్నారు.



ఢిల్లీ మాజీ సిఎం కేజ్రీవాల్ బంగ్లా నవీకరణకు భారీగా ఖర్చు చేసినందుకు బిజెపి కార్యకర్తలు నిరసన ప్రదర్శన జరిపిన దృశ్యం

# మరో రెండు అత్యున్నత విదేశ పురస్కారాలు

**జార్జిటౌన్, నవంబరు 21:** భారత ప్రధానినరేంద్రమోడీకి ఆఫ్రికా ఖండంలోని గయానా, డొమినికా దేశాలు తమ దేశ అత్యున్నత పురస్కారాలను ప్రకటించాయి. కొవిడ్ మహమ్మారి సమయంలో ప్రధానిమోడీ ఆధ్వర్యంలో భారత్ తమ దేశాలనువ్యాక్సిన్‌తో ఆదుకున్న తీరుకు గౌరవార్థం ఈ పురసానకరాలు ప్రకటించాయి. కేవలం ఈ రెండుదేశాలకే కాకుండాప్రపంచంలోని అనేక దేశాలకు కొవిడ్ వ్యాక్సిన్‌ను సరఫరాచేసి మోడీ ప్రపంచదేశాల పౌరులను రక్షించారని అన్నారు. ప్రస్తుతం గయానాలో పర్యటిస్తున్న ప్రధానిమోడీ ఆదేశ అధ్యక్షుడు ఇర్ఫాన్ ఆలీ చేతులమీదుగా "ది ఆర్డర్ ఆఫ్ఎక్సెలెన్స్" పురస్కారం అందుకున్నారు. తనకు లభించిన గౌరవం 140 కోట్ల మంది భారతీయులకు లభించిన గౌరవమని ఈ సందర్భంగా ప్రధానిమోడీ పేర్కొన్నారు. అంతకుముందు ప్రధానికి రిపబ్లిక్ ఆఫ్ డొమినికా దేశం కూడా దేశ అత్యున్నత పురస్కారాన్ని అందించింది. ఇండియా కారికామ్ సదస్సు సందర్భంగానే డొమినికా దేశం అధ్యక్షురాలు సిల్వేనీబర్టన్ చేతులమీదుగా 'డొమినికా అవార్డ్ ఆఫ్ ఆనర్' పురస్కారాన్ని అందుకున్నారు. కొవిడ్‌కాలంలో అందించిన మానవతా సాయానికిగాను డొమినికా భారత్‌ను మరిచిపోలేదని, ఆదేశంతో తమ ద్వైపాక్షిక బంధం మరింత బలపడేవిధంగా ఆ భారత ప్రధానిని సముచితంగా సత్కరించుకోవడం తమ దేశ బాధ్యత అని సిల్వేనీ అన్నారు. ప్రధాని తనకు లభించిన పురస్కారాలు భారతప్రజలకు అందించిన గౌరవ పురస్కారాలని అన్నారు. ప్రధాని స్కెరిట్‌మాట్లాడుతూ ఆపత్సమయంలో భారత్ తమకు 70వేల డోసుల ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ సరఫరాచేసిందని, అదే జీవనాధారంగా దేశానికి లభించిందని ప్రధాని స్కెరిట్ మోడీ సేవలను కొనియాడారు.

# సమస్యలపై స్పందించండి

>> స్తంభింపచేస్తాం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు నాటి నుంచి మా పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులు, ఆస్తుల విధ్వంసం, హత్యలు, హత్యా యత్నాలు జరుగుతున్నాయి. ఇటీవల సోషల్ మీడియా పోస్టులు సాకుగా చూపుతూ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి దారుణంగా వేధిస్తున్నారు. పోలీస్ కస్టడీలో థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారు. సోషల్ మీడియా కార్యకర్తలపై వేర్వేరు చోట్ల కేసులు నమోదు చేస్తున్నారు. ఒకరిద్దరిపై ఏకంగా 15 కేసులు నమోదు చేయడం, కూటమి ప్రభుత్వ కక్షసాధింపునకు నిదర్శంగా నిలుస్తోంది. ఇంత తీవ్రమైన దారుణాలు గతంలో ఎన్నడూ చూడలేదు. మరో వైపు టిడిపికి చెందిన సోషల్ మీడియా పెడుతున్న దారుణమైన పోస్టులపై మా పార్టీ నాయకులు సాక్ష్యాధారాలతో సహా, ఎన్ని ఫిర్యాదులు చేసినా, ఎక్కడా పోలీసులు స్పందించడం లేదు. కనీసం కేసు కూడా నమోదు చేయడంలేదు. ఈ విషయాలనుకూడా పార్లమెంటు సమావేశాల్లో ప్రస్తావిస్తాం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలు, చట విరుద్ధమైన అరెస్టుల వ్యవహారాన్ని జాతీయ స్థాయిలో అన్ని పార్టీల దృష్టికి తీసుకెళ్తామని ఎంపీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ వివరించారు.

## వాయు కాలుష్యం

>> గుంటూరులో ఘన వ్యర్థాలతో విద్యుత్ తయారీ చేపడుతున్నాం. దీన్ని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తాం. విశాఖలో కాలుష్య నివారణ చర్యలపై తగు చర్యలు తీసుకుంటాం అనిపవన్ కల్యాణ్ చెప్పారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ అంశంపై అసెంబ్లీలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మాట్లాడారు. ప్రైవేటీకరణ చేయబోమని స్పష్టంగా చెబుతున్నామన్నారు. ప్రైవేటీకరణ వద్దని కేంద్రమంత్రిని కలిసి కోరినట్లు చెప్పారు.

# టెక్స్‌టైల్ పార్కులు

>> కాపాడామన్నారు. 2014- 19లో నాటి చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఎమ్మిగనూరులో కచ్చితంగా టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటు చేయబోతున్నామని, ఈ పార్కు ద్వారా 5 వేల మందికి ఉపాధి కల్పించబోతున్నామని మంత్రి స్పష్టంచేశారు. చీరాలలో హ్యాండ్లూమ్, టెక్స్ టైల్స్ పార్కులు ఎమ్మిగనూరుతో పాటు రాయదుర్గం, మైలవరం, పామిడిలోనూ టెక్స్ టైల్స్ పార్కులు ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి సవిత తెలిపారు. చీరాలలో హ్యాండ్లూమ్ పార్క్ తో పాటు టెక్స్ టైల్స్ పార్కు కూడా నిర్మించనున్నట్లు తెలిపారు. త్వరలోనే టెక్స్ టైల్స్ పాలసీ తీసుకురాబోతున్నట్లు తెలిపారు. చేనేతలను అన్ని విధాలుగా ఆదుకోవాలన్న లక్ష్యంతో...దూరదృష్టితో 2014-19లో రాష్ట్ర వ్యాప్తంగా టెక్స్ టైల్స్ పార్కులు ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారన్నారు. తరవాత వచ్చిన జగన్ వాటిని అభివృద్ధి చేయకపోగా, వ్యవస్థలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ప్రభుత్వ భూములు కబ్జా చేయడం, దోచుకోవడం, దాచుకోవడం తప్ప మరే అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. 90 శాతం సబ్సిడీతో నేతన్నలకు పనిముట్లు మంగళగిరిలో మంత్రి నారా లోకేశ్ వీవర్ శాల ఏర్పాటు చేసి... చేనేతలకు అండగా నిలిచారని మంత్రి సవిత తెలిపారు. అదే స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా వీవర్ శాలలు ఏర్పాటు చేసే ఆలోచన తమ ప్రభుత్వానికి ఉందన్నారు. ఇప్పటికే కొందరు ఎంపీలు తమ ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి వీవర్ శాలల ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చారన్నారు. ఆదిత్య బిర్లా గ్రూప్ వంటి సంస్థల సాయంతో కేంద్ర ప్రభుత్వ నుంచి నేతన్నల సంక్షేమానికి కేంద్రం నుంచి కూడా నిధులు తీసుకురాబోతున్నామన్నారు. చేనేత కార్మికులకు 90 శాతం సబ్సిడీతో పనిముట్లు అందజేయబోతున్నామన్నారు. ధర్మవరంలో మెగా టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటుకు రూ.30 కోట్ల నిధులను కేంద్రం నుంచి రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంజూరుకు కృషి చేశారన్నారు. చేనేత రంగానికి, నేతన్నకు తమ ఎన్డీయే ప్రభుత్వం పూర్వ వైభవం తీసుకురానుందని మంత్రి సవిత వెల్లడించారు.

# ప్రజలతో ముఖాముఖికి సిఎం సిద్ధం

>> దారిగా ఉండేలా పాలన అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రజాప్రతినిధులంతా క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావాలని సీఎంగా తాను కూడా ప్రజలతో ముఖాముఖి కార్యక్రమానికి వెళ్తానని చంద్రబాబు తెలిపారు. కూటమి ప్రభుత్వ 150 రోజుల పాలన గురించి ఎమ్మెల్యేంతా నియోజకవర్గాల్లో తిరిగి ప్రజలకు వివరించాలని ముఖ్యమంత్రి సూచించారు. పీ4 ద్వారా పబ్లిక్ ప్రైవేటు పీపుల్స్ పార్టనర్షిప్ ద్వారా పేదల జీవన ప్రమాణాల్ని మార్చే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఏపీ దేశంలో నెంబర్ 1గా ఉండాలన్నది తమ ప్రభుత్వ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. శాసనసభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు.గత ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణ చేయలేకపోవటం వల్ల 4 లక్షల ఎకరాలకు నీరివ్వలేని పరిస్థితి నెలకొందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేసారు. అందుకే వాటి నిర్వహణను కూడా సక్రమంగా చేపట్టాల్సి ఉందన్నారు. రాష్ట్రంలోని గుంతలు పడిన రహదారులకు మరమ్మత్తులు నిర్వహణ చేయాల్సి ఉందన్న సిఎం ఆ సమస్యను ఏవిధంగా పరిష్కరించాలన్నది ప్రభుత్వం ఆలోచన చేస్తుందని వెల్లడించారు.

# తెలుగు మాధ్యమంలో టెన్త్ పరీక్షలు

>> అవకాశం ఇవ్వాలంటూ ప్రధానోపాధ్యాయులు కోరడంతో ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదికి అనుమతివ్వాలని నిర్ణయం తీసుకుంది.

**రికార్డుల్లోనే ఇంగ్లీష్ మీడియం:**

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పదోతరగతి చదువుతున్న వారు 6.20 లక్షల మంది ఉండగా, ఇప్పటి వరకు ఆన్‌లైన్ నామినల్ రోల్స్‌లో 4.94 లక్షల మంది విద్యార్థుల వివరాలను ఉపాధ్యాయులు నమోదు చేశారు. ఇందులో 39 వేలకుపైగా విద్యార్థులు తెలుగు మీడియంలో పరీక్షలు రాస్తారని తెలిపారు. గత ప్రభుత్వం అన్ని పాఠశాలల్లోనూ ఇంగ్లీష్ మీడియం అమలవుతున్నట్లు రికార్డుల్లో నమోదు చేసింది. క్షేత్రస్థాయిలో తరగతులు, బోధనను పట్టించుకోకుండా ఒకే మీడియం అంటూ పేర్కొంది.విద్యార్థులకు ద్విభాష పాఠ్యపుస్తకాలు ఇస్తున్నందున చాలాచోట్ల తెలుగులోనే పాఠాలు చెప్పగా, విద్యార్థులు మాతృభాషలోనే చదువుకున్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన ఇంటర్నల్ పరీక్షల్లో విద్యార్థులు ఎలా రాసినా మార్కులు ఇచ్చేశారు. ఒకేసారి తెలుగు మీడియం నుంచి ఇంగ్లీష్ మీడియంలోకి మార్పు చేయడంతో వీరు అభ్యసనకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు ఈ బ్యాచ్ విద్యార్థులు పదో తరగతికి రావడంతో ఇంగ్లీష్‌లో చదివి, ఇంగ్లీష్‌లో పరీక్షలు రాయాలంటే ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడింది. పదో తరగతి పరీక్ష రుసుం చెల్లింపు తేదీలను ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు వెల్లడించారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా ఈ నెల 18 వరకు చెల్లించుకునేందుకు గడువు ఇచ్చారు. ఆ తర్వాత రూ.50 ఆలస్య రుసుంతో డిసెంబర్ 2 వరకు చెల్లించేందుకు అవకాశం కల్పించారు. రూ. 200 ఆలస్య రుసుంతో డిసెంబరు 12 వరకు, రూ. 500 ఆలస్య రుసుంతో డిసెంబరు 21 వరకు చెల్లించుకోవచ్చని సంచాలకులు ప్రకటనలో పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 22-11-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
సప్తమి సా.6.08
ఆశ్లే సా.5.09
వర్జ్యం : ఉ.5.13-6.55
దు.ఉ.8.39-9.24, 2) మ.12.24-1.09
శుభసమయం: ఉ.6.00-7.15
సా.5.30-6.15
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. కొత్త కార్యక్రమాలు చేపడతారు. దూరప్రయాణాలు.

**వృషభం:** నూతన వస్తులాభం. పుణ్య క్షేత్రాల సందర్శనం. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు ఉంటాయి.

**మిథునం:** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. ధనవ్యయం. ఆస్తి తగాదాలు పరిష్కార దశ చేరు కొంటాయి.

**కర్కాటకం :** మిత్రుల ద్వారా విలువైన సమాచారం అందుకొంటారు. రుణ బాధలు తప్పవు. మానసిక అశాంతి.

**సింహం:** రాజకీయ నాయకులకు సన్మానాలు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. అతిథుల నుండి శుభవార్తలు.

**కన్య :** తొందరపాటు మాటలు తగదు. ఆరోగ్య, కుటుంబ సమస్యలు ఎదురై చికాకు పెడతాయి.

**తుల :** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**వృశ్చికం:** స్థిరాస్తి వివాదాలు పరిష్కారమై లబ్ధి పొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. ఉద్యోగాలలో స్థానచలనం వుంటుంది. మానసిక ప్రశాంతత.

**మకరం:** స్వల్ప ఆరోగ్య సమస్యలు ఎదురై అధిగమిస్తారు. సంఘంలో గౌరవం పొందుతారు. ధనలాభం.

**కుంభం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. అనుకోని ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**మీనం :** కళా, పారిశ్రామిక రంగాల వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. వస్తులాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 21/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 429887
2nd Prize Rs.7000/- 19201
3rd Prize Rs.3500/-
06176 10750 12074 18447 45547
46957 67095 77524 83321 94625
4th Prize Rs.200/-
0837 0952 1637 2031 3539
4453 4706 7283 7409 8976
5th Prize Rs.100/-
2916 3742 3781 6669 8594
8873 8990 9204 9256 9429
6th Prize Rs.50/-
0168 1986 3808 5327 6470 8008
0263 2077 3895 5361 6512 8149
0278 2125 3902 5429 6521 8233
0298 2202 4255 5557 6540 8254
0475 2249 4307 5617 6575 8290
0479 2336 4319 5697 6594 8426
0502 2463 4384 5737 6715 8466
0506 2570 4385 5762 6864 8574
0785 2599 4565 5772 6985 8817
0835 2668 4598 5819 7174 9010
0840 2871 4676 5941 7218 9177
0859 2932 4695 6131 7252 9468
0998 2942 4828 6221 7260 9497
1511 2964 4959 6278 7435 9639
1604 3152 5010 6279 7746 9741
1660 3235 5115 6421 7847
1943 3408 5147 6439 7921

SINGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 262928
2nd Prize Rs.7000/- 73093
3rd Prize Rs.3500/-
04909 30020 32773 36973 37119
51585 76276 78612 79984 99963
4th Prize Rs.200/-
1567 1892 1991 2549 3494
4844 5724 6279 7306 7321
5th Prize Rs.100/-
0438 1258 1507 1580 2219
2505 6421 6713 8411 9730
6th Prize Rs.50/-
0011 0947 2802 4670 6949 8876
0085 0970 2919 5121 7096 9075
0090 1001 3001 5182 7276 9124
0209 1017 3070 5186 7313 9190
0296 1390 3072 5222 7368 9380
0442 1570 3323 5291 7503 9458
0550 1602 3407 5302 7617 9659
0678 1743 3424 5327 7640 9691
0679 1795 3511 5487 7679 9742
0695 2040 3585 5678 7741 9768
0728 2140 3759 5929 7892 9795
0748 2225 3959 5963 7998 9797
0834 2270 3974 6118 8169 9849
0844 2585 4050 6553 8251 9917
0859 2594 4084 6588 8408 9951
0873 2662 4396 6617 8674
0933 2787 4514 6894 8765

KUIL SERIES Dr No:21
1st Prize Rs.100000/- 645896
2nd Prize Rs.7000/- 41318
3rd Prize Rs.3500/-
02470 02734 05224 05901 48444
49362 52073 63137 92009 96298
4th Prize Rs.200/-
0054 0285 1664 2184 2514
6380 7071 7475 7673 8427
5th Prize Rs.100/-
0186 0965 1056 2357 2457
3374 4505 4782 8111 9927
6th Prize Rs.50/-
0094 2382 3888 5320 7105 8810
0238 2653 4181 5351 7234 8824
0247 2681 4189 5372 7284 9008
0846 2841 4322 5435 7393 9058
1139 3026 4369 5565 7539 9079
1236 3038 4408 5570 7602 9085
1602 3107 4432 5800 7813 9212
1770 3171 4547 5860 8077 9239
1790 3217 4687 5885 8157 9299
1859 3247 4689 5887 8189 9410
1921 3423 4699 5890 8287 9605
1969 3471 4774 6214 8347 9637
2025 3573 4972 6373 8412 9768
2087 3679 5003 6554 8441 9776
2139 3708 5182 6717 8545 9798
2330 3835 5185 6798 8606
2365 3881 5251 6981 8731

ROSA SERIES Dr No:21
1st Prize Rs.100000/- 639154
2nd Prize Rs.7000/- 33204
3rd Prize Rs.3500/-
02774 27200 33942 35692 51451
66991 68477 86778 87038 91559
4th Prize Rs.200/-
1044 3906 4596 5761 6204
6353 6636 7689 7764 7926
5th Prize Rs.100/-
0323 2761 3037 3105 3413
5856 8076 8147 9300 9512
6th Prize Rs.50/-
0019 1564 3624 4859 7262 9079
0147 1573 3634 5020 7408 9122
0248 1801 3697 5032 7409 9221
0281 1970 3791 5047 7503 9301
0343 1977 3871 5534 7517 9324
0554 1998 3909 5617 7582 9493
0645 2024 3913 5671 7748 9503
0842 2214 4275 5755 7942 9516
0923 2514 4292 5919 8082 9540
1025 2647 4316 6036 8166 9708
1047 2784 4365 6118 8170 9732
1082 2809 4367 6211 8273 9775
1131 2918 4457 6434 8443 9819
1148 3116 4562 6743 8518 9982
1239 3153 4739 6862 8547 9986
1374 3313 4834 6926 8855
1425 3327 4845 6946 8983

DEAR SERIES Dr No:21
1st Prize Rs.100000/- 368467
2nd Prize Rs.7000/- 15877
3rd Prize Rs.3500/-
05679 18882 32821 43715 54413
56923 58945 70569 73843 78652
4th Prize Rs.200/-
0067 2091 2191 2848 3530
3963 4078 4898 5475 7691
5th Prize Rs.100/-
0040 1533 2989 2995 4489
5076 5666 8240 8482 9618
6th Prize Rs.50/-
0286 1751 3307 5056 6460 8126
0305 1894 3369 5115 6462 8142
0307 1906 3417 5252 6500 8171
0367 1953 3418 5332 6571 8180
0506 1972 3564 5549 6581 8202
0551 2032 4115 5635 6584 8736
0642 2183 4166 5646 6642 9060
0905 2198 4366 5662 6673 9184
0999 2344 4591 5672 6785 9341
1184 2405 4632 5825 6863 9363
1404 2419 4699 6206 7054 9388
1516 2466 4749 6243 7134 9475
1545 2555 4781 6267 7380 9591
1565 2599 4787 6309 7398 9825
1567 3134 4824 6407 7605 9933
1659 3235 4856 6437 7625
1742 3283 4930 6438 7659

THANGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 215281
2nd Prize Rs.7000/- 58246
3rd Prize Rs.3500/-
12508 28422 63308 76027 82278
86631 86852 91487 92408 96499
4th Prize Rs.200/-
1780 2670 2744 2798 5298
5322 5379 5573 7276 8844
5th Prize Rs.100/-
0175 2206 3017 3519 3607
6018 6236 7119 7347 9368
6th Prize Rs.50/-
0042 2020 3636 5026 6521 8758
0064 2259 3664 5188 6970 8854
0388 2318 3757 5433 7053 8971
0490 2376 3806 5578 7087 8982
0689 2409 3832 5616 7292 8985
0784 2446 3873 5765 7422 9028
0802 2655 3901 5785 7668 9093
0847 2684 3943 5959 8133 9095
1136 2975 4001 5960 8174 9107
1262 3010 4053 6043 8185 9150
1459 3124 4364 6195 8200 9306
1604 3138 4526 6206 8290 9465
1693 3259 4559 6301 8476 9838
1722 3462 4564 6445 8489 9907
1751 3541 4571 6466 8546 9936
1772 3604 4754 6513 8618
1913 3617 4768 6519 8666

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 633125
2nd Prize Rs.7000/- 91904
3rd Prize Rs.3500/-
44618 53655 55512 56616 65134
67224 67892 84843 85412 86758
4th Prize Rs.200/-
0463 1711 2015 2064 2149
3057 3062 3789 5024 7522
5th Prize Rs.100/-
0272 3589 4217 4742 5194
5585 6373 7062 7634 9510
6th Prize Rs.50/-
0207 2249 3683 5692 7319 8781
0273 2303 3948 5724 7349 8785
0419 2542 4086 5862 7572 8851
0618 2556 4118 6127 7604 8970
0840 2605 4197 6216 7643 8978
0895 2636 4327 6357 7696 9044
1132 2735 4519 6399 7753 9089
1325 2783 4553 6484 7798 9145
1455 2785 4859 6709 7845 9176
1469 2828 4892 6759 8050 9314
1508 2829 5006 6907 8131 9378
1583 2860 5044 6910 8206 9387
1724 3003 5065 6912 8367 9518
1999 3032 5312 6943 8389 9864
2027 3340 5431 6955 8419 9927
2058 3415 5441 6983 8603
2115 3669 5685 7234 8621

NALLANERAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 644190
2nd Prize Rs.7000/- 80618
3rd Prize Rs.3500/-
12242 17522 21282 28587 35718
35729 59076 59319 71343 75948
4th Prize Rs.200/-
0530 0973 2055 2245 3137
3289 3529 3853 3946 6290
5th Prize Rs.100/-
0153 0646 1291 1613 6306
6902 7780 8673 9325 9398
6th Prize Rs.50/-
0022 1441 3195 4485 6632 7839
0089 1528 3258 4820 6693 8031
0091 1699 3281 4866 6792 8089
0140 1956 3516 5157 6796 8239
0206 1987 3663 5159 7120 8331
0257 2018 3796 5174 7199 8656
0430 2357 3882 5313 7264 8946
0472 2449 3908 5413 7268 8960
0486 2597 4043 5567 7315 8994
0580 2639 4142 5581 7374 9172
0785 2644 4147 5833 7392 9270
1009 2646 4175 5933 7496 9593
1025 2746 4227 5993 7509 9700
1054 2773 4249 6132 7527 9800
1102 2914 4251 6349 7577 9825
1354 2959 4361 6553 7622
1419 3099 4479 6584 7716

KUMARAN SERIES Dr No:21
1st Prize Rs.100000/- 629535
2nd Prize Rs.7000/- 05662
3rd Prize Rs.3500/-
10072 10464 14733 32291 47671
69421 76184 77641 88608 97505
4th Prize Rs.200/-
0143 0497 0590 1457 1829
2933 6437 8263 8501 9752
5th Prize Rs.100/-
3280 3825 5799 5942 6466
7561 7855 8431 8737 8777
6th Prize Rs.50/-
0212 1712 2955 4696 7256 8784
0218 1800 2967 4727 7297 8919
0551 1876 3144 4834 7390 8963
0621 1968 3469 4877 7467 9013
0840 1978 3715 4883 7607 9047
0857 2008 3725 5090 7666 9121
0865 2028 3804 5190 7809 9141
1036 2077 3912 5439 7862 9199
1141 2278 4036 5873 7920 9200
1203 2357 4067 6572 7970 9461
1312 2387 4083 6681 8089 9520
1420 2493 4122 6685 8172 9586
1421 2601 4137 6780 8174 9864
1580 2707 4188 6789 8505 9943
1596 2792 4231 6799 8519 9992
1606 2795 4457 6924 8687
1643 2934 4609 7241 8746

VISHNU SERIES Dr No:21
1st Prize Rs.100000/- 867672
2nd Prize Rs.7000/- 54929
3rd Prize Rs.3500/-
04675 05465 18485 39065 57859
60330 71531 80929 93720 94225
4th Prize Rs.200/-
0949 1838 3556 4433 5863
5930 8958 9018 9502 9839
5th Prize Rs.100/-
1322 1343 1848 1971 2597
3351 3553 5496 5622 6502
6th Prize Rs.50/-
0034 2656 4379 5774 7471 8686
0692 2688 4430 6095 7526 8711
0738 2790 4533 6139 7625 8720
0775 2827 4587 6199 7680 8751
0878 2838 4601 6246 7783 8834
1027 3363 4708 6274 7830 8989
1059 3476 4857 6377 7858 9180
1220 3508 4966 6416 7974 9298
1233 3550 5029 6461 8058 9478
1301 3551 5049 6744 8113 9580
1303 3687 5050 6791 8117 9620
1366 3776 5079 6935 8297 9656
1792 3792 5181 6952 8458 9789
2220 4048 5224 7002 8488 9817
2404 4270 5604 7100 8508 9938
2460 4303 5643 7182 8581
2577 4347 5705 7235 8666

SWARNALAXMI SERIES Dr No:21
1st Prize Rs.100000/- 173137
2nd Prize Rs.7000/- 95400
3rd Prize Rs.3500/-
16698 27577 38971 49704 51509
62301 62405 73633 84319 95209
4th Prize Rs.200/-
0145 0806 2096 2282 3364
4661 7410 8641 9275 9447
5th Prize Rs.100/-
2698 2721 2845 4593 5212
6251 6707 7362 7373 7522
6th Prize Rs.50/-
0014 0995 2548 4452 6715 8323
0081 1022 2724 4479 6722 8348
0090 1094 2744 4914 6741 8448
0107 1294 2771 4969 6928 8465
0152 1388 2959 5111 7021 8680
0209 1396 3020 5544 7022 8751
0266 1452 3288 5609 7092 8805
0267 1626 3440 5786 7119 9148
0391 1703 3664 5872 7574 9169
0393 1704 3731 5897 7708 9247
0475 1741 3907 5942 7713 9250
0530 1956 3923 5944 7744 9374
0552 2070 4003 6075 7803 9386
0663 2260 4042 6092 7822 9444
0728 2286 4168 6187 7884 9894
0916 2350 4210 6336 7942
0991 2389 4234 6365 8115

LION SERIES Dr No:21
1st Prize Rs.100000/- 494208
2nd Prize Rs.7000/- 83681
3rd Prize Rs.3500/-
15577 26395 37470 37920 48701
59341 59906 61838 72629 72966
4th Prize Rs.200/-
0694 2183 3013 3069 3593
5144 6540 7777 9656 9808
5th Prize Rs.100/-
0210 2444 2669 4197 7373
7793 7954 8452 9020 9613
6th Prize Rs.50/-
0022 2128 3804 5453 6919 7884
0028 2193 3830 5518 6946 7932
0049 2242 3915 5759 7010 7992
0356 2520 3961 5815 7182 8130
0429 2545 3998 5895 7378 8502
0439 2715 4128 5997 7385 8630
0451 2719 4395 6199 7401 8745
0480 2815 4443 6393 7439 8792
0798 3014 4449 6405 7517 8857
1086 3018 4599 6427 7595 8963
1173 3247 4638 6603 7628 9041
1411 3282 4743 6626 7690 9109
1673 3344 4921 6732 7785 9379
1758 3370 5069 6744 7811 9775
1815 3422 5215 6806 7818 9854
1859 3501 5284 6864 7847
2026 3671 5365 6913 7859



## క్రీడల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సేని కలిసిన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు

**తిరుపతి క్రీడ, నవంబర్ 21, ప్రభాతవార్త** భారత యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ సహాయక మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సేని ఏపి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సేకి ఆయన పుష్పగుచ్ఛం అందించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఏపీ క్రీడారంగం అభివృద్ధిపై చర్చించారు. క్రీడారంగం అభివృద్ధికి సహకరించాలని శాప్ ఛైర్మన్ రవినాయుడు మంత్రిని కాకినాడ, అమరావతి ప్రాంతాల్లో నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ (ఎన్ఎస్ఓఇ) ఏర్పాటు, తిరుపతిలో స్టేట్ లెవల్ ఖేలో ఇండియా రెసిడెన్షియల్ స్పోర్ట్స్ సెంటర్ నిర్మించాలని కేంద్ర సహాయ మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఏపీలో స్పోర్ట్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయాలని గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు పంపిన ప్రతిపాదనల అమలు, అలాగే క్రీడాకారులకు స్పోర్ట్స్ రైల్వే కన్సెషన్ ఇవ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర సహాయ మంత్రి రక్షా ఖడ్సే ఏపీ క్రీడాభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ సిఎం జగన్

**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు మాజీ సీఎం జగన్ ఎక్స్‌వేదికగా తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం కోసం మన ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. సముద్రంపై వేటకు వెళ్లే మత్స్యకారుల స్థితి గతులను మెరుగుపరచాలనే లక్ష్యంతో రూ. 3,767.48 కోట్లతో 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. వేట నిషేధ సమయంలో దాదాపు 1,23,519 మత్స్యకార కుటుంబాలకు రూ. 10వేల చొప్పున ఆర్థిక సాయం చేశాం. సబ్సిడీపై డీజిల్‌లు అందించాం. ఇలాంటి ఎన్నో కార్య క్రమాలు చేపట్టాం. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని గంగ పుత్రులందరికీ మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు అని తెలిపారు.

# రాష్ట్రంలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను పూర్తి స్థాయిలో నిర్మూలన చేస్తాం



### ప్రజల్లో కూడా సామాజిక బాధ్యత పెంచేలా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం..

### - హోంమంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను పూర్తి స్థాయిలో నిర్మూలన చేస్తామని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. రాష్ట్రంలో గంజాయి,బ్లేడ్ బ్యాచ్‌లపై చర్యల గురించి అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సమాధానం ఇచ్చిన హోంమంత్రి అనిత పలు అంశాలు తెలిపారు,..2019 - 2024 మధ్య రాష్ట్రంలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లు విచ్చలవిడిగా పెరిగాయన్నారు. .గంజాయి, బ్లేడ్ బ్యాచ్ కట్టడికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు..గంజాయి, బ్లేడ్ బ్యాచ్ ల అసాంఘీక కార్యకలాపాలను కూకటివేళ్లతో పెకలించడానికి ప్రత్యేక దృష్టిపెట్టామన్నారు. గంజాయి నిర్మూలనకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగింది....యాంటి నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి అడిషనల్ డిజీపీ స్థాయి వ్యక్తిని పర్యవేక్షణ అధికారిగా నియమిస్తున్నాం. దీనిపై కేబినెట్ లో ఆమోదం కూడా జరిగింది....ప్రజల్లో కూడా సామాజిక బాధ్యత పెంచేలా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం....బ్లేడ్ బ్యాచ్ నేరస్థులను గుర్తించి ప్రొఫైలింగ్ చేస్తున్నాం. నేరస్థులపై పీడీ యాక్ట్ నమోదు చేస్తున్నాం, అనుమానిత ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపడుతున్నామన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలన వల్ల రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా పెరిగిందని శాసనసభలో హోంమంత్రి అనిత వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి నిర్మూలన, బ్లేడ్ బ్యాచ్ ఆగడాలను అరికట్టే అంశంపై శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (రాజమండ్రి), రెడ్డప్పగారి మాధవి రెడ్డి(కడప), సుందరపు విజయ్ కుమార్ (యలమంచిలి) అడిగిన ప్రశ్నలకు ఆమె గురువారం జరిగిన సభలో సమాధానం ఇచ్చారు. 201419 ముఖ్యమంత్రి చంద్రబాబు గారి పాలనతో పోలిస్తే 2019 24 మధ్య వైసీపీ ప్రభుత్వ హయాంలో గంజాయి విచ్చలవిడిగా పెరిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం గంజాయిని పెంచి పోషించిందని ఆరోపించారు. గత ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్ ఏనాడూ గంజాయిపై ఒక్క రివ్యూ కూడా చేయలేదని విమర్శించారు. అందుకే ఏజెన్సీ ఏరియాల నుంచి చిన్నపిల్ల స్కూల్ బ్యాగుల్లోకి గంజాయి వచ్చి చేరిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్ర సమయంలో చంద్రగిరి నియోజకవర్గంలో ఒక తల్లి, తన బిడ్డను తీసుకొచ్చి నారా లోకేష్ గారిని కలిసి గంజాయి బారిన పడిన విషయాన్ని ఈ సందర్భంగా హోంమంత్రి గుర్తు చేశారు. గంజాయి వల్ల తమ జీవితాలు ఎంత నాశనమయ్యాయో ఆ తల్లి నాడు లోకేశ్ కి వివరిస్తూ కన్నీరు పెట్టిన సంగతిని ప్రస్తావించారు. అప్పుడే మంత్రి నారా లోకేష్ గారు.. అధికారంలోకి రాగానే గంజాయిపై దృష్టి పెట్టాలని నిర్ణయించారన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే గంజాయి కట్టడిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. గంజాయి రవాణా రాష్ట్రమంతటా జరుగుతున్నా..వైసీపీ పాలనలో చెక్ పోస్టుల్లో కనీసం సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయలేదని హోంమంత్రి మండిపడ్డారు. కానీ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెక్ పోస్టులు పెంచడంతో పాటు.. నిరంతర పర్యవేక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. దానివల్లనే ఐదు నెలల పాలనలో సుమారు 25 వేల కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోగలిగామన్నారు. 916 మందిపై కేసులు కూడా నమోదు చేసినట్టు స్పష్టం చేశారు. తాజాగా రాజమండ్రిలో ఒక ఫార్మాసిస్ట్.. జైల్లో ఉన్న నిందితుడికి గంజాయి అందించిన ఘటనలో నిఘా అధికారులు అతన్ని గుర్తించి అరెస్టు చేసి జైలుకు పంపించడమే అప్రమత్తతకు ఒక ఉదాహరణగా వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో గంజాయి నేరస్థులపై పీడీ యాక్టులతో పాటు వారి ఆస్తులు స్వాధీనం చేసుకునేలా కఠిన చర్యలు చేపడుతున్నామన్నారు. గంజాయి నిర్మూలన కోసం ఇప్పటికే 469 మంది సిబ్బందితో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఆ స్పెషల్ ఫోర్స్ నిర్వహణకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక బడ్జెట్‌ను కూడా కేటాయించామన్నారు. మిగిలిన శాఖలతో సంబంధం లేకుండా గంజాయి నిర్మూలనలో సర్వాధికారాలు కల్పించామన్నారు. రాబోయే రోజుల్లో గంజాయిని పూర్తిగా అరికడతామని సభలో హోంమంత్రి ప్రకటించారు.

గంజాయి నిర్మూలనకు యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. అడిషనల్ డీజీపీ స్థాయి వ్యక్తిని టాస్క్ ఫోర్స్ కు పర్యవేక్షణ అధికారిగా నియమించేందుకు ఇటీవల కేబినెట్ ఆమోదిస్తూ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడిన ఘనత సిఎం చంద్రబాబుది

### - బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత



**సచివాలయం,నవంబర్ 21,ప్రభాతవార్త :** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడంపై స్వాగతిస్తున్నామని గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమకు పెద్దపీట వేసిన సిఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్,మంత్రి నారా లోకేష్‌లకు రాయలసీమ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నా మని బిసి సంక్షేమ శాఖమంత్రి సవిత అన్నారు. రాయలసీమ ప్రజల మనోభావాలకు పెద్దపీట వేస్తూ హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేయాలని తీర్మానం చేశారు.ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ ముందుకు వెళ్తున్నారు.సీమ ప్రజలకు అన్ని విధాలుగా అన్యాయంచేసి జగన్ రాయలసీమ ద్రోహిగా నిలిచారు.కానీ సీమప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేసుకుంటూ ఎన్డీఏ ప్రభుత్వం అడుగులు వేస్తుంది.గత ప్రభుత్వంలో తరలిపోయిన పరిశ్రమలు మళ్ళీ రాష్ట్రానికి తిరిగి వస్తున్నాయి.సత్యసాయి జిల్లాలో మడకశిర మండల కేంద్రంలోని మురా రాయన హల్లి గ్రామంలో కళ్యాణి స్ట్రాటిజిక్ సిస్టమ్ లిమిటెడ్ ను ఏర్పాటు చేయబోతున్నారు.

ఈ పరిశ్రమతో ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. గత వైసీపీ పాలనలో వేధింపులు తాళలేక తరలిపోయిన పరిశ్రమలను వెనక్కి రప్పించడానికి సీఎం చంద్రబాబు నాయుడు విశేష కృషిచేస్తున్నారన్నారు.

## విశాఖను ఐటి హబ్‌గా తీర్చిదిద్దేందుకే డేటా సెంటర్ పాలసీ రూపకల్పన : ఐటి మంత్రి నారా లోకేష్

**విజయవాడ,నవంబరు 21, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకే డేటా సెంటర్ పాలసీని కూడా రూపకల్పన చేసామని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఆయన అసెంబ్లీ ప్రశ్నోత్తకాల సమయంలో విశాఖపట్నంలో ఐటీ అభివృద్ధిపై శాసనసభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అనే నినాదం కూటమి ప్రభుత్వానిదని లోకేశ్ స్పష్టం చేశారు. ఏపీలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు తేవడమే తన టార్గెట్ అని చెప్పారు. అదే సమయంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేలా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు. విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతామని గతంలోనే హామీ ఇచ్చామని గుర్తుచేశారు. దాని కోసమే డేటా సెంటర్ పాలసీని కూడా రూపకల్పన చేశామని ఆయన వివరించారు.గత ప్రభుత్వ పాలనలో పరిశ్రమలు, ఐటీ కంపెనీలకు సంబంధించిన ఒక్క కాన్ఫరెన్స్ కూడా నిర్వహించలేదని లోకేశ్ విమర్శించారు. వైఎస్సార్సీపీ హయాంలోని ఐటీ మంత్రి గుడ్డుకోడి అంటూ వ్యాఖ్యలు చేశారని చెప్పారు. పొరుగు రాష్ట్రాల్లో ఏపీ ఐటీ మంత్రి ఇలా ఉంటారా అంటూ కూడా గతంలో కొందరు మాట్లాడారన్నారు. గడచిన ఐదు నెలల్లో చాలా ఐటీ సంస్థలతో సమావేశాలు నిర్వహించామని లోకేశ్ తెలిపారు.ఖిమూడు నెలల్లో టీసీఎస్ సంస్థ విశాఖలో క్యాంపస్ ఏర్పాటు చేస్తుంది. విశాఖలో ఐటీ ఎకో సిస్టం ఏర్పాటు కోసం ప్రభుత్వం తరఫున ప్రయత్నాలు చేస్తున్నాం. డేటా సెంటర్లు హైదరాబాద్, ముంబయి, చెన్నై లో మాత్రమే ఉన్నాయి. డేటా సెంటర్లపై 300 బిలియన్ డాలర్లు వ్యయం చేస్తున్నాం. టీడీపీ తెచ్చిన డేటా సెంటర్ పాలసీ ప్రకారం అవి వస్తే విశాఖ ప్రపంచ డేటా సెంటర్ అయి ఉండేది.ఖి అని లోకేశ్ పేర్కొన్నారు.ఐటీ కంపెనీలు రావాలంటే సామాజిక మౌలిక సదుపాయాలు కూడా ఉండాలి. అందుకే భోగాపురం లాంటి అంతర్జాతీయ విమాత్వరలోనే రాష్ట్రంలో ఐటీ పాలసీ కూడా తీసుకురానున్నాం. అదానీతో పాటు కొన్ని కంపెనీలు విశాఖకు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నాయి. డేటా సెంటర్లకు సంబంధించిన ఓ జాతీయస్థాయి ఫ్రేమ్ వర్క్ రూపకల్పన జరుగుతోంది.

వచ్చే మూడు నెలల్లో విశాఖలోని ఐటీ హిల్స్పై డేటా సెంటర్లు వస్తాయి. నిక్సీ సంస్థతో మాట్లాడుతున్నాం, సింగపూర్ నుంచి సీ ల్యాండింగ్ ఇంటర్నెట్ కేబుల్ తీసుకువచ్చేలా ప్రయత్నం చేస్తున్నాంఖి అని లోకేశ్ వ్యాఖ్యానించారు.టీసీఎల్, ఫాక్స్కాన్ సంస్థలన్నీ రాయలసీమ ప్రాంతానికే వచ్చాయని లోకేశ్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఐఐటీ సహా వివిధ సంస్థలు ఇక్కడ నెలకొల్పాయని గుర్తుచేశారు.



అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడుతున్న వైఎస్సార్సీ ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

## పోలీసుల సమక్షంలోనే అదాని కంపెనీపై ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి వర్గీయుల దాడి

### - వైఎస్సార్సీ ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

**సచివాలయం,నవంబర్ 21,ప్రభాతవార్త :** పోలీసు అధికారులు ఉండగానే ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వర్గీయులు ఆదాని కంపెనీపై దాడి చేయడం సిగ్గుచేయడాన్ని తెలిపారు. అసెంబ్లీ మీడియా వద్ద మాట్లాడుతూ....జమ్మలమడుగు నియోజకవర్గంలో ఆదాని కంపెనీ ద్వారా 400ఎకరాల్లో 5వేల కోట్ల వ్యయంతో పంప్డ్ హైడ్రో స్టోరేజి ప్రాజెక్టు ఏర్పాటుకు గత జగన్మోహనరెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోగా పనులు కూడా ప్రారంభమయ్యాన్నారు. ఆ ప్రాజెక్టు పనులకు సబంధించి కొంతమేరకు సిఎం రమేష్ కంపెనీకి సబ్ కాంట్రాక్టు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు.

ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సోదరులు 100మందికిపైగా అనుచరులతో కలసి వెళ్ళి ఆక్కడ హడావిడి చేసి ఆదాని కంపెనీ క్యాంపు కార్యాలయంపై దాడి చేయడంతో పాటు సీఎం రమేష్ కంపెనీకి చెందిన మిషనరీ ని కూడా ద్వంసం చేయడం జరిగిందన్నారు. జగన్ తీసుకువచ్చిన ప్రాజెక్టుకు సంబంధించిన దానిపై వారిని డబ్బులు అడిగేందుకు ఆదినారాయణ రెడ్డి నీకు సిగ్గులేదాని అనిప్రశ్నించారు.

అంతేగాకసీఎం రమేష్‌ను అడిగే దమ్ము ధైర్యం నీకుందా అని ప్రశ్నించారు. వందలమందితో కలసి వెళ్ళి ఆదాని కంపెనీపై దాడి చేస్తుంటే పెద్దఎత్తున పోలీసులు ఉన్నా వారు అడ్డుకోలేదని చెప్పారు.

ఈ సంఘటనపై ఆదాని కంపెనీ పోలీసులకు ఫిర్యాదు చేస్తే పైగా వైసీపి వారు మాపై దాడిచేశారని ఆదినారాయణరెడ్డి మీడియాలో చెప్పడం ఎంత వరకు సబబని అన్నారు.

## విజన్ డాక్యుమెంట్‌తో తిరుమల మోడల్‌టౌన్‌గా అభివృద్ధి

### - భక్తులకు సౌలభ్యంగా ఫుట్‌పాత్‌లు అభివృద్ధి - టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు....దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలను ప్రపంచంలోనే మోడల్‌టౌన్‌గా అభివృద్ధి చేయనున్నామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ఇందుకు ఇప్పటినుండే ప్రణాళికలు రూపొందించి తదనుగుణంగా తీర్చిదిద్దనున్నామన్నారు. కొండపై భక్తులు నడిచి వెళ్ళేందుకు అనువుగా పుట్‌పాతలు ఆదునీకంగా నిర్మించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే తిరుమలలో దాతల కట్టించిన అతిధిగృహాలు, విశ్రాంతి గృహాలకు ఉన్న పేర్లు తొలగించి దేవుడి పేర్లను పెట్టాలని సూచించామన్నారు. తిరుమలపుణ్యక్షేత్రం ప్రాధాన్యతను, రెట్టింపవుతున్న భక్తుల సంఖ్యతో రాబోయే 25 సంవత్సరాల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టనున్న మోడల్‌టౌన్ అభివృద్ధిగురించి గురువారం సాయంత్రం మీడియాప్రతినిధులతో టిటిడి ఇఒ శ్యామలరావు పలు అంశాలను వివరించారు. తిరుమలను ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో మోడల్‌టౌన్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వెల్లడించారు. హిందువుల ధార్మికసంస్థ తిరుమలను తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్దంగా డిజైన్లు రూపొందించాలన్నారు. ఇందుకోసం విజన్‌డాక్యుమెంట్ తక్షణ అవసరం అని, టిటిడికి అర్బన్ డెవపల్‌మెంట్ టౌన్‌ప్లానింగ్



వింగ్‌ను ఏర్పాటు చేయనున్నామని ఇఒ తెలిపారు. ఇందులో భాగంగా తిరుమలలో పాదచారులకు అనుకూలంగా పుట్ పాత్‌లను మార్చడంతోబాటు ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు అవసరమైన నిర్మాణాలు, స్మార్ట్ పార్కింగ్ సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు . కొన్ని పాతకాటేజీలతోబాటు బాలాజీ ఆర్టీసి బస్టాండ్‌ను కూడా కొత్తగా నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మౌళిక సదుపాయాలు రూపొందించాలనే ఆలోచన కూడా ఉందన్నారు. ఇందుకు టౌన్‌ప్లానింగ్‌లో నిపుణులైన రిటైర్డ్ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్‌ను సలహాదారుగా నియమించామన్నారు. తిరుమలలో మరింతగా ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా ప్రస్తుతం ఉన్న 150 కాటేజీలకు పేర్లు పెట్టి, వాటినే కాటేజీ దాతలు ఎంపిక చేసుకుని పేర్లను మార్చేలా టిటిడి బోర్డు నిర్ణయం తీసుకుందని ఇఒ తెలిపారు. 2019వ సంవత్సరంలో తిరుమల మాస్టర్‌ప్లాన్‌లో కొన్ని లోపాలు ఉన్నాయని, వాటిని మార్పుచేస్తామన్నారు. పార్కింగ్‌కు సౌకర్యంగా మల్టీలెవల్ కారు పార్కింగ్‌ను ఏర్పాటుచేస్తామన్నారు. తిరుమలలో నిర్మాణంలో ఉన్న భవనాలను టౌన్‌ప్లాన్ విభాగం పరిశీలిస్తుందన్నారు. కొండపై ఇష్టానుసారం నిర్మాణాలు జరిగితే తిరుమలను మాస్టర్‌ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేయడం కష్టమవుతుందన్నారు. గతంలో తిరుమలలో శారదాపీఠం ఇష్టానుసారంగా భవనాన్ని నిర్మించిందని,దాన్ని కూడా టిటిడి స్వాధీనం చేసుకుందని ఇఒ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ పాల్గొన్నారు.

## సిసిఎల్ఎ, తహసీల్దార్‌లకు కృతజ్ఞతలు

### - రాష్ట్ర విఆర్ఒ సంఘ అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు

**విజయవాడ, నవంబర్ 21, ప్రభాత'వార్త' :** ఉమ్మడి కృష్ణాజిల్లాలో పనిచేస్తున్న సుమారు 18మంది గ్రామ రెవెన్యూ అధికారులకు, కేడర్ స్ట్రెంత్, ప్రాబ్లంతో సుమారు తొమ్మిది నెలల నుండి జీతాలు లేక ఇబ్బందిపడుతుంటే ఈ సమస్యపై సిసిఎల్ఏ వారి దృష్టికి ఏపి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా తహసీల్దార్ పి సుగుణ కృషితో సిసిఎల్ఏ జి జయలక్ష్మి , కేడర్ స్ట్రెంత్ ఇబ్బందులు లేకుండా ఆదేశాలివ్వడంపై హర్షం వెలిబుచ్చారు.

# తిరుమల సమాచారం

## తిరుమల తరహాలో తిరుచానూరు అమ్మవారి బ్రహ్మోత్సవాలు

### - భక్తులకు అసౌకర్యం లేకుండా సేవలు

### - టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,నవంబర్ 21ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు తరహాలోనే తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహిస్తామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్య ఘట్టాలైన గజవాహనం, గరుడ వాహనం, చివరగా డిసెంబర్ 6వతేదీ పంచమీతీర్థంకు విచ్చేసే అశేష భక్తులకు అసౌకర్యం లేకుండా సేవలందిస్తామన్నారు. పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లుపై గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఇ సత్యనారాయణ,డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, అర్చకులతో కలసి విస్తృత ఏర్పాట్లు, సౌకర్యాలపై సమీక్షించారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు ఈనెల 28వతేదీ నుండి డిసెంబర్ 6వతేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నామన్నారు. అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన పంచమీతీర్థం రోజు భక్తులకు చక్కటి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆలయ మాఢవీధుల్లో హోల్డింగ్ పాయింట్లలో ఉండి వేచివుండే భక్తులకు మంచినీరు. అల్పాహారంతోబాటు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచాలన్నారు.పారిశుధ్యం విషయంలో టిటిడి ఆరోగ్యశాఖ సిబ్బంది, తిరుచానూరు పంచాయతి అధికారులతో సమన్వం చేసుకోవాలన్నారు. వైద్యవిభాగం అధికారులు ప్రథమచికిత్సా కేంద్రాలను ,అంబులెన్స్‌లను సిద్దంగా ఉంచుకునేలా చూడాలన్నారు. భక్తులందరికీ అన్నప్రసాదం విరివిగా అందేలా సిబ్బంది సేవలందించాలన్నారు. ఆలయం మాఢవీధులు సుందరంగా తీర్చిదిద్దేపనులు వేగంగా చేయాలన్నారు.



## విమానప్రయాణికులకు అదనపు శ్రీవాణి టిక్కెట్లు

**తిరుమల,నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి తిరుమలకు విమానంలో వచ్చే ప్రయాణీకుల సౌలభ్యం కోసం జారీచేస్తున్న శ్రీవాణిట్రస్ట్ దర్శనాల కోటాను టిటిడి పెంచింది. ఇప్పటివరకు రోజువారీగా ఆఫ్‌లైన్‌లో వందటిక్కెట్లు కేటాయిస్తున్న టిటిడి అధికారులు అవసరాల నిమిత్తం మరో వంద టిక్కెట్లను రేణిగుంట విమానాశ్రయంలో జారీచేసేలా చూస్తున్నారు. గురువారం ఉదయం నుండి ఈ అదనపు టిక్కట్ల కోటాను టిటిడి విడుదల చేసింది. శ్రీవాణి ట్రస్ట్ టిక్కెట్ల కోటాను పెంచాలని తాజాగా టిటిడి బోర్డు సమావేశంలో నిర్ణయించారు.

దీనిపై అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశాలతో తిరుపతి విమానాశ్రయంలో ఇకనుండి రోజుకు 200 శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి,

ప్రయాణీకులు విమాన బోర్డింగ్ టిక్కెట్ ఆధారంగా ఈ టిక్కెట్లు పొందవచ్చు.

## ప్రజలందరికీ శుభాలు కలగాలి

### హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధాకృష్ణ కృపాసాగర్, ఒడిశా ఎంపి భాస్కర్‌రావు

**తిరుమల,నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి** తెలుగుప్రజలు అభివృద్ధిలో ముందుకు వెళ్ళాలని, అందరూ సంతోషంగా ఉండాలని ప్రముఖులు ఆకాంక్షించారు. ప్రజలకు అన్ని విధాలా మంచిజరగాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ రాధాకృష్ణ కృపాసాగర్, ఒడిశా ఎంపి భాస్కర్‌రావు ప్రార్థించారు. గురువారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## దుకాణాల లైసెన్స్‌లు డిజిటలైజేషన్

### - అనధికారిక దుకాణాలపై చర్యలు - టిటిడి అదనపు ఇఒ చౌదరి

**తిరుమల,నవంబర్ 21ప్రభాత వార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనార్థం వస్తున్న భక్తులకు తమ వంతుగా సేవలందించేందుకు ఏర్పాటైన పలు రకాల దుకాణాలు లైసెన్స్ ఉన్నవారే నడుపుకోవాలని, ఒకే లైసెన్స్‌పై రెండుమూడు చోట్ల వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పవని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి హెచ్చరించారు. కొండపై దుకాణాల లైసెన్స్‌లను త్వరలోనే డిజిటలైజేషన్ చేయడం వల్ల ఇలాంటి అక్రమాలు అరికట్టవచ్చన్నారు. ఒక దుకాణానికి కేటాయించిన లైసెన్స్‌పై రెండుమూడుప్రాంతాల్లో దుకాణాలు నడుపుకుంటున్నారని ఫిర్యాదులు అందాయని, దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. తిరుమలలోని డిఎంబిరోడ్డు, షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతాలను అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ అన్నపూర్ణహోటల్ భవనం శిధిలావస్థకు చేరుకుందని, దాన్ని పరిశీలించి ఇంజనీరింగ్ అధికారుల నివేదికల తరువాత నిర్ణయం తీసుకుంటామన్నారు తిరుమలలో దుకాణాలు, వ్యాపారులు నిర్ణీత ధరలకే భక్తులకు వస్తువులు, ఆహారపదార్థాలు విక్రయించాలన్నారు. అధిక ధరలు విక్రయించినా, నాణ్యత పాటించకపోయినా వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.



## తిరుమల హోటల్‌లో అగ్నిప్రమాదం

### కార్మికురాలికి గాయాలు

**తిరుమల,నవంబర్21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తుల సౌకర్యార్థం నడుస్తున్న ప్రైవేట్ హోటళ్లలో జాగ్రత్తలు, భద్రతా చర్యలు నామమాత్రమే. గురువారం మధ్యాహ్నం తిరుమలలోని నందక విశ్రాంతి భవనం వద్ద ఉన్న ఓ పాస్టుపుడ్‌సెంటర్‌లో గ్యాస్‌లీకేజీ మంటలు వ్యాపించాయి. వెంటనే అక్కడ ఉన్న వాటికి మంటలు తాకడతంఓ పెద్దప్రమాదం జరిగింది. కార్మికురాలు పచ్చికాపల్లంకు చెందిన కవిత(45)తీవ్రగాయాలకు గురైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపుచేశారు. గాయపడిన మహిళను రుయాకు తరలించారు.



## శ్రీకాళహస్తి విద్యుత్ సబ్‌డివిజన్‌లో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు

**శ్రీకాళహస్తి,నవంబర్ 21 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ శాఖ ముందుకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి విద్యుత్ సబ్‌డివిజన్‌లోని శ్రీకాళహస్తి అర్బన్‌లో 39వేల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి.ఇందులో కేటగిరి 1 అంటే డొమెస్టిక్, కేటగిరి 2 అంటే కమర్షియల్, కేటగిరి 3లో రైసు మిల్లులు ఉన్నాయి. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పుణ్యక్షేత్రంలోని శ్రీకాళహస్తి అర్బన్‌లో అమలు చేస్తున్నారు. విద్యుత్ శాఖ గత ప్రభుత్వ హాయాంలో రూ.14కోట్లువెచ్చించి నాలుగుమాడావీధుల్లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్‌ను ఏర్పాటు చేసారు. భవిషత్తులో విద్యుత్ పోల్స్ కనబడకూడదనే యోచనతో అప్పటి ఎంఎల్ఏ విద్యుత్‌శాఖాధికారులపై వత్తిడి తెచ్చి నిధులు సాదించారు.

వార్త

దూరంగా ఉన్నా ఎప్పుడూ మనసులో ఉండేవారు నిజంగా దగ్గరగా ఉన్నట్టే, దగ్గరగా ఉన్నా ఎప్పుడూ మనసులో లేనివారు దూరంగా ఉన్నట్టే.

-చాణక్యుడు

# అణుయుద్ధానికి సమాయత్తమేనా?

ఒకే ఒక్కరోజు జరిగిన పరిణామాలు ప్రపంచం అణుయుద్ధంలో కూరుకుపోతుందా?అనే సందేహాలు ప్రపంచ దేశాలను, మేధావుల్ని సైతం ఆందోళనలో పడేశాయి. అణ్వాయుధాల వినియోగానికి సైతం రష్యా అధినేత పుతిన్ గ్రీన్‌సిగ్నల్‌ఇచ్చారన్న వార్తలు ప్రపంచ దేశాలను కుదిపేస్తున్నాయి. ఇంతకు ముందు రెండు ప్రపంచ యుద్ధాలను చూసిన భరత ఖండం యావత్తూ కళ్లెదుట జరుగుతున్న వాస్తవాలను జీర్ణించుకోలేని పరిస్థితి తలెత్తింది. వైరం ఎలాంటిదైనా దాని పర్యవసానాలు అతి భీకరంగా ఉంటాయన్నది ప్రపంచ చరిత్ర వెల్లడించిన అంశాలు అందరికీ విదితమే. ఉక్రెయిన్, రష్యాల వివాదం ఈనాటిది కాకపోయినా ఆయా దేశాల మధ్య వైరంలో, పోరులో ఎవరూ వెనక్కి తగ్గడం లేదు. ప్రపంచానికంతకూ పెద్దన్నగా భావించే అమెరికా నిర్ణయాలే పుతిన్ సమరోత్సాహానికి కారణమయ్యాయని చెప్పకనే చెబుతున్నాయి. ఇటీవల అమెరికా ఎన్నికలలో 'ట్రంప్' అధ్యక్షునిగా ఎన్నికవగానే ఆయన ప్రచారంలో ప్రవచించినట్లు ఉక్రెయిన్, రష్యాల మధ్య సయోధ్య కుదర్చగలరన్న సంకేతాలు ప్రపంచ ప్రజానీకానికి వెళ్లాయి. ఆయన జనవరి నెలలో కానీ అధ్యక్ష పీఠాన్ని ఎక్కే పరిస్థితి లేదు. ఈలోగా ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ రష్యాలోని సుదూర లక్ష్యాలను కొట్టే విధంగా, సుదూర క్షిపణులను వినియోగించుకునేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుని జెలెన్‌స్కీకి అనుమతిచ్చారు. వాస్తవానికి బైడెన్ నిర్ణయం తొందరపాటు అనే చెప్పాలి. ప్రపంచానికి సంఘర్షణలు మంచికాదని చెప్పాల్సిన అమెరికా, ఉక్రెయిన్‌కు కొమ్ముకాయడం ఎవరూ హర్షించని విషయమే. ఈ పరిణామాలన్నీ ఉక్రెయిన్ రష్యా సమరంలో సంఘర్షణలను పెంచుతున్నాయే తప్ప మరొకటి కాదు. ఉక్రెయిన్‌కు తీవ్రస్థాయిలో అమెరికా వత్తాసు ఇస్తున్నప్పుడు తాను చేవలేని దేశంగా ఉండేందుకు రష్యా అధినేత పుతిన్ ఎంతమాత్రం అంగీకరించడం లేదు. అమెరికా ఉక్రెయిన్‌ను ఈ స్థాయిలలో రెచ్చగొడితే భయపడి వెనక్కి తగ్గేందుకు పుతిన్ సిద్ధంగా లేరు.రష్యా ఉక్రెయిన్‌లమధ్య యుద్ధం మొదలై ఇప్పటికి వెయ్యి రోజులైన వేళ ట్రంప్ రాకతో చల్లారుతుందనుకున్న యుద్ధమేఘాలు 'అణు మేఘాలు'గా మారబోతున్నాయని స్పష్టమైంది. దాంతో పుతిన్ సహజంగానే వెనక్కితగ్గే మనస్తత్వం కాదు. తన కున్న శక్తియుక్తులతో ఎదురైన ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోగలరు. పైగా ప్రపంచంలో అన్ని ఇతర దేశాల కన్నా అణు వార్ హెడ్‌లున్న దేశంగారష్యాను పరిగణిస్తారు. వేలాది అణ్వాయుధాలు కూడా ఉన్నాయి.అదేమాదిరి అణ్వాయుధాలను సమకూర్చుకున్న దేశంగా ఉక్రెయిన్ మూడోస్థానంలో ఉంది. ఇలా ఆ రెండుదేశాలఅణ్వాయుధ సామర్థ్యాన్ని ఎవరూ కాదనలేం.కాగా ఉక్రెయిన్‌కుఆయుధ సంపత్తి ఉన్న నాటోదేశాలు, అమెరికా వెంట వెన్నుదన్నుగా ఉన్నాయి. ఎవరైనా దాడికిదిగితే అణ్వా యుధాలను విస్తృతంగా వాడుకోవచ్చునని పుతిన్ డిక్రీపై సంతకం చేశారు. బైడెన్ తొందరపడకపోతే ట్రంప్ నేతృ త్వంలో ఉక్రెయిన్, రష్యాల మధ్య సయోధ్య కుదిరే అవకాశముందన్న ప్రస్తుత తరుణంలో రష్యా తన అణువిధా నాలను సవరించుకోవడం ప్రపంచ దేశాలను భయకంపితుల్ని చేస్తున్నాయనే సమాచారం అందుతోంది. బైడెన్ నిర్ణయం చేసిందే తడవుగా ఉక్రెయిన్ తన వద్దనున్న యుఎస్ బాలిస్టిక్ ఆర్మీ టాక్టికల్ క్షిపణులను రష్యాపై ప్రయోగించింది. ఈ క్షిపణులు రష్యాలోని 300 కి.మీ లక్ష్యాన్ని ఛేదిస్తాయి. కాగా ఉక్రెయిన్ ప్రయోగించిన 6 క్షిపణులను రష్యా తిప్పికొట్టగలిగింది. తాజా పరిణామాలతో పుతిన్ ఎలాగైనా ఉక్రెయిన్‌ను ఓడించాలని ప్రతిజ్ఞ చేశారు. ఉక్రెయిన్‌కి పాశ్చాత్య దేశాల మద్దతున్నా ఏమాత్రం జంకేది లేదని, ఆ దేశంపై సైనికచర్య తప్పదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోన్ ప్రకటించారు. మంగళవారం రష్యాలోని బ్రయాన్‌స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ దాడులకు దిగింది. తమ భూభాగంలో ఆరు అమెరికన్ ఎటిఎసిఎంఎస్ క్షిపణులు పడ్డట్లు రష్యాగుర్తించింది.రష్యా వాటిని ధ్వంసం చేయగలిగింది. అంటే తిప్పికొట్టేందుకు రష్యా సమాయత్తమైనట్లే! ఈ పరిణామాలు,పరిస్థితులు ఆ రెండుదేశాల మధ్యసఖ్యత సాధించడం కష్టమే. అమెరికా దన్నుచూసుకునే కాబోలు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలన్‌స్కీ ఇకరష్యాతో తమ క్షిపణులే మాట్లాడుతాయని చెబుతున్నారు. బైడెన్ ప్రభుత్వం రష్యాఉక్రెయిన్‌ల మధ్య యుద్ధానికే ఆజ్యం పోస్తోందితప్ప శాంతిస్థాపనకుకాదు.అందుకే తమ అణ్వాయుధ వినియో గానికి సంబంధించిన దస్త్రాల సవరణ తప్పనిసరైందని రష్యా అధ్యక్షకార్యాలయ అధికారప్రతినిధి దిమిత్రీ పెస్కోన్ వ్యాఖ్యానించారంటే ఆయా దేశాలఅంతర్యాలు ఆలోచనలు ఒక్కొటొక్కటిగా బయటపడుతున్నట్లే! ఈ నేపథ్యం మూడో ప్రపంచయుద్ధానికే దారిచూపిస్తున్నాయి.అదే తలెత్తితే సమాయ త్తమవ్వాలని స్వీడన్,ఫిన్లండ్, నార్వే, డెన్మార్క్ తదితర నాటో దేశాలు తమ పౌరులకు సందేశమిచ్చాయి. ఒకరకంగా అణుయుద్ధం ముంచుకురాగల అవకాశాలున్నాయని ఊహించే ఇలాంటి హెచ్చరికలు పంపాయి. స్వీడన్ దేశమైతే ఇంటింటికే కరపత్రాలుపంచి పెడుతోంది. 'సంక్షోభమైనా, యుద్ధమైనా అనే 32 పేజీల డాక్యుమెంట్‌ను స్వీడన్ తన ప్రజకు పంచిపెడ్తోంది.నార్వే కూడా తమ పౌరులకు యుద్ధజాగ్రత్తలన్నిటినీ నూరిపోస్తోంది. డెన్మార్క్ కూడా నిత్యావసర వస్తువులు, ఔషధాలు, పప్పుదినుసులను జాగ్రత్త పెట్టుకునే పనిలోపడింది. అణుయుద్ధంవస్తే, ప్రపంచ దేశాల్లో అటుకొన్ని, ఇటుకొన్ని చేరిపోతే ఎంతో ప్రాణనష్టం కలిగే అవకాశం ఉంది. ధన, మాన,ప్రాణ రక్షణకే ఎన్నో దేశాలు ప్రాధాన్యతనిస్తున్నాయి. అయినా తప్పుకోలేనప్పుడే తప్పించుకోలేనప్పుడు కాస్తంత తగ్గి ఉండడమే శ్రేయస్కరం.

నీ తప్పులను, నీ తెలివితక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.

జాన్ రస్కిన్

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్న రాదు. అలానే మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.

రహీమ్‌ఖాన్

# ఆనకట్ట భద్రతా చట్టంపై అవగాహన అవసరం

**ప్రతి ఆనకట్ట భద్రతకు సమర్థస్థాయి ఇంజినీర్లతో కూడిన ఆనకట్ట భద్రతా విభాగాన్ని ఏర్పాటుచేయాలి.సహజ లేదా మానవ నిర్మిత విపత్తు, వరద,భూకంపం సమయంలో, ఆ తర్వాత ఆనకట్ట భద్రతా సంకేతాలను గుర్తించాలి. నిర్దేశిత ఆనకట్టకు సమీపంలోఒక జలవాతావరణ కేంద్రాన్ని ఏర్పాటుచేసి డేటాను రికార్డ్‌చేయాలి. ముప్పైమీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు,భూకంప జోన్‌కింద పేర్కొన్న ఆనకట్టకు సమీపంలో ఒక భూకంప శాస్త్రకేంద్రాన్ని ఏర్పాటు చేయాలి.సూక్ష్మ,బలమైన చలన భూకంపాల డేటాను సేకరించి నిల్వచేయాలి.చట్టం నిబంధనలప్రకారం ప్రతినిర్దేశిత ఆనకట్టకు సమగ్ర ఆనకట్ట భద్రతను తయారుచేసి స్వతంత్ర బృందం నిపుణులతో డ్యామ్‌ను ప్రారంభించిన తేదీనుండి ఐదేళ్లలోపు మూల్యాంకనం చేయించాలి.**



డా. సునీల్ కుమార్ పోతన

ఆనకట్ట భద్రతా పర్యవేక్షణ, తనిఖీ, నిరంతర నిఘా కోసం కేంద్ర ప్రభుత్వం ఆనకట్ట భద్రతా (డామ్ సేఫ్టీ యాక్ట్ 2021) చట్టాన్ని చేసింది. దీని ప్రకారం రుతుపవనాల ముందు, రుతుపవనాల అనంతర ప్రతి ఏడాది రెండు సార్లు ఆనకట్టలని విస్తృతంగా తనిఖీ చేయాలి. దేశ స్థాయిలో జాతీయ ఆనకట్ట భద్రతా కమిటీ, రాష్ట్ర స్థాయిలో రాష్ట్రఆనకట్ట భద్రతా కమిటీలను ఏర్పాటుచేయాలి. ఈ కమిటీలు తరుచుగా సమావేశమవుతూ ఆనకట్టభద్రతకు సూచనలు, మరమ్మతులకు మార్గదర్శకాలను ఇవ్వాలి.కేంద్ర సంస్థకు అధికార విధులు, అధికారులు, ఇతర ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాల్లో ఏర్పాటు చేసే రాష్ట్ర సంస్థలకు అధికార విధులు, అధికారులు, ఇతర ఉద్యోగులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నియమించాలి. ఆనకట్ట భద్రతా సంస్థల ప్రధాన విధులు ఏమిటంటే ఆనకట్ట నిఘా,తనిఖీ, దుర్బలత్వం, ప్రమాదవర్గీకరణ, లాగ్‌బుక్స్ నిర్వహణ, వైఫల్యాలు, సంఘటనల రికార్డులు,ఆనకట్టల భద్రతపై సూచనలు, నిర్వహణ, మరమ్మతులకు నిధుల అంచనా, సాంకేతిక దస్తావేజులను నిల్వ చేయాలి. దేశంలో ఏకీకృత ఆనకట్ట భద్రతా విధానాలు, ఆనకట్ట వైఫల్యం సంబంధిత విపత్తులను నిరోధించడం, సమగ్ర ఆనకట్ట భద్రత నిర్వహణకు, సంస్థాగత యంత్రాంగం, సామర్థ్య నిర్మాణానికి ఈ చట్టంపనిచేస్తుంది. చైనా, అమెరికా తర్వాత అత్యధిక ఆనకట్టలు మన దేశంలోనేఉన్నాయి. జల శక్తి మంత్రిత్వశాఖ 2022 ఫిబ్రవరి 17న జాతీయ ఆనకట్ట భద్రతా అథారిటీ (ఎన్డిఎస్ఎ)ని ఏర్పాటు చేసింది. ఎన్డిఎస్ఎకు ఛైర్మన్, సాంకేతిక, విధానం (పరిశోధన),నియంత్రణ, విపత్తు(స్థితిస్థాపకత), అడ్మినిస్ట్రేషన్(ఫైనాన్స్)కు సంబంధించి ఐదుగురు సభ్యులు ఉంటారు. కేంద్ర జలకమిషన్ డైరెక్టర్ స్థాయి అధికారుల నేతృత్వంలో ఎన్డిఎస్ఎకు దేశం నలువైపులా నాలుగు ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి. ఆనకట్ట భద్రతా చట్టం అమలులోకి వచ్చిన తర్వాత కేంద్రప్రభుత్వం ఆనకట్ట భద్రతా విధానాలను రూపొందించడానికి, అవసరమైన నిబంధనలను సిఫార్సు చేయడానికి ఆనకట్ట భద్రతపై జాతీయ కమిటీ (ఎన్‌సిడిసి)ని ఏర్పాటుచేసింది. నిర్దేశిత ఆనకట్టల సరైన నిఘా, తనిఖీ, నిర్వహణకు విధానం, మార్గదర్శకాలు, ప్రమాణాలను అమలు చేయడానికి, నియంత్రణా అధికారిగా ఎన్‌సిడిసి పనిచేస్తోంది. జాతీయ నిర్దేశిత ఆనకట్టల రిజిస్టర్ (ఎన్ఆర్ఎల్‌డి) 2023 ప్రకారం భారతదేశంలో 6281 నిర్దేశిత ఆనకట్టలు ఉన్నాయి. వాటిలో 6138 ఆనకట్టలు పనిచేస్తున్నాయి. 143 ఆనకట్టలు నిర్మాణంలో ఉన్నాయి. మహారాష్ట్రలో అత్యధిక సంఖ్యలో2333 నిర్దేశిత ఆనకట్టలు ఉన్నాయి. తర్వాత మధ్యప్రదేశ్ లో 1354, గుజరాత్‌లో 487, ఛత్తీస్‌గఢ్‌లో 349, రాజస్థాన్‌లో 304, కర్ణాటకలో 231, ఒడిశాలో 210 ఉన్నాయి.తెలంగాణాలో 174,ఆంధ్రప్రదేశ్‌లో 164 నిర్దేశిత ఆనకట్టలు ఉన్నాయి. ఆనకట్ట భద్రతా చట్టం 2021 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర/ రాష్ట్ర పబ్లిక్ సెక్టార్,ప్రైవేట్ ఆనకట్టల యజమాన్య నిర్వహణ అంతా ఎన్ సిడిసి/ ఎస్ సిడిసిపై ప్రధానంగా ఆధారపడి ఉంటుంది. తెలంగాణలో 15జూన్ 2022లో రాష్ట్ర ప్రభుత్వంకూడా రాష్ట్ర ఆనకట్ట భద్రతాసంస్థను ఏర్పాటుచేసింది. ఎండిఎస్ ఏ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రంలో 174 నిర్దేశిత ఆనకట్టల భద్రతను పర్యవేక్షిస్తోంది. నిరంతరం నిఘా, తనిఖీలుచేయడం, కార్యకలాపాలు, నిర్వహణను రాష్ట్ర ఆనకట్ట భద్రతా సంస్థ పర్యవేక్షిస్తోంది. ప్రాజెక్ట్ ఇంజినీర్లకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ప్రస్తుతం రుతుపవనాల అనంతర తనిఖీ సమయం. రాష్ట్ర ఆనకట్ట భద్రతా సంస్థలు తెలంగాణాలో నిర్దేశించిన 174 ఆనకట్టల భద్రతను, ఆంధ్రప్రదేశ్‌లో నిర్దేశించిన 164 ఆనకట్టల భద్రతను పర్యవేక్షణ తనిఖీ చేయాల్సిన సమయం వచ్చింది.



ఆనకట్ట భద్రతా చట్టం ప్రకారం డామ్ యజమానులు అత్యవసర కార్యాచరణ ప్రణాళిక, విపత్తు నిర్వహణనుచేపట్టాలి. ఆనకట్ట దిగువన సంభావ్య వరదప్రభావిత ప్రాంతాల కోసం అత్యవసర వరద హెచ్చరిక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ప్రతి ఆనకట్టకు ప్రమాద అంచనా అధ్యయనాలను నిర్వహించాలి.రిజర్వాయర్‌లో నీటినిల్వకుముందే అత్యవసర కార్యాచరణ ప్రణాళికను సిద్ధంచేయాలి. ఆనకట్ట ప్రారంభించిన తేదీ నుండి ఐదేళ్లలోపు అత్యవసర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలి. క్రమవ్యవధిలో అటువంటి ప్రణాళికలను నవీకరించాలి. ఏదైనా విపత్తు లేదాఅత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికి లేదా తగ్గించడానికి సిద్ధంగా ఉండాలి. ప్రతి ఆనకట్ట భద్రతకు సమర్థస్థాయి ఇంజినీర్లతో కూడిన ఆనకట్ట భద్రతా విభాగాన్ని ఏర్పాటుచేయాలి. సహజ లేదా మానవ నిర్మిత విపత్తు, వరద, భూకంపం సమయంలో, ఆతర్వాత ఆనకట్ట భద్రతా సంకేతాలను గుర్తించాలి. నిర్దేశితఆనకట్టకు సమీపంలోఒక జలవాతావరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి డేటాను రికార్డ్‌చేయాలి. ముప్పైమీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు, భూకంప జోన్ కింద పేర్కొన్న ఆనకట్టకు సమీపంలో ఒక భూకంప శాస్త్రకేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. సూక్ష్మ, బలమైన చలన భూకంపాల డేటాను సేకరించి నిల్వచేయాలి. చట్టం నిబంధనల ప్రకారం ప్రతి నిర్దేశిత ఆనకట్టకు సమగ్ర ఆనకట్ట భద్రతను తయారుచేసి స్వతంత్ర బృందం నిపుణులతో నిర్దేశిత డ్యామ్‌ను ప్రారంభించిన తేదీ నుండి ఐదేళ్లలోపు మూల్యాంకనం చేయించాలి. ఆనకట్ట రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ, పనితీరును సమగ్ర ఆనకట్ట భద్రత స్వతంత్ర బృందం మూల్యాంకనంచేయాలి. తప్పనిసరి సమీక్షతో హైడ్రోలాజిక్, హైడ్రాలిక్ పరిస్థితుల ద్వారా పేర్కొన్న వరదల సాధారణ అంచనాను వేయాలి. భూకంప పారామితుల అధ్యయనం, తనిఖీ విధానాల మూల్యాంకనం, ప్రమాదం కలిగించే ఏవైనా ఇతర పరిస్థితులను మూల్యాంకనం చేయాలి. ఆనకట్ట భద్రతా మూల్యాంకన ఫలితాలను నివేదించాలి. నివారణచర్యలు సకాలంలో నిర్వహించబడుతున్నాయని నిర్ధారించడానికి తగిన నిధులు సమకూర్చాలి. జాతీయ కమిటీ,ఎన్‌డిఎస్‌ఎ, రాష్ట్ర కమిటీ, ఎస్‌డిఎస్‌ఓ కింద పనిచేసే అధికారి లేదా ఉద్యోగి విధులను ఎవరైనా సహేతుకమైన కారణంలేకుండా అడ్డుకుంటే ఈచట్టం ప్రకారం సంవత్సరం వరకు పొడిగించబడే కాలానికి జైలుశిక్ష లేదా జరిమానా, లేదా రెండింటిని విధించవచ్చు. ప్రాణనష్టం లేదాప్రమాదం ఏర్పడితే రెండు సంవత్సరాల వరకు పొడిగించబడే కాలానికి జైలుశిక్ష విధిస్తారు. కేంద్ర జల సంఘం ప్రచురించిన, మార్గదర్శకాల ప్రకారం ఈ తనిఖీలు నిర్వహించాలి. తనిఖీ నివేదిక ఆధా రంగా, ఆనకట్టలను వర్గం1, 2 లేదా 3గా వర్గీకరిస్తారు. ఆనకట్ట వర్గాన్ని బట్టి సమయానుకూలంగా తగిన నిర్వహణ చర్యలు తీసుకుంటారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ఆనకట్ట భద్రతా సంస్థలు(ఎస్ డి ఎస్ ఓ) నివేదించిన డేటా ప్రకారం,28మార్చి 2024 నాటికి మొత్తం 6414 రుతుపవనాల ముందు, 5858 రుతుపవనాల అనంతర తనిఖీలు జరిగాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో, 37 డ్యామ్లను కేటగిరీ2 నుండి కేటగిరీ3కి తీసుకురాగా, అదనంగా 65 డ్యామ్లను కేటగిరీ2లో ఎస్డిఎస్‌ఓలు నివేదించాయి. ఆనకట్ట భద్రతాచట్టం 2021 సెక్షన్ 54(1) ప్రకారం, జాతీయ కమిటీ సిఫార్సుల మేరకు 19 నిబంధనలను రూపొందించింది. ఈ 19నిబంధనలలో 17 నిబంధనలను జాతీయ ఆనకట్ట భద్రతా కమిటీ ఆమోదించింది. ఈ 17 నిబంధనలలో ఆరు నిబంధనలు అధికారిక గెజిట్లో ప్రచురించబడ్డాయి.హిమనీ నదుల విస్ఫోటన వరద (జిఎల్ఓఎఫ్ ) సంఘటన వల్ల ప్రభావితమయ్యే అవకాశం ఉన్న 47డ్యామ్ (వీటిలో 38 అంకితంచేయబడినవి, తొమ్మిది నిర్మాణంలో ఉన్న ఆనకట్టలు)లు గుర్తించబడ్డాయి. వీటి జిఎల్ఓఎఫ్ అధ్యయనాలను సమర్పించాలని, స్పిల్వే సామర్థ్యాన్ని నిర్వహించాలని జాతీయ ఆనకట్ట భద్రతా కమిటీ ఆదేశించింది. ఆనకట్ట పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి జాతీయ ఆనకట్ట భద్రతా అథారిటీ, కేంద్ర జల కమిషన్ (సిడబ్ల్యుసి) ద్వారా జలశక్తి మంత్రిత్వ శాఖ "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్" కింద కమ్యూనిటీ భాగస్వామ్యంతో దేశవ్యాప్తంగా 25 ఐకానిక్ డ్యామ్ సైట్లలో ఔట్రీచ్ ప్రోగ్రామ్లను నిర్వహించింది. రాష్ట్ర ఆనకట్ట భద్రతా సంస్థలు చేపట్టే అధ్యయనాలపై జాతీయ ఆనకట్ట భద్రతా అథారిటీ ర్యాంకింగ్స్ను నిర్వహిస్తోంది. నేషనల్ సెంటర్ ఫర్ ఎర్త్వేక్ సేఫ్టీ ఆఫ్ డ్యామ్ స్థాపించడానికి 2023 మే 22న జైపూర్‌లోని మాల్వియా నేషనల్ ఇన్నిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, జాతీయ ఆనకట్ట భద్రతా అథారిటీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ●

# ఆధునిక డిజిటల్ విద్య అందని ద్రాక్షేనా?

బి. మధుసూదన్ రెడ్డి

ఏ దేశానికి లేని ఓ అద్భుత వనరు భారతమాత చెంత ఉన్నది. యువశక్తి అత్యధికంగా ఉన్న దేశంగా భారత్ ముందు వరుసలో ఉంటూ యువభారత్"గా పిలువబడుతున్నది. ఆఫ్రికాలో ప్రజల సగటు వయస్సు19 ఉండగా చైనాలో 40, యూఎస్‌లో 44, ఇటలీలో 48, జర్మనీలో 46, జపాన్‌లో దాదాపు 50గా నమోదు అవుతున్నది. భారత్‌లో జనాభా సగటు వయస్సు29గా లెక్కించబడింది. యువ జనాభా అత్యధికంగా ఉండడం వరంగా మారాలంటే డిజిటల్ యుగానికి సమానంగా, అంతర్జాతీయ స్థాయివిద్యా బోధనలు నిరంతరం కొనసాగాలి. విద్యా విధానంలో నాటి పాత పోకడలే కొనసాగితే భారత యువశక్తి శాపంగా మారి దేశం అశాంతికి కేంద్రంగా మారుతుందని గమనించాలి. ఎనిమిది బిలియన్లకు పైగా ఉన్న ప్రపంచ జనాభాలో భారత జనాభా 1.4 బిలియన్ల దాటింది.నేటి విద్యా విధానం ప్రపంచ స్థాయి నవ్య శాస్త్రసాంకేతిక శాస్త్రాల స్థాయికి చేరడానికి భారతదేశ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు అవసరమని గుర్తుంచుకోవాలి. పాఠ్యాంశాల్లో మార్పులు, ఆధునిక ప్రయోగశాలల ఏర్పాటు, టీచర్ల నియామకాలు, అప్‌డేట్ కావడానికి ఉపాధ్యాయులకు కాలానుగుణంగా శిక్షణ, ఉపాధ్యాయుల వేతనాలు,పాఠశాలల విస్తరణ, ఆధునిక సదుపాయాలు తక్షణమే అవసరమవుతాయని తెలుసుకోవాలి. అప్‌డేట్ కాని యువత అవుట్‌డేట్ అవుతుందని మన అనుభవం స్పష్టం చేస్తున్నది. భారత దేశవ్యాప్తంగా 1.4మిలియన్ల పాఠశాలలు ఉండగా సదుపాయాలు మాత్రం అరకొరగానే ఉన్నాయి. భారత్‌లో 10, 20యేళ్ల వయస్సు బాలలు/యువత 200 మిలియన్లు ఉన్నారు. ఆధార్, యూపిఐ చెల్లింపులు, డిజిటల్‌లాకర్ సౌకర్యాల్లో ముందున్న డిజిటల్ భారతం పాఠశాల నైపుణ్య విద్యా ప్రమాణాల్లో వెనుకబడి ఉందని నిపుణులు వాపోతున్నారు. డిజిటల్, ఏఐ విప్లవానికి తగిన విద్యా బోధన భారతానికి అందని



ద్రాక్షే అవుతున్నది. నాణ్యమైన విద్య, ఆ విద్యకు తగిన శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలు బోధించని యెడల మన యువ జనాభా దేశానికి పెనుశాపంగా మారి నిరుద్యోగం మరింత విజృంభిస్తుంది. మన ప్రస్తుత విద్యా విధానాన్ని తక్షణమే పునర్ సమీక్షించాల్సిన అగత్యం ఏర్పడింది.నాణ్యమైన ఉపాధ్యాయులు, పాఠశాల వసతులు, నిరంతర సెలబస్ రూపకల్పనలు, కొత్త పోకడలకు శాస్త్ర సాంకేతిక విజ్ఞానం దారులు, ప్రభుత్వాల పట్టుదల లాంటివి కొనసాగాలి. అగ్ర రాజ్యాల యువత రేపటి కలలను సాకారం చేసుకోవడానికి నేడే నాంది పలుకుతుండగా, భారతం మాత్రం ఓల్డ్ ఈజ్ గోల్డ్ అనే నానుడికి లోబడి పాత సిలబస్‌లు, అరకొర అర్హతలకు అతుక్కుపోతూ ఉపాధ్యాయులు, పాఠశాలల నత్తనడకన బోధనలు కొనసాగుతున్నాయి. రేపటి యువత అవకాశాలకు నేడే నైపుణ్యపెట్టుబడి పెట్టాలని మరిచిపోతున్నాం, మారడానికి మీనమేషాలు లెక్కిస్తున్నాం.ప్రతి భారతీయ విద్యార్థి చేతికి ఆధార్ కార్డు వలె ఒక కంప్యూటర్ అందజేయాలని, ఒక్క విద్యార్థి వేలి ముద్రలతోనే పని చేసే విధంగా రూపొందించాలని, అమ్మడానికి/మార్చుకోవడానికి వీలు లేకుండా తయారు చేయాలని, అనవసర అంశాలు చూడడానికి తావులేకుండా ప్రత్యేక కంప్యూటర్లను పంపిణీ చేయాలని సూచిస్తున్నారు. అన్నిపాఠశాలలను వైఫై కనెక్షన్, అపరిమిత డాటా వినియోగం అందుబాటులో ఉండే ఆధునీకరించాలి. కంప్యూటర్ విద్య నేర్పడానికి అర్హులైన శిక్షకులను నియమించి, ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు ఆకర్షణీయ బహుమతులు ఇవ్వాలని ప్రతిపాదిస్తున్నారు. పాఠ్యాంశాలను దాటినేర్చుకోవడానికి ఇష్టపడే యువతనుంచి అదనంగా ఫీజులు వసూలుచేస్తూ నేటి విద్యా విధానానికి అదనంగా ఈ కంప్యూటర్ లిటరసీ విద్యా బోధన కొనసాగాలి. డిజిటల్ యుగంలో కంప్యూటర్ పరిజ్ఞానం కొరవడితే ఎంతటి డిగ్రీల చదువులైన పనికిరాని పట్టాలే అవుతాయి. మారుతున్న కాలానికి యువశక్తిని కూడా తద నుగుణంగా మార్చాలి.ప్రపంచస్థాయి శాస్త్రసాంకేతిక విజ్ఞానాలను యువ భారతానికి బహుకరించాలి. రేపటి ప్రపంచానికి యువ భారతం దారిదీపంకావడానికి నేడే నిర్దిష్ట పెట్టుబడులు దీర్ఘ కాలిక పెట్టి యువభారతాన్ని నైపుణ్యనిధిగా మార్చాలి. ●

# మాటల్లోనే పర్యావరణ పరిరక్షణ?

పూసాల సత్యనారాయణ

కాలుష్యరహిత వాతావరణంలో జీవించడం ప్రతి భారతీయుడి ప్రాథమిక హక్కు అని సుప్రీం కోర్టు సైతం నొక్కి వక్కాణించినా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలను ప్రభుత్వాలు ఆచరణలో పెట్టడడం లేదు. కాలుష్య నివారణకు ఖర్చు పెట్టాల్సి సొమ్మును ఇతర పనులకు వినియోగిస్తూ దుర్వినియోగం చేస్తున్నది. ఈ విషయం సోషల్ మీడియా కోడై కూస్తుంది. జనం ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. సిబ్బంది కొరత ఉన్నదని సాకులు చెప్పి తప్పించుకొంటున్నారు. ఇలా అయితే కాలుష్య నియంత్రణ మండలిని మూసివేతకు సిఫారస్ చేస్తామని తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.కాలుష్యం పెంచేసిజనం ప్రాణాలు తీస్తున్న వైనం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అసమర్థతకు నిలువెత్తు సాక్ష్యం. కాలుష్య రహిత జీవనానికి ప్రజల శైలి మార్చుకోవలసిన అవసరం ఎంతేని ఉంది. నేటి పండుగల వేడుకల తీరు" ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చిన చందంగా ఉన్నాయి. గాలిలో నాణ్యత క్రమంగా క్షీణించిపోతుంది. మనిషి ఉనికే ప్రశ్నార్థకమైంది. పిడుగుల శబ్దంతో వాయు కాలుష్యాలు చెలరేగుతున్నాయి. నదులలో నిండా మునిగినా వచ్చేది అంటు వ్యాధులే కాని ముక్తిలేదు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేవుడెరుగు ఊపిరాడుతే ఒట్టు. నాడు ఒక రాజ్యానికే పరిమితమైన జనాలను పీడించిన నరకాసురుడిని శ్రీ కృష్ణుడు సంహరిస్తే దీపావళి పండుగ ఘనంగా జరుపుకున్నారు! నేడు భూగోళాన్ని మింగుతున్న కాలుష్య రాక్షసుడిని చంపడానికి అవతార పురుషుడు ఇంకా పుట్టలేదా? ఇంకెప్పుడు ప్రజాస్వామ్యంలో ప్రజలకు రక్షణ. విలాస జీవితాలు గడుపుతున్న కొందరు పెద్దలు మానభంగాలు, లైంగిక వేధింపులు హత్యాచారాలు చేస్తున్నారు. స్వామీజీలకు బాబాలకు ఎర్ర తివాచీలు పరచి పూర్ణ కుంభంతో స్వాగతించుతున్న పాలకులు దేశాన్నిఎక్కడికి తీసుకెళ్ళుతున్నారు అన్నది బిలియన్ డాలర్ల ప్రశ్న. మూఢనమ్మకాల అజ్ఞాన చీకటిని పారద్రోలే బదులు వాటిని బలోపేతంచేస్తున్నారు ఇది వైజ్ఞానికంగా ఎదుగుతున్న భారత దేశమేనా!. స్త్రీలకు సమాన హక్కులు,రిజర్వేషన్లు స్వేచ్ఛఅనేది సాకారం గాని స్వప్నాలేనా! మహిళా సాధికారిత అయిన భేటీ బచావో భేటీ పడావో అన్నది మన్ కి బాత్‌లో మాత్రమే వినబడుతుంది కాని



కనబడడం లేదు. అందుకే మహిళాలోకంలో అసంతృప్తి ఏర్పడింది. సంస్కృతి సంప్రదాయాల ముసుగులో కుల మతాలను రెచ్చగొట్టి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే వారు మేక వన్నె పులులు కారా ? ఒక దిక్కు అడుగడుగునా ఆకలి చావులతో ఆర్తనాదాలు చేస్తుంటే మరో దిక్కు నలు దిశలు పిక్కటిల్లేలా టపాకాయల కాలుష్య మోతలతో భరత మాత బతికి బట్ట కట్టే అవకాశం ఉందా? అగ్నికి ఆజ్యం పోసే పండగలు ఆచరణీయమా? సంప్రదాయాలు సంస్కృతులు మన కంటి మసకై శ్వాస ఆడకుండా చేస్తే అవి మన కెందుకు? పనికి రాని చెత్త పత్తా లేకుండా పోవాలి. ధ్వని వాయు కాలుష్యం పరిమితికి మించి గణనీయంగా పెరిగి అనేక రుగ్మతలకు దారి తీస్తుంది. కాలుష్య నియంత్రణ మండలి (పిసిబి) ఉనికి చాటుకున్న సంఘటనలు ఉంటే ఒట్టు నోట్లకు ఓట్లు అమ్ముకున్న ప్రజలే గొర్రెల మందకు తోడేలును కాపల పెట్టినారు. స్వాతంత్ర్యం కొరకు పోరాటం చేసి సాధించుకున్న మనం అదేస్ఫూర్తితో కాలుష్యాన్నితరిమి కొట్టడానికి దేశ భక్తులు దేవుని శిష్యులు సంఘ సంస్కర్తలు కవులు, రచయితలు ఉద్యమాల బాట ఎందుకు పట్టడడం లేదు. కలాలు గళాలు ఏమైనాయి. ఇప్పుడు గాంధీ ఉంటే కాలుష్య సత్యాగ్రహం చేసేవాడు కాబోలు. పచ్చని చెట్లు హిమాలయాలు ఎక్కిఎక్కి ఏడుస్తున్నాయి. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే మనుషులతో పేగుబంధం తెగిపోతుంది.భూమి ఉష్ణోగ్రతను పెంచే కర్బన ఉద్గారాలను కట్టడిచేసిన చర్యలు మచ్చుకైనా కానరావు.వరదలు ప్రకృతి విపత్తులను నిలువరించిన సంఘటనలు లేనే లేవు. ప్రభుత్వాలు అసలు ఎందుకు ఉన్నట్లు ? ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగితే కర్బన ఉద్గారాలు ఉండేనా ! ఉక్కు, సిమెంట్ కర్మాగారాలు థర్మల్ విద్యుత్ కేంద్రాలు వాతావరణంలో పెద్దఎత్తున సివో 2 ను విడుదల చేస్తుంటే ప్రభుత్వ యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నది. అధికారం కొరకు పనికిరాని హామీలతో ఓటర్లకు మసిపూసి మారేడుకాయ చేస్తున్నారు. ఆర్థిక క్రమశిక్షణ లేకుండా ఆదాయానికి మించి ఖర్చులు పెట్టి ఖజానా ఖాళీచేసి ప్రజలపై మోయలేని ధరల భారం పెడుతున్నారు. ఢిల్లీలో పర్యావరణ కాలుష్యానికి ప్రధాన కారణం పొరుగు రాష్ట్రాలు వరిదుబ్బులు మండించడమేఅని సుప్రీం కోర్టు మండిపడింది. ఎయిర్ క్వాలిటీ మిషన్ అధికారులకు కూడా చురకలు అంటించింది. రానున్న రోజుల్లో మానవాళికి ముప్పు వాటిల్లనుంది. ప్రజల్లో చైతన్యం ఉవ్వెత్తున ఎగసిపడాలి. ఉద్యమాలు చెలరేగాలి. ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు ప్రజలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి. కాలుష్య రహిత పండుగలు జరుపుకోవాలి పర్యావరణాన్ని రక్షించుకోవాలి. ●

## ప్రజావాక్కు



### ఆడపిల్లలు జాగ్రత్త

నేడు సోషల్ మీడియా విస్తృతంగా వ్యాప్తి చెందింది. ఫేస్‌బుక్ ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ వాడకం అధికమైపోయింది.వీటివల్ల కొత్తస్నేహాలు,పరిచయాలు పెరిగిపోయాయి. మొదట్లో నమ్మకం కలిగించేలా ప్రవర్తిస్తూ తరువాత తమ అసలు రూపాన్ని చూపెడుతున్నారు. ముఖ్యంగా అబ్బాయిలు స్నేహం ముసుగులో ఫోటోలు సంపాదించి ఆపైఅమ్మాయిలని వేధిస్తున్నారు,బెదిరిస్తున్నారు. కొందరు అమ్మాయిలు మానసిక క్షోభని అనుభవిస్తూ ప్రాణాలు తీసుకుంటున్నారు.కన్నవారికి శోకాన్ని మిగులుస్తున్నారు. కాబట్టి సోషల్ మీడియాను కేవలం జ్ఞానసముపార్జనకు, అవసరాలకొరకు మాత్రమేఉపయోగించుకోవాలి. ముందు జాగ్రత్తతో వ్యవహరించాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### అక్రమ నిర్మాణంపై విచారణ జరిపించాలి!

విశాఖ రుషికొండపై జరిగిన అక్రమ నిర్మాణంపై విచారణ జరిపించి అవకతవకలపై చర్యలు తీసుకోవాలని వైకాపానేత బొత్స సత్యనారాయణ శాసనమండలిలో కోరిన నేపథ్యంలో ప్రభుత్వం న్యాయపరమైన, చట్టపరమైన అన్ని చర్యలు వేగవంతంచేయాలి అసలు కట్టడమేనిబంధనలకు వ్యతిరేకం, అందుకు గతంలో ఇచ్చిన జి.ఓ.లు, వివరణలు కూడా లోపభూయిష్టం,పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. నిర్మాణ సమయంలో ఎవరినీ ఆ ప్రాంతంలోకి రానీయకుండా కట్టడి చేయడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. జాతీయ హరిత ట్రిబ్యునల్‌కు తప్పుడు సమాచారం ఇచ్చారు.

-కంభంపాటి కోటేశ్వర రావు, మురళి నగర్, విశాఖపట్నం

### మంత్రుల పనితీరు మెరుగుపడాలి!

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా పలువురు మంత్రుల పనితీరు చాలా అధ్వానంగా ఉంది.వీరిశాఖల్లో అధికారులు ఆడింది ఆట, పాడింది పాటగా ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో సభ్యుల ప్రశ్నలకు అధికారులు అందిస్తున్న సమాచారం కూడా సంతృప్తికరంగా ఉండని దుస్థితి నెలకొంది. అధికారులు సమావేశం ప్రశ్నోత్తరాల సమయంలో ఒక్కరు కూడా ఉండలేదంటే మంత్రులు సిగ్గుపడాలి. ఒక మంత్రిగారు తన శాఖ విషయాలు వదిలేసిజాతీయ రాజకీయాలు మాట్లాడటం విచిత్రంగా ఉంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

### దేశ రెండవ రాజధానిగా అమరావతి!

దేశ రాజధాని ఢిల్లీ మహానగరాన్ని పలుసమస్యలు చుట్టుముడుతున్నాయి.వాయుకాలుష్యం,నీటికొరత,రవాణా, పొగమంచు వంటి పలు సమస్యలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రెండో రాజధానిగా మన రాష్ట్రంలో అమరావతి అన్ని విధాలా అనువుగా ఉంటుంది. సుప్రీంకోర్టు బెంచ్, పార్లమెంట్ భవనం నిర్మాణాలతో మొదలు పెడితే కాలక్రమంలో మిగిలిన అవసరమైన కార్యాలయాలు వీలు వెంబడి ఏర్పాటు చేసుకోవచ్చు. ముఖ్యంగా సుప్రీంకోర్టు బెంచ్ వలన దక్షిణాది రాష్ట్రాలే కాకుండా,ఒడిషా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు కూడా అనువుగా ఉంటుంది. దేశ రాజధానిపై ఒత్తిడి తగ్గితేనే సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. రాష్ట్రం లోని రాజకీయ పార్టీల నేతలు ఈ మేరకు కేంద్రాన్ని ఒప్పించాలి. ఇందువలన ఎవరికీ ఎటు వంటి ఇబ్బందులు లేవు కూడా!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### ట్రాఫిక్ సమస్యలను తీర్చాలి

శేరి లింగంపల్లి మండలం, గోపంపల్లి తండా నుండి వట్టి నాగులపల్లి వెళ్ళే మార్గంలో ఎన్ టి ఆర్ నగర్ చౌరస్తాలో ప్రతి రోజు ఉదయం 7.0 గంనుండి 11గం వరకు ట్రాఫిక్ ఇబ్బందిగా మారింది. ప్రతిరోజు పనికోసం ఎదురుచూసే అడ్డా కూలీలతో ప్రధాన రహదారి నిండిపోయి, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతున్నది. ఎన్‌టిఆర్ నగర్ చౌరస్తా దాటటానికి సుమారు 10 ని. నుండి 15ని. సమయం పడుతున్నది. ఎన్‌టిఆర్ నగర్ చౌరస్తాలో ప్రస్తుతం కూలీలు నిలబడే ప్రదేశానికి ఎదురుగా క్రొత్తగా వేసిన 4 లైన్ల ఇంటర్నల్ రోడ్డులో కూలీలు నిలబడి ఎదురు చూస్తే, ప్రధాన రహదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగటమే కాక, వారికి వేగంగా వచ్చే వాహనాల నుండి ప్రమాదాలు సైతం నివారించవచ్చు.

-ఎస్‌వీఆర్. కృష్ణ ప్రసాద్ , గోపంపల్లి

### గ్రామీణ క్రీడల పట్ల ఆదరణ కరవు

ఆర్టీసీ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో క్రీడలకు ఆదరణ కరవు అయింది. పూర్వపు రోజుల్లో ప్రతీ గ్రామంలో యువజన సంఘాల ద్వారా వివిధ ఆటలు ఆడించేవారు. జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించే వారు. నేడు గ్రామీణ ఆటలు అంతరించి పోతున్నాయి. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో క్రీడల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. క్రీడా రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలి.

-కామిడి సతీశ్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# కసబ్‌పై విచారణ అంతా పారదర్శకమే



## యాసిన్ మాలిక్ కేసులో సుప్రీం కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, నవంబరు 21:** ముంబయి దాడుల ఉగ్రవాది అజ్మల్‌కసబ్ విచారణను కూడా అత్యంత పారదర్శకంగా భారత్ నిర్వహించిందని సుప్రీంకోర్టు వ్యాఖ్యలుచేసింది. తీహార్‌జైలులోనే ప్రత్యేక కోర్టురూమ్ ఏర్పాటుచేసి జమ్ముకాశ్మీర్ వేర్పాటువాదనేత యాసిన్‌మాలిక్ విచారణ కొనసాగిస్తామని స్పష్టంచేసింది. సుప్రీం బెంచ్ న్యాయమూర్తులు అభయ్ ఓకా, అగస్టీన్ జార్జి మైయిష్‌లు సిబిఐ దాఖలుచేసినపిటిషన్‌పై తీవ్ర వ్యాఖ్యలుచేసారు. గత సెప్టెంబరు 20వ తేదీ జమ్ములోని దిగువకోర్టు మాలిక్‌ను భౌతికంగా ఒక కేసులో క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరు పర చాలని ఆదేశాలు జారీచేసింది. ముఫ్తీముహ్మద్ సయీద్‌కుమార్తె రుబైయ్యా సయీద్ కిడ్నాప్ కేసుకు సంబంధించి ప్రాసిక్యూషన్ విచారణకు రావాల్సిందేనని ఆదేశించింది. అయితే ఈ ఉత్తర్వులపై సిబిఐ పిటిషన్ దాఖలుచేసింది. ఉగ్రవాదనేత హఫీజ్‌తో కూడా యాసిన్‌కు సంబంధాలున్నాయని, అనేకసార్లు పాక్‌కు వెళ్లి ఆతడినికలిసాడని సిబిఐ వాదనలు వినిపించింది. ఆతడిని భౌతికంగా హాజరుపరిచేందుకు వీలులేదని అందువల్ల వర్చువల్‌గానే కొనసా గించాలనికోరింది. అయితే బెంచ్ న్యాయ మూర్తులు మాత్రం జమ్ముకాశ్మీర్‌లో ఇంటర్నెట్ సదుపాయంకూడా సరిగాలేదని, అలాంటిసమ యంలో నిందితులను వర్చువల్‌క్రాస్ ఎలా చేస్తారని ప్రశ్నించారు.

మనదేశంలో ఉగ్రవాది కసబ్‌కు కూడా పారదర్శ కమైన విచారణ జరిగిం దని, హైకోర్టులోకూడా ఆతడికి న్యాయసాయం అందించామన్నారు. అయితే సిబిఐ మాత్రం యాసిన్ మాలిక్ కావాలనే న్యాయవాదిని కూడా నియమించు కోకుండా నటిస్తున్నాడని ఆరోపిం చింది. భద్రత రీత్యా మాలిక్‌ను జమ్ముకాశ్మీర్‌కు తీసుకెళ్లలేమని తేల్చిచెప్పింది.

సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా మాట్లాడుతూ మాలిక్ సాధారణ నేరస్తుడు కాదని, ఉగ్రవాది హఫీజ్‌సయీద్‌తో వేదికపై కలిసి ఉన్న ఫోటోను కూడా చూపిం చింది. ట్రయల్‌కోర్టు జడ్జిని ఢిల్లీ రమ్మనడంకంటే తీహార్‌జైలులోనే ప్రత్యేక కోర్టురూమ్ ఏర్పాటుచేసి విచారణచేయడం మంచిదని న్యాయమూర్తులు అన్నారు. గతంలో సుప్రీంకోర్టులో మాలిక్‌ను హాజరుపరిచినపుడు కూడా భద్రత సమస్యలు వచ్చాయని అన్నారు. సర్వోన్నత న్యాయస్థానం విచారణల్లో మాలిక్‌ను వర్చువల్ విచారణకు హాజరుపెట్టాలని కోర్టు ఆదేశించింది.

తదుపరి విచారణను ఈనెల 28వ తేదీకి వాయిదా వేసింది. 2023లో ప్రత్యేక ఎన్ఐఎ కోర్టు మాలిక్‌కు జీవితఖైదు విధించింది. ఉగ్రసంస్థలకు నిధులసమీకరణ, నిధులసాయం కేసులో ఆయనకు శిక్షపడింది. 1989లో రుబైయా సయీద్‌ను లాల్‌డెడ్ ఆసుపత్రిలో కిడ్నాప్ చేసారు. ఐదురోజుల తర్వాత విడిచి పెట్టారు. బిజెపి మద్దతుతో ఉన్న విపిసింగ్ ప్రభుత్వం ఆనాడు ఐదుగురు ఉగ్రవాదులను వదిలిపెట్టింది. తర్వాతనే రుబైయ్యాను విడుదల చేసారు. ప్రస్తుతంముఫ్తీ తమిళనాడులో నివసిస్తు న్నారు. అయితే ఈకేసును 1990లోనే సిబిఐ స్వాధీనంచేసుకుంది.



# గాజాపై కొనసాగుతోన్న ఇజ్రాయెల్ దాడులు

## ఇప్పటివరకు 44 వేలకుపైగా మరణాలు

### పాలస్తీనా మంత్రిత్వ శాఖ వెల్లడి

**గాజా, నవంబరు 21:** హమాస్ అంతమే ఏకైక లక్ష్యంగా ఇజ్రాయెల్ ప్రారంభించిన దాడులు గాజాలో పౌరుల భవిష్యత్తుకు శాపంగా మారాయి. ఈ దాడులతో అక్కడ దుర్భర పరిస్థి తులు నెలకొన్నాయి. దాదాపు 13 నెలలుగా కొనసాగుతోన్న ఈ భీకర పోరాటంలో వేలాది మంది గాజా వాసులు అసువులు బాసారు. ఇప్పటివరకు 44వేల మందికిపైగా చనిపోయి నట్లు పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు.

యుద్ధంలో పోరాటం చేసిన వారితోపాటు పౌరులు కూడా మృత్యువాత పడినట్లు తెలి పారు. మృతి చెందిన వారిలో సగానికిపైగా మహిళలు, చిన్నారులే ఉన్నట్లు ఆ అధికారులు వివరించారు. 10 వేల మందికిపైగా తీవ్రంగా గాయపడినట్లు పేర్కొన్నారు. మరికొందరు శిథిలాల కింద చిక్కుకుని ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. మరోవైపు.. 17 వేల మంది ఉగ్రవాదులను హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది.

కాగా.. గత యేడాది అక్టోబరులో ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపు దాడి చేయగా.. దానికి ప్రతీ కారంగా టెల్‌అవీవ్ భీకర దాడులు చేస్తోంది. దాడుల కారణంగా గాజా ప్రజల జీవితం ప్రశ్నా ర్థకంగా మారింది. ఎంతోమంది నిరాశ్రయులుగా మారారు. మానవతా సాయం కోసం గాజాకు పంపిన ఆహార సామగ్రి ఇటీవల లూటీకి గురయిన సంగతి తెలిసిందే.

మొత్తం 109 ట్రక్కుల్లో ఆహార పదార్థాలు తరలిస్తుండగా.. డ్రైవర్లపై తుపాకీ ఎక్కుపెట్టి 97 ట్రక్కుల్లోని సరకును కాజేశారని యుఎన్‌ఆర్ డబ్ల్యుఎ ఆరోపించింది. ఈ దాడిలో సహాయ సిబ్బందికి గాయాలయ్యాయని, ట్రక్కులు దెబ్బతిన్నాయని వెల్లడించింది.



## అమెరికా, భారత్ చట్టాలను అదానీ ఉల్లంఘించారని స్పష్టం

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, నవంబరు 21:** లంచం ఆరోపణలపై అమెరికాలో కేసునమోదైన అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. సెబీ చీఫ్ మాధవి పురీ బచ్ పైనా విచారణ జరిపించాల న్నారు. ఈ మేరకు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీపై మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. అమెరికా, భారత చట్టాలను అదానీ ఉల్లంఘించారనే విషయంపై ఇప్పుడు స్పష్టత వచ్చిందని రాహుల్‌గాంధీ అన్నారు. మోడీ, అదానీల బంధం భారత్‌లో ఉన్నంత వరకే సురక్షితమన్నారు. తాజా ఆరోపణలపై తక్షణమే జెపిసితో విచారణ జరిపించాలన్నారు. శీతాకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతా మన్నారు. తన అవినీతి ద్వారా దేశ ఆస్తులన్నీ అదానీ కొల్లగొట్టారని ఆరోపించారు. ఆయనను వెంటనే అరెస్ట్ చేసి విచారిస్తే విషయాలన్నీ బయటపడతాయన్నారు. లంచం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంబంధం లేకుండా విచారణ జరిపిం చాలని రాహుల్‌గాంధీ కోరారు. అదానీ అరెస్టు కాదని, ఆయనపై విచారణ జరగదని నేను గ్యారంటీ ఇస్తాను. ఎందుకంటే ఆయన్ను మోడీ కాపాడుతున్నారు అని రాహుల్ ఆరోపించారు.

## హైవేపై బస్సు బోల్తా

### ఏడుగురు మృతి, మరికొందరికి తీవ్రగాయాలు

**హజారిబాగ్, నవంబరు 21:** రాష్ట్రంలోని హజారిబాగ్‌ఝిల్లాలో హైవేపై పాట్నాకు చెందిన బస్సు అదుపుతప్పి పడిపోవడంతో ఏడుగురు ప్రయాణీకులు చనిపోగా మరికొందరు తీవ్ర గాయాల పాలయ్యారు. హజారిబాగ్ జిల్లా కేంద్రానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న గోర్హర్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో ఈప్రమాదం జరిగింది. బస్సు అతివేగంతో వెళుతుండటంతో ఒక టర్నింగ్ వద్ద అదుపుతప్పి తల్లకిందుల యింది. ఇప్పటివరకూ ఏడుగురు మృతిచెంది నట్లు పోలీసులు ధృవీకరించారు. మరికొందరు బస్సుకింద చిక్కుకుపోయి ఉండవచ్చని హజారి బాగ్ ఎస్పీ అరవింద్‌కుమార్‌సింగ్ తెలిపారు. మొత్తం బస్సులో 50 మంది ప్రయాణిస్తు న్నారు. కోల్‌కత్తానుంచి పాట్నాకు వెళుతోంది. హైవేపై మలుపువద్ద ఈ బస్సు ప్రమాదం జరిగిందని ఎస్పీ తెలిపారు.

## మహారాష్ట్రలో 10,080 కిలోల వెండి స్వాధీనం

**ముంబయి, నవంబరు 21:** మహారాష్ట్ర పోలీ సులు ధూలే జిల్లాలోని ఒక ట్రక్కునుంచి 10, 080 కిలోల వెండిని స్వాధీనంచేసుకున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీనే ఈ దాడులు జరగడం భారీ మొత్తంలో వెండి స్వాధీనంచేసుకోవడం విశేషం. నాగ్‌పూర్‌వైపు నకు వెళుతున్న ట్రక్కునుంచి ఈ వెండిని స్వాధీనంచేసుకున్నట్లు నాసిక్ ఐజి దత్తాత్రేయ్ కరాలే వెల్లడించారు. ఎన్నికల వ్యయపరిశీల కులు, ఆదాయపు పన్నుశాఖ అధికారులకు కూడా పోలీసులు సమాచారంచేరవేసారు. ప్రాథమికంగాచూస్తే ఈ వెండి మొత్తం ఒక బ్యాంకునకు చెందినదిగా చెపుతున్నారు. సమగ్ర పరిశీలన తర్వాతచర్యలు తీసుకుంటామన్నారు. గతనెల 15వ తేదీనుంచి రాష్ట్ర,కేంద్ర ఏజెన్సీలు ఎన్నికల పరంగా మహారాష్ట్రలో 706.98 కోట్లు నగదు, వస్తురూపేణా స్వాధీనంచేసుకున్నారు.

# మహాయుతి వర్సెస్ మహావికాస్



## మహారాష్ట్రపై ఎవరికివారే విక్టరీ భాష్యాలు

**ముంబయి, నవంబరు 21:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఒకే విడతలో మొత్తం 288 నియోజకవర్గాలకు పూర్తిచేసారు. ఎగ్జిట్‌పోల్స్ నిర్వహించిన సంస్థల్లో ఐదు సంస్థలు ఎన్డీయేకే మహారాష్ట్ర సులువుగా దక్కుతుందని అంచనా వేస్తే మూడు సంస్థలు మాత్రం ఎంవిఎకు స్పష్ట మైన విజయావకాశాలు కనిపిస్తున్నట్లు ప్రకటిం చాయి. ఒకే ఒక్క సంస్థమాత్రం ఎగ్జిట్‌పోల్స్‌లో మహావికాస్ అగాఢి ఏకపక్షంగా విజయం సాధి స్తుందనితెలిపింది. ఇపుడు ప్రధాన పార్టీల్లో ఈ ఎగ్జిట్‌పోల్స్‌పై నమ్మకం పోయింది. వీటిని నమ్మవద్దని మాదే విజయం అంటూ అటు ఎన్డీయే, ఇటు ఎంవిఎ వేటికవే ప్రచారంచేస్తు న్నాయి. ఒక్కోసారి ఎగ్జిట్‌పోల్స్ లెక్క తప్పు తుంది కూడా. హర్యానా, జమ్ముకాశ్మీర్‌లలో ఇదే జరిగింది. హర్యానాలో కాంగ్రెస్ వస్తుందని ప్రకటిస్తే అక్కడ బిజెపి వచ్చింది. జమ్ము కాశ్మీర్‌లో కూడా కాంగ్రెస్ నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి వెల్లువలాంటి విజయం సాధించింది. మహాయుతికి సంబంధించి డిప్యూటిసిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌మాట్లాడుతూ పోలింగ్‌శాతం పెరిగిందని, అప్పుడు బిజెపి కూటమికే ఎడ్జ్ ఉంటుందని ఈసారికూడా మాకు లాభం చేకూరు తుందన్నారు.

మహారాష్ట్రలో 65శాతం పోలింగ్ జరిగింది. గత ఎన్నికల్లో 61.74శాతం మాత్రమే పోల్ అయింది. దీన్నిబట్టిచూస్తే ప్రజలు మా ప్రభుత్వాన్ని సమర్థిస్తున్నారని తేలిందన్నారు. అదేక్రమంలోసేన ఎంపి సంజయ్‌రౌత్ మాట్లా డుతూ ఎగ్జిట్‌పోల్స్ అంతా ఒక ఫార్సు అని ఎంవిఎ ఈ ఎన్నికల్లో విజయం తథ్యమని ప్రకటించారు. ఎగ్జిట్‌పోల్స్ తప్పని హర్యానా, జమ్ముకాశ్మీర్ ఎన్నికలే తేల్చాయని ఆయన గుర్తుచేసారు. ఏప్రిల్ జూన్ ఎన్నికల్లోకూడా బిజెపి 400 సీట్ల మార్కు దాటేస్తామని ప్రకటిం చిందని ఏమయిందో అందరికీ తెలిసిందేనని అన్నారు.

ఎన్డీయే కూటమికి 400 సీట్లు వచ్చేస్తాయని చెప్పినా ఎంవిఎ గెలుపును ఎవ్వరూ ఆపలేకపోయారన్నారు. షిండే సేన నేత షైనా ఎన్సీ మాత్రం వారి పడవ మునిగిపోతోందని థాకరే సేనను విమర్శించారు. కాంగ్రెస్ చీఫ్ నానా పాటోల్ కూడా ఎంవిఎ విజయం ఖాయమయిపోయిందని, బిజెపి కూటమిపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. కాగా మహారాష్ట్ర అసెంబ్లీ స్థానాలు 288 అయితే మెజార్టీ మార్కు 145కావడం గమనార్హం. ఎగ్జిట్‌పోల్స్‌లో సగటున బిజెపి, షిండేసేన, అజిత్‌పవార్ ఎన్సీపీలకు 150వరకూ వస్తాయని ప్రకటించాయి. కాంగ్రెస్ మిత్రపక్షాలు థాకరేసేన, శరద్ ఎన్సీపీలకు 125వరకూ వస్తాయని వెల్లడించారు.

# గూగుల్ గుత్తాధిపత్యానికి అమెరికా చెక్!




**వాషింగ్టన్, నవంబరు 21:** గూగుల్ ఏకఛత్రాధి పత్యానికి గండి కొట్టేందుకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ మేరకు అక్కడి డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ 23 పేజీల ప్రతిపాదనలను ముందుకు తీసుకొచ్చింది. దీనిలో క్రోమ్ బ్రౌజర్ విక్రయంతో పాటు ఆండ్రా యిడ్ ఆపరేటింగ్ తన సొంత సెర్చి ఇంజిన్‌కు అనుకూలంగా వ్యవహరించకుండా ఆంక్షలు విధించడం వంటివి ఉన్నాయి. క్రోమ్ విక్ర యంతో కీలకమైన సెర్చి పాయింట్లో గూగుల్ ఆధిపత్యానికి గండి పడుతుంది. ఇది దాని ప్రత్యర్థి సెర్చి ఇంజిన్లకు కూడా బ్రౌజర్లలో స్థానం కల్పిస్తుంది. ఫలితంగా వినియోగదారులు ఇంటర్నెట్ వినియోగానికి మరిన్ని మార్గాలు లభిస్తాయి అని జస్టిస్ డిపార్ట్‌మెంట్ న్యాయ వాదులు పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ విక్రయాన్ని కోరడం నిలిపేశామని తెలిపింది. కానీ తప్పుడు ప్రవర్తనకు సంబంధించి దీని పర్యవేక్షక కమిటీ ఏమైనా ఆధారాలను గుర్తిస్తే మాత్రం విక్రయిం చాల్సి ఉంటుందని పేర్కొంది. వాషింగ్టన్ డిసి కోర్టు ఈ కేసుకు సంబంధించి తర్వాత విచా రణను వచ్చే ఏప్రిల్‌కు వాయిదా వేసిన విషయం తెలిసిందే. లేబర్ డే కంటే ముందే దీనిపై తుది తీర్పు ఇవ్వాలని న్యాయమూర్తి మెహతా భావిస్తు న్నారు. ఆయన కనుక ప్రభుత్వ ప్రతిపాదనలతో ఏకీభవిస్తే మాత్రం ఆరునెలల వ్యవధిలో గూగుల్ తన క్రోమ్ బ్రౌజర్‌ను విక్రయించాల్సి ఉంటుంది. కానీ ఈ నిర్ణయంపై కంపెనీ అప్పీల్‌కు వెళితే మాత్రం మరో నాలుగేళ్ల వరకు కేసు తేలే అవకాశం లేదు. వినియోగదారుల సెర్చిల ద్వారా సంపాదించే డేటాను చూసేందుకు పోటీదారు లకు కూడా గూగుల్ అనుమతులు ఇవ్వాలని ప్రతిపాదించారు.

దీంతోపాటు పలు ప్రతిపాదన లను వారు న్యాయస్థానం ముందు ప్రస్తావిం చారు. బడా టెక్ కంపెనీల ఏకఛత్రాధిపత్యానికి గండి కొట్టేందుకు బైడెన్ సర్కార్ తీసుకున్న దూకుడు నిర్ణయంగా దీనినిభావిస్తున్నారు. కానీ ట్రంప్ 2024 ఎన్నికల్లో గెలవడం కూడా ఈ కేసుపై ప్రభావం చూపించనుందని నిపుణులు చెబుతు న్నారు. పోలింగ్ రెండు నెలల ముందు ఓ సందర్భంలో ట్రంప్ మాట్లాడుతూ గూగుల్ తన విషయంలో పక్షపాత వైఖరితో వ్యవహరిం చిందని ఆరోపించారు. కానీ ఒక నెల తర్వాత కంపెనీని విచ్ఛిన్నం చేయడం మంచి ఐడియా కాదా అంటూ ప్రశ్నించారు.

# అప్పు తీర్చమన్నందుకు సైనేడ్‌తో అంతమొందించిన మహిళ



**బ్యాంకాంగ్, నవంబరు 21:** సైనైడ్ ఇచ్చి 14 మంది స్నేహితులను హతమార్చిన ఓ మహిళకు థాయ్‌లాండ్ కోర్టు మరణశిక్ష విధించింది. గ్యాంబ్లింగ్‌కు అలవాటుపడి బానిసైన సదరు మహిళ తరచూ స్నేహితుల వద్ద అప్పులు చేసి.. ఆ మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని అడిగిన వారిని సైనైడ్ ఇచ్చి చంపి అడ్డు తొలగించుకుంది. సిరిపర్న్ ఖన్వాంగ్ అనే మహిళ హత్య కేసు విచారణలో భాగంగా సారరట్ రంగ్‌సివుతాపర్న్ చేసిన దారుణ చర్యల వెలుగుచూశాయి.

జూదానికి బానిసైన థాయ్ మహిళ సారరట్ రంగ్‌సివుతాపర్క్.. స్నేహితుల వద్ద తరచూ అప్పులు చేసేది. తర్వాత ఎవరైనా తిరిగి డబ్బులు అడిగితే ఎవరికీ అనుమానం రాకుండా ఆహారం, డ్రింక్స్‌లో సైనెడ్ కలిసి ఇచ్చి చంపివేసేది. అనంతరం మృతుల ఇళ్లల్లో ఉండే నగలు, ఇతర విలువైన వస్తువులను దోచుకొనేది. కొన్నేళ్లపాటు ఇలాంటి దారుణచర్యకు పాల్ప డింది. అయితే గత యేడాది సారరట్ స్నేహితు రాలు సిరిపర్న్ ఖన్వాంగ్ ఆకస్మిక మరణంతో ఈ సీరియల్ కిల్లింగ్స్ బయటకు వచ్చాయి. గత ఏప్రిల్‌లో పశ్చిమ బ్యాంకాక్‌లో జరిగిన ఓ మతపరమైన కార్యక్రమం కోసం ఖన్వాంగ్, సారరట్ కలిసి ప్రయాణం చేశారు. అక్కడ ఆహారం తిన్నవెంటనే ఆమె స్నేహితురాలు కుప్ప కూలి, మృతి చెందింది.

ఈ మరణంపై ఆమె కుటుంబసభ్యులు అను మానం వ్యక్తంచేశారు. ఆ కేసు విచారణలో భాగంగా ఖన్వాంగ్‌కు సంబంధించిన వస్తువులు కనిపించకుండా పోయినట్లు గుర్తించారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఫ్రెండ్‌ను కాపాడేందుకు సారరట్ ఎలాంటి ప్రయత్నమూ చేయలేదని వెల్లడైంది. శవపరీక్షలో సైనైడ్ ఆనవాళ్లు కనిపించాయి. దీంతో 2015లో ఇదే తరహాలో జరిగిన మరికొన్ని కేసుల్ని తిరగదోడ టంతో వాటిలో సారరట్ ప్రమేయం ఉన్నట్లు విచారణాధికారులు గుర్తించి అభియోగాలు మోపారు. తాజాగా కోర్టు ఆమెకు మరణశిక్ష విధించింది. ఇదిలా ఉంటే.. ఆమె చేతిలో సైనైడ్ దాడికి గురైన ఓ ఫ్రెండ్ మాత్రం ప్రాణాలతో బయటపడ్డారట. తీర్పు అనంతరం ఖన్వాంగ్ తల్లి తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. 'నా బిడ్డకు న్యాయం దక్కింది' అని కోర్టు బయట వెల్లడించారు. కానీ సారరట్ మాత్రం నేరాన్ని అంగీకరించలేదు. తాను నిర్దోషినని చెప్పింది. ఇక ఈ కేసులో ఆధారాలను కప్పిపుచ్చిన ఆమె భర్తతోపాటు న్యాయవాదిని కోర్టు శిక్షించింది.

## విడాకుల కేసు తేలేవరకు

# భర్త సదుపాయాలన్నీ భార్యకూ చెందుతాయి: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, నవంబరు 21:** దంపతుల మధ్య కొనసాగుతున్న విడాకుల కేసు తేలేవరకు అత్తవా రింట లభించే ప్రయోజనాలన్నింటిపై భార్యకు హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. భర్త పొందే జీవిత సదుపాయాలన్నీ ఆమెకు చెందుతాయని తెలిపింది.

ఓ కేసులో భార్యకు చెల్లించాల్సిన నెలవారీ మధ్యంతర భరణాన్ని రూ.1.75లక్షలకు పెంచుతూ జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి.వరాలే ధర్మాసనం తీర్పు వెలువరించింది. నెలవారీభరణాన్ని రూ.80 వేలకు తగ్గిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. కేరళకు చెందిన ప్రముఖ హృద్రోగ నిపుణుడు విడాకులు మంజూరు చేయాలంటూ కోర్టులో పిటిషన్ వేశారు.

ఆ కేసు పెండింగ్‌లో ఉండగానే ఆయనభార్య తనకు నెలకు రూ.2.50 లక్షలను భరణం కింద ఇప్పించాలని కుటుంబ న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. భర్త సంపాదన, వారి కుటుంబ ఆస్తులు, ఆర్థిక స్థితిని పరిగణనలోకి తీసుకున్న కుటుంబ న్యాయస్థానం నెలకు రూ.1.75 లక్షల భరణాన్ని ఖరారు చేసింది.

వైద్యుడు దీనిని మద్రాస్ హైకోర్టులో సవాల్ చేయగా భార్యకు చెల్లించాల్సిన భరణాన్ని రూ.80వేలకు తగ్గిస్తూ తీర్పు వెలువడింది. ఈ కేసు సుప్రీంకోర్టుకు చేరగా కుటుంబ న్యాయ స్థానం నిర్ణయానే ధర్మాసనం సమర్థించింది.

## నిజ్జర్ హత్యపై కెనడాలో రెచ్చగొట్టే కథనం

### భారత్ తీవ్ర ఖండన

**ఒట్టావో, నవంబరు 21:** ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్య ఘటన నేపథ్యంలో భారత్‌లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ కెనడా మీడియాలో ఓ సంచలన కథనం ప్రచురిత మైంది. అందులో భారత ప్రధాని నరేంద్రమోడీ పేరును ప్రస్తావించి ఆ దేశం కవ్వింపు చర్యలకు పాల్పడింది. దీన్ని భారత విదేశాంగ శాఖ ఖండించింది. అలాంటి అర్థం లేని కథనాలను కొట్టిపారేస్తునామని గట్టిగా చెప్పింది. అసలేం జరిగిదంటే..?

కెనడాకు చెందిన 'ది గ్లోబ్ అండ్ మెయిల్' వార్తా పత్రికలో ఇటీవల నిజ్జర్ హత్య గురించి ఓ కథనం ప్రచురితమైంది. ఈ హత్యకు భారత జాతీయ భద్రతా సలహాదారు, విదేశాంగ శాఖ మంత్రిత్వ శాఖ కూడా భాగమైనట్లు తమకు తెలిసిందని కెనడా సీనియర్ జాతీయ భద్రతా అధికారి ఒకరు చెప్పినట్లు ఆ కథనం పేర్కొంది. అంతేకాదు.. ఏకంగా భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేరునుకూడా ఇందులో ప్రస్తా విస్తూ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడింది.

దీంతో ఈ కథనాలపై భారత్ తీవ్రంగా మండి పడింది. ఈ క్రమంలోనే కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ దీనిపై ఓ ప్రకటన విడుదల చేశారు. 'సాధారణంగా మేం మీడియా కథనాలపైస్పందించబోం. కానీ, కెనడా ప్రభుత్వ వర్గాలను ఉద్దేశిస్తూ వెలువడిన ఈ హాస్యాస్పద వార్తలను మేంతీవ్రంగా ఖండి స్తున్నాం. ఇలాంటి దుష్ప్రచారాలు ఇప్పటికే దెబ్బ తిన్న రెండుదేశాల మధ్య సంబంధాలను మరింత దిగజారుస్తాయి' అని జైశ్వాల్ పేర్కొన్నారు. ఖలిస్తానీ అనుకూలవాది నిజ్జర్ హత్య వెనుక భారత ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో గతేడాది చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు భగ్గుమన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవల నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయమ్‌కుమార్ వర్మ పేరును చేర్చడంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సంజయ్‌వర్మ సహా ఆ దేశంలోని మన దౌత్యవేత్తలను భారత్ వెనక్కి రప్పించింది. అదే సమయంలో ఢిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తలను బహిష్కరించింది.

# నటి కస్తూరికి బెయిల్



**చెన్నై, నవంబరు 21:** తమిళనాట తెలుగువారిపై అనుచిత వ్యాఖ్యలుచేసిన కేసులో 14 రోజుల రిమాండ్ పడిన నటి కస్తూరికి ఊరట లభిం చింది. చెన్నైలోని ఎగ్మోర్‌కోర్టు ఆమెకు బెయిల్ మంజూరుచేసింది. కస్తూరిని గత శనివారం చెన్నైపోలీసులు అరెస్టుచేసారు. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఆమెను అదుపులోకి తీసుకుని చెన్నైకి తరలించారు. ఈ కేసులో ఆమెకు చెన్నై ఎగ్మోర్‌కోర్టు రిమాండ్ విధించింది. ఈనెల 29వరకూ రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చింది. ఈ మేరకు పోలీసులు కస్తూరిని చెన్నైలోని ఎగ్మోర్ పుఝల్ సెంట్రల్ జైలుకు తరలించారు. తనకు బెయిల్ మంజూరుచేయాలని కోరుతూ కస్తూరి కోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. పిటిషన్‌పై విచారణజరిపిన న్యాయమూర్తి దయాళన్ ఆమెకు షరతులతో కూడిన బెయిల్‌మంజూరు చేసారు. తమిళరాజకీయ పార్టీ హిందూ మక్కల్ కచ్చి ఏర్పాటుచేసిన సభలో కస్తూరి ద్రవిడ పార్టీలనుద్దేశించి మాట్లాడుతూ ద్రవిడపార్టీలు బ్రాహ్మణులను పరాయివాళ్లుగా చూడటం సరి కాదంటూ తెలుగు వారి పట్లచేసిన వ్యాఖ్యలు వివా దమయ్యాయి. తమిళనాడులోని ంాజుల అంతఃపురంలో పనిచేసేందుకు వచ్చిన తెలుగు వాళ్లను తమిళనాడు స్థానికులుగా భావిస్తూ బ్రాహ్మణులను మాత్రం పరాయివాళ్లగా చూడటం ఏమిటని కస్తూరి ప్రశ్నించింది. తర్వాత వివరణ ఇచ్చుకున్నా కూడా పోలీస్ ఫిర్యాదులు రావడంతో ఆమె అరెస్టు అనివార్యం అయింది. ముందస్తు బెయిల్‌కోసం చెన్నైలోని ఎగ్మోర్ కోర్టును ఆశ్రయించగా ఆమె పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. దీనితో నటిని పోలీసులు అరెస్టుచేసారు. తాజాగా మరోసారి బెయిల్ పిటిషన్‌వేయగా కోర్టు ఆమెకు ఊరట కల్పించింది.

## వచ్చే యేడాది అసెంబ్లీ ఎన్నికలకు

# ఆప్ 11 మందితో తొలిజాబితా

### ఆరుగురు నేతలు ఇతర పార్టీలనుంచి వచ్చినవారే

**న్యూఢిల్లీ, నవంబరు 21:** ఢిల్లీ అసెంబ్లీకి త్వరలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటినుంచే అభ్యర్థుల ఎంపిక ప్రారంభించింది. తొలిజాబితాలోనే 11 మందిని ప్రకటించింది. వచ్చేఏడాది జరిగే ఈ అసెంబ్లీ ఎన్నికలకుగాను బ్రహ్మసింగ్ తన్వర్ ఛతార్‌పూర్ నుంచి పోటీచేస్తారని, అనిల్‌ఝా కిరాడినుంచి పోటీచేయనున్నట్లు ప్రకటించింది. అలాగే దీపక్ సింగ్లా విశ్వాస్‌నగర్‌నుంచి సరితాసింగ్ రోహతాస్ నగర్‌నుంచి పోటీచేస్తారు. బిబిత్యాగి లక్ష్మీనగర్ నుంచి రామ్‌సింగ్ నేతాజీ బదార్‌పూర్ నియోజక వర్గంనుంచి పోటీచేయనున్నట్లు ఆప్ ప్రకటిం చింది. ఇక జుబేర్ చౌదరి శీలంపూర్‌కువీర్‌సింగ్ ధింగాన్ సీమాపురినుంచి పోటీచేస్తారు. గౌరవ్ శర్మ ఘోండానుంచి పోటీకి దిగుతుంటే మనోజ్‌త్యాగి కరవాల్‌నగర్‌నుంచి రేసులో ఉన్నారు. సోమేష్‌షౌకీన్ ఆప్ అభ్యర్థిగా మాటియాలనుంచి పోటీచేస్తారని ఆప్ జాతీయ కమిటీ ప్రకటించింది. 11 మందిలో ఆరుగురు వివిధ పార్టీలనుంచి వచ్చినవారే ముగ్గురు బిజెపినుంచి వచ్చినవారైతే మిగిలిన వారు కాంగ్రెస్‌నుంచి ఆప్‌లో చేరారు. తన్వర్ , ఝాలు ఇద్దరూ కూడా మాజీ బిజెపి ఎమ్మెల్యేలు. ఆప్‌కు ఈ ఏడాది వచ్చారు. అలాగే బిబిత్యాగికూడా మాజీ బిజెపి నాయకుడే. రెండుపర్యాయాలు ఢిల్లీ కార్పొరేషన్‌కు కౌన్సిలర్‌గా కూడా పనిచేసారు. గత ఎన్నికల్లో విశ్వాసన్‌గనర్‌నుంచి పోటీచేసిన దీపక్ సింఘ్లా కూడా పార్టీకి సీనియర్ నాయకుడే. గత ఎన్నికల్లో బిజెపి ఓం ప్రకాష్ శర్మచేతిలో ఓటమి చవిచూసారు. ఇక సరితాసింగ్ ఆప్ విద్యార్థివిభాగం పర్యవేక్షిస్తు న్నారు. చాత్రా యువ సంఘర్షసమితి ఆమెకు నాయకురాలిగా ఉన్నారు. అలాగే రోహతాస్ నగర్ మాజీ ఎమ్మెల్యేకూడా. ఇక రామ్‌సింగ్ నేతాజీ రెండుపర్యాయాలు ఎమ్మెల్యేగా బదార్ పూర్ నుంచి కొనసాగారు. వీర్ సింగ్ ధింగాన్ అంతకుముందు కాంగ్రెస్ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా సీమాపురినుంచి పనిచేసారు. గౌరవ్ శర్మ ఆప్ జాతీయ జాయింట్ కార్యదర్శిగా ఉంటే మనోజ్ త్యాగి మాజీ కౌన్సిలర్; సోమేష్‌షౌకీన్ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే కాగా ఆప్‌లో ఈ ఏడాదే చేరారు.

# యువతలో నైపుణ్యం పెంచడానికి ఎన్‌సిసి తోడ్పడుతుంది: మంత్రి రాంప్రసాద్ రెడ్డి



ఎన్‌సిసి అధికారులతో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రవాణా యువజన క్రీడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కాకినాడ బెటాలియన్ రాయచోటి లో ఎన్‌సీసీ యూనిట్. అధికారులు కలుసుకున్నారు. విజయవాడ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారితో కల్నల్ మోహన్ అగర్వాల్,లెఫ్టినెంట్ కల్నల్ అనిల్ కుమార్ మెహ్రా సమావేశమయ్యారు.. వ్యక్తిగత క్రమశిక్షణ, నాయకత్వం, ఆత్మవిశ్వాసం వంటి అంశాల పెంపొందించడంలో ఎన్‌సీసీ యూనిట్లు క్రియాశీలక పాత్ర పోషిస్తాయని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. విజయవాడ లోని మంత్రి కాంపు కార్యాలయంలో విదిది కాకినాడ గ్రూప్ కమాండర్ కల్నల్ రితిన్ మోహన్ అగర్వాల్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో సమావేశమయ్యారు. రాజమండ్రి లో 15 నుంచి 20 ఎకరాల భూమి కేటాయింపుకు సహకరించి విదిది అకాడమీ ఏర్పాటుకు ఆవశ్యకతను మంత్రికి వివరించారు. ఎన్‌సీసీ సాధించిన విజయాలు మరియు కార్యక్రమాల గురించి చర్చించారు. క్యాడెట్‌ల అందించిన ఆదర్శప్రాయమైన సహకారాన్ని, ముఖ్యంగా ఇటీవల విజయవాడ వరదల సమయంలో వారి సహాయ చర్యలు, సామాజిక సేవ, సమాజ అభివృద్ధి కార్యక్రమాలలో వారు పాల్గొన్నందుకు మంత్రి వారిని ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సామాజిక సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు కల్నల్ రితిన్ అగర్వాల్, లెఫ్టినెంట్ కల్నల్ అనిల్ కుమార్ మెహ్రా, శిక్షణ అధికారి ఎన్‌సిసి క్యాడెట్‌లను అంబాసిడర్‌లుగా చేర్చామని తెలిపారు. మంత్రి హామీ ఇచ్చి దేశ నిర్మాణంలో విదిది పాత్రను ప్రశంసించారు. రాయచోటి కేంద్రంగా విదిది యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ విదిది గ్రూప్ కమాండర్ కి మంత్రి సూచన చేశారు. అలాగే రాయలసీమ లో విదిది అభివృద్ధి కోసం విభాగపరమైన సహకారం అందిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు.

# వైద్యవిద్యను ధ్వంసం చేసింది జగన్ ప్రభుత్వమే!



## - రూ. 8540 కోట్లకు గాను 1400 కోట్లను మాత్రమే ఖర్చు చేశారు :మంత్రి సత్యకుమార్‌యాదవ్

**విజయవాడ, నవంబర్ 21,ప్రభాత వార్త ప్రతినిధి:** వైద్య విద్యలో సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని తెచ్చిందే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలకు సంబంధించి గురువారం శాసనమండలిలో సభ్యులడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ గత ప్రభుత్వం చేసిన తప్పులకు తమను ప్రాయశ్చిత్తం చేయమనడం అసంబద్ధమన్నారు. తమకు ఇస్తామన్న ఎంబిబిఎస్ సీట్లను వద్దని పేర్కొంటూ జాతీయ వైద్య మండలికి ప్రభుత్వం లేఖ రాసిన విషయం వాస్తవమేనా అనే ప్రశ్నకు సమాధానమిస్తూ అటువంటిదేమీ లేదన్నారు. ఇస్తామన్న వైద్య కళాశాలల్ని వద్దనే సమస్యే లేదన్నారు. రెండో విడతలో పులివెందుల కళాశాలతో పాటు మదనపల్లి కళాశాల విషయంలో కూడా రూ.475 కోట్లకు గాను రూ.30 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని, మార్కాపురం కళాశాలకు రూ.475 కోట్లకు గాను రూ.46 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. ఆదోని కళాశాల విషయంలో కూడా కేవలం 10 శాతం నిధుల్ని మాత్రమే ఖర్చు పెట్టారన్నారు. గత ప్రభుత్వం వైద్యకళాశాలల నిర్మాణాన్ని ఈ విధంగా గాలికొదిలేస్తే ఇప్పుడెలా మొదలుపెట్టగలమని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ అనాలోచిత, లోపభూయిష్టమైన విధానాల వల్లే ఈ పరిస్థితి దాపురించిందన్నారు. రూ. 8540 కోట్లకు గాను రూ.1400 కోట్లను మాత్రమే ఖర్చు చేసి గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విధ్వంసాన్ని సృష్టించి, వైద్య విద్య చదవాలనుకున్న పేదల కలల్ని ఛిద్రం చేసిందన్నారు. మొదటి విడత కాలేజీలతో పాటు, రెండో విడతలోని పులివెందుల వైద్య కళాశాలలో సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని తెచ్చింది జగన్మోహన్ రెడ్డి కాదా..అని వైసిపి సభ్యులనుద్దేశించి మంత్రి ప్రశ్నించారు. పైగా మాపై బురదజల్లడం సమంజసం కాదన్నారు. విజయనగరం వైద్య కళాశాలకు రూ.500 కోట్లు నాబార్డు నిధుల్ని కూడా కేవలం రూ.103 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఆ జిల్లా ప్రజాప్రతినిధులు, మంత్రులకు అక్కడి వైద్య కళాశాల పురోగతి తెలుసుకోలేని స్థితిలో ఉన్నారా అని మంత్రి ప్రశ్నించారు. గతేడాది ప్రారంభించిన రాజమండ్రి వైద్య కళాశాల విషయంలో కూడా ఇదే జరిగిందని, రూ.475 కోట్లకు గాను కేవలం రూ.28 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. అరకొర సౌకర్యాలతో వైద్య కళాశాలల్ని ప్రారంభించడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందన్నారు. రెండో సంవత్సరానికొచ్చిన వైద్య విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి గదుల్లేవని, షెడ్లు వేసి పాఠాలు చెప్పాల్సిన దౌర్భాగ్యం నెలకొందన్నారు. మెడికల్ కాలేజీ అన్నా, వైద్య విద్య అన్నా గత ప్రభుత్వానికి తెలుసా అని మంత్రి ప్రశ్నించారు. హాస్టళ్లు, ల్యాబులు, బోధనా సిబ్బంది, పరికరాలు, మౌలిక సదుపాయాలు లేకుండా వైద్య కళాశాలల్ని ఎలా ప్రారంభించారో ఆశ్చర్యం కలుగుతోందన్నారు. పులివెందుల వైద్య కళాశాలలో 47.5 శాతం బోధనా సిబ్బంది లేరని, ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక 320 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తే పులివెందులకు వెళ్లేందుకు ఒక్కరు కూడా ముందుకు రాలేదన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయంకు చెందిన రూ.400 కోట్లను గత ప్రభుత్వం దారిమళ్లించిందన్నారు.

# మంచి పార్లమెంటేరియన్‌గా వ్యవహరిస్తున్న డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ :జనసేన

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** మంచి పార్లమెంటేరియన్‌గా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యవహరిస్తున్నారని జనసేన పార్టీ స్పష్టం చేసింది. పార్టీ పరంగా జనం మధ్యకు తీసుకుని వెళ్ళిన సిద్ధాంతాలను ఆచరిస్తూ, ప్రతిసమస్య పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారని వెల్లడించింది.ఆయన సభా వ్యవహరళిపై ప్రత్యేక సమాచార లేఖను ఈ రాత్రి విడుదల చేసింది.అసెంబ్లీ ఉభయ సభలో ఆయన అంశాలపై అధ్యయనంపవన్ అంటే ఓ వ్యక్తికాదు.. తుపానే అని ప్రధాని మోదీ అన్న మాటలు వాస్తవమే. చిన్న గాలితెమ్మెర వలే మొదలైన ఆయన రాజకీయ ప్రస్థానం ఏపీలో రాజకీయ ప్రభంజనమే సృష్టించింది. ఓ పెనుతుపానుగా మారి వైకాపా అరాచక ప్రభుత్వాన్ని కూల్చేసింది. రాజకీయ సునామీ అంటే ఏమిటో జగన్ సర్కారుకు తెలిసొచ్చేట్లు చేసిందనేది అందరికీ తెలిసిన విషయమే. తాజాగా బుధవారం జరిగిన అసెంబ్లీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ అద్భుతమైన ప్రసంగం చేశారు. కూటమి ప్రభుత్వం తెచ్చిన పరిపాలనా మార్పు, ముఖ్యమంత్రిగా చంద్రబాబు అనుభవజ్ఞత అవసరాన్ని గుర్తు చేస్తూ ఆయన మాట్లాడిన అంశాలు తీవ్ర సంచలనమై చర్చనీయాంశానికి దారితీశాయి. అసెంబ్లీలో వారు అనుసరించిన అణుకువ తీరుకు రాజకీయాలలో తల పండిన నేతలు సైతం అబ్బురంతో ముచ్చటపడ్డారు. సీఎం చంద్రబాబుకు మాట ఇస్తున్నానని.. మేం చేయాల్సిన పనులపై ఆదేశాలు ఇవ్వాలని పవన్ కళ్యాణ్ కోరడం విశేషం. సీఎం చంద్రబాబు విజన్‌కు తగ్గట్టు పనిచేస్తామని.. సీఎం కలలను నెరవేర్చడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఐదేళ్లే కాదు మరో పదేళ్లు చంద్రబాబు సీఎంగా ఉండాలని.. చంద్రబాబు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. అనుభవాలను పాఠాలుగా. సమర్థులైన నాయకుడు ఉంటే ఎలా ఉంటుందనేది చంద్రబాబును చూసి తెలుసుకోవచ్చని పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో చేసిన ప్రసంగంలో ప్రశంసించారు. విజయవాడ వరదల సమయంలో అధికార యంత్రాంగాన్నని దగ్గర ఉండి నడిపిన తీరు అభినందనీయమని ...తెలుగు వారు ప్రపంచ వ్యాప్తంగా ఉండటానికి చంద్రబాబు ముఖ్య కారణమని గుర్తు చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే బుడమేరుకు వరదలు వచ్చాయని .. ప్రతినెల ఒకటో తేదీన కూటమి ప్రభుత్వంలో వేతనాలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియలేదన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు, అప్పులు ఈ ప్రభుత్వానికి సవాల్ గా మారాయని అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసం పని చేశామని గుర్తుచేస్తూ... కూటమి ప్రభుత్వం తెచ్చిన ప్రత్యక్ష మార్పుపై జనసేనాని స్పష్టతనిచ్చారు.

# ఆర్‌ఆర్‌బి పరీక్షలకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 21,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల నుంచి రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు(ఆర్‌ఆర్‌బి) నిర్వహించే వ్రాత పరీక్షలకు హాజరు కాబోయే అభ్యర్థుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఆర్‌ఆర్‌బి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హుబ్లీ–కర్నూలు–హుబ్లీ ప్రత్యేక రైళ్లు : హుబ్లీ నుండి కర్నూలు వెళ్లే నెంబర్ 07315 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,25,26,27వ తేదీల్లో హుబ్లీ నుండి రాత్రి 8.15గంటలకు బయలుదేరి,గదగ్ 9–25/30,కొప్పల్ 10–28/30,హోస్పేట్ 11–05/15,తోరణగల్లు 11–45/50,బళ్లారి 01–40/45,గుంతకల్లు 02–50/55,డోన్ తెల్లవారుజామున 04–45/50,కర్నూలుకు మరుసటిరోజు ఉదయం 6గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కర్నూలు నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07316ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 25,26,27,28వ తేదీల్లో కర్నూలు నుంచి ఉదయం 7.30గంటలకు బయలుదేరి,డోన్ 09–00/05,గుంతకల్లు 10–45/55, బళ్లారి మధ్యాహ్నం 12–00/05,తోరణగళ్లు 12–35/40,హోస్పేట్ 01–10/20, కొప్పల్ 01–50/53, గదగ్ 02–48/52,హుబ్లీకు సాయంత్రం 04–15గంటలకు చేరుకుంటుంది. గుంటూరు–సికింద్రాబాద్–గుంటూర్ ప్రత్యేక రైళ్లు : గుంటూరు నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07101,ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,25,26,29వ తేదీల్లో గుంటూరు నుంచి ఉదయం 08–10గంటలకు బయలుదేరి సికింద్రాబాద్‌కు సాయంత్రం 04–15గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 07102ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్ నుంచి ఈ నెల 24,25,26,28,29వ తేదీల్లో సాయంత్రం 05–45గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి గుంటూరుకు తెల్లవారుజామున 02–00గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో మంగళగిరి,విజయవాడ,కొండపల్లి,మధిర,ఖమ్మం,డోర్నకల్, మహబూబాబాద్,కె సముద్రం,వరంగల్లు,ఖాజీపేట,జనగామ,

ఆలేరు,భువనగిరి,చర్లపల్లి, మౌలాలి స్టేషన్లలో నిలుస్తాయి. కరీంనగర్–కాచిగూడ–కరీంనగర్ ప్రత్యేక రైళ్లు : కరీంనగర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07103ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,25,26,28వ తేదీల్లో కరీంనగర్ నుంచి ఉదయం 06–00గంటలకు బయలుదేరి,కాచిగూడకు మధ్యాహ్నం 02–00గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కాచిగూడ నుంచి కరీంనగర్ వెళ్లే నెంబర్ 07104ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,25,26,28వ తేదీల్లో కాచిగూడ నుంచి మధ్యాహ్నం 03–00గంటలకు బయలుదేరి రాత్రి 11–15గంటలకు కరీంనగర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో గంగాధర,లింగంపేట్,జగిత్యాల, కోరట్ల,మెట్ పల్లి,మొర్టాడ్,ఆర్మూర్, నిజామాబాద్,కామారెడ్డి, అక్కన్నపేట,వడియారం,మనోహరబాద్, మెడ్చల్,బోలారం,మల్కాజ్‌గిరి, సితాఫల్ మండి స్టేషన్లలో నిలుస్తాయి. నాందేడ్–తిరుపతి–నాందేడ్ ప్రత్యేక రైళ్లు : నాందేడ్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07105ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 23న,నాందేడ్ నుంచి మధ్యాహ్నం 12–35గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 06–25గంటలకు తిరుపతి చేరుకుంటుంది.

# ఏడాదిలోగా హైకోర్టు బెంచి ఏర్పాటుకు ప్రభుత్వం కృషి

## - శాసనసభలో మంత్రి లోకేష్

**మంగళగిరి, నవంబర్ 21,ప్రభాతవార్త :** రాయలసీమ ప్రజల ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా యువగళం పాదయాత్రలో తాను మిషన్ రాయలసీమ పేరుతో డిక్లరేషన్ ప్రకటించానని, అందులో ప్రధానమైన హైకోర్టు బెంచిని కర్నూలులో ఏరా ్పటుచేయాలని ప్రభుత్వం నిర ్ణయించడం ఆనందంగా ఉందని రాష్ట్ర ఐటి ,విద్య శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. బెంచ్ ఏర్పాటుకు న్యాయ శాఖమంత్రి ఎన్ఎండి ఫరూక్ శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానం పై మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. రాయలసీమ ప్రజల చిరకాల కోరిక హైకోర్టు బెంచ్‌ని ఏడాదిలోగా ఏరా ్పటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.గత టిడిపి ప్రభుత్వాల హాయాంలోనే రాయలసీమ అభివృద్ధి జరిగింది.రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు, యూనివర్సిటీలు, పెట్టుబడులు టిడిపి హాయాంలోనే వచ్చాయి.తెలుగుగంగ నుంచి ఇతర సాగునీటి ప్రాజెక్టుల కోసం నాటి ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు నాయుడు వరకు పెద ్దఎత్తున నిధులు కేటాయించి పూర్తిచేశారు. 2014–19నడుమ చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాంతానికి పెద్దఎత్తున పెట్టుబడులు తెచ్చారు.అనంతపురానికి కియా మోటార్ ్స,అనుబంధం సంస్థలుతెచ్చి పెద్దఎత్తున ఉపాధి కల్పించారు.



సభలో మాట్లాడుతున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్

# దేవాలయాల దాడులపై కమిటీ వేయాలి

## ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), నవంబర్ 21ప్రభాతవార్త** గత వైసీపీ ప్రభుత్వంలో దేవాలయాలపై దాడులు చేసి విదా ్వంసాలు సృష్టించిన వారిని కఠినంగా శిక్షించాలని శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. గురువారం సభలో ఆయన గత ప్రభు త్వ హయాంలో జరిగిన అనేకమైన దాడులు, విద్వాంసాల్లో అతి ముఖ్యమైన దేవాలయాలపై దాడుల అంశాన్ని ప్రస్తావించారు. ఇప్పటివరకు శాసనసభలో అన్ని దాడుల కోసం విద్వాంసాల కోసం చర్చలు జరుగుతున్నాయని కాని మన సనాతన ధర్మంలో మన హైందవ సాంప్రదాయాన్ని పాటిస్తున్న మన హిందువు దేవాలయాలైన సుమారు 250దేవాలయాలపై గత వైసీపీ ప్రభుత్వంలో దాడులు జరగడం బాధాకరమన్నారు. అందులో ప్రత్యేకమైన రామతీర్థాలు శ్రీరాముని విగ్రహం శిరస్సును తుంచివేయడం అలాగే దుర్గాదేవి దేవాలయంలో రథంపై ఉన్న మూడు సింహాలను మాయం చేయడంతో పాటు పిఠాపురం, అంతర్వేధి, కాకినాడ దేవాలయాల్లో దాడులు, విద్వాం సాలకు పాల్పడటం ఎంతో బాధను కలిగిం చిందన్నారు. దేవాలయాలపై దాడులు ఎవరు చేసారూ... ఎవరు చేయించారూ... దీని వెనుక ఎవరున్నారనే కోణంలో చూస్తే దీని వెనుక పెద్ద మాఫీయా ఉందనే భావన కలుగుతోందని ఆయన పెర్కొన్నారు. మన సనాతన ధర్మమైన హిందూ సాంప్రదాయన్ని దెబ్బతీయాలని, అవమానించాలనే ఉద్దేశ్యంతో చేసిన కుట్రగా భావించి మన సభలో ఈ అంశంపై ప్రత్యేకమైన చర్చ జరిపి దీనిపై ఒక కమిటీ వేసి సిఐడీ, సీబీఐకి అప్పగించి హిందూ సాంప్రదాయాన్ని దెబ్బతీసేలా కుట్రపన్ని విద్వాంసాలు సృష్టించి దేవాలయాలపై దాడులు చేసిన వారిని కఠినంగా

# సీమ మీదుగా తిరిగే ప్యాసింజర్ రైళ్లకు కొత్త నంబర్‌ల కేటాయింపు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 21,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా తిరిగే ప్రత్యేక ప్యాసింజర్ రైలు సర్వీసులకు ప్రస్తుతం అమలులో ఉన్న రైలు నెంబర్‌లను మార్పులు(సవరిస్తు) చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. వచ్చే ఏడాది 2025 జనవరి 1నుంచి ఈ కొత్త నెంబర్లతో రైల్వే శాఖ రైలు సర్వీసులను నడపనుంది. సీమలో తిరిగే రైళ్లకు కేటాయించిన కొత్త నెంబర్ల వివరాలు ఇలా వున్నాయి. నంద్యాల–రేణిగుంట–నంద్యాల మధ్య తిరిగే ప్యాసింజర్ రైలు కొత్త నెంబర్ 77211/12,గుంతకల్లు–డోన్–కర్నూలు–గుంతకల్లు 77203/04,డోన్–గుత్తి–డోన్ 77205/06, డోన్–కర్నూలు 77207,నంద్యాల– కర్నూలు–నంద్యాల 77210/09, గుంతకల్లు– హిందూపురం– గుంతకల్లు 77213/14, గుంత కల్లు–రాయచూర్–గుంతకల్లు 77201/02,తిరుపతి–, హుబ్లీ–తిరుపతి 57401/02, తిరుపతి–కదిరి–దేవరపల్లి–తిరుపతి 57402/03,గుంతకల్లు–తిరుపతి–గుంతకల్లు 57404/03,బోధన్–కాచిగూడ–గుంతకల్లు 57414/12, గుంతకల్లు–కాచిగూడ–బోధన్ 57411,గుంతకల్లు–చిక్ జాజుర్–గుంతకల్లు మధ్య తిరిగే ప్రతే ్యక ప్యాసింజర్ రైలు సర్వీసులకు 57415/16 నెంబర్లను కేటాయిం చినట్లు తెలిపారు.

# గ్యాస్ లీక్: అగ్నికి ఆహుతైన 15 లక్షల ఆస్తి

**విడవలూరు,(నెల్లూరు) నవంబర్ 21, ప్రభాతవార్త** మండల ఊటుకూరు పెద్దపాలెం గ్రామంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో బంగారం, నగదు, దస్తావేది పత్రాలు, గృహ పరకరణాలు అగ్నికి ఆహుతై సుమారు 15 లక్షలు ఆస్తి నష్టం కలిగిందని బాధితులు పాపం గారి నాగరాజు, సుజాతమ్మలు తెలిపారు. కూలి పనులు చేస్తూ రూపాయికి రూపాయి కూడా పెట్టి ఇల్లు నిర్మాణం పనులు చేసుకుంటున్నాం ఈ క్రమంలో ప్రక్కనే రేకులతో ఇల్లు ఏర్పరచుకున్నాం బుధవారం రాత్రి బంధుమిత్రుల ఇంటికి వెళ్ళగా ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ లీక్ అయి శబ్దం వచ్చి మంటలు చెలరేగి పోయాయి. స్థానికుల సహకారంతో అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేసి మంటలను అదుపు చేశారు. అప్పటికే నూతన ఇంటి నిర్మాణం స్లాబ్ కొరకు దాచుకున్న డబ్బు బూడిదైపోయి , బంగారం కరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదృష్టవశాత్తు ఎవరికి ప్రాణ నష్టం జరగలేదు కట్టుబట్టలతో వీధిన పడ్డ బాధితుల కుటుంబాన్ని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆదుకోవాలని కోరుతున్నారు. టిడిపి యువ నాయకులు మీనంగారి బాబు, సర్పంచ్ మేకల ప్రసన్న,ఎంపీటీసీ అక్కయ్య గారి బుజ్జమ్మ, పరామర్శించారు.

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ పై ప్రభుత్వ తీరులో స్పష్టత లేదు

## - శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి



**సచివాలయం, నవంబర్ 21,ప్రభాతవార్త :** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై ప్రభుత్వం చెబుతున్న సమాధానంపై స్పష్టత లేదని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు.ప్రైవేటీకరణ లేదంటూనే కూటమి ప్రభుత్వం అడుగులు మాత్రం అటువైపే పడుతున్నాయి.విశాకస్టీల్ ప్లాంట్ కార్మికుల జీతాలు కూడా నిలిపివేశారు. గతంలో 4,000మంది ఉద్యోగులను తొలగించాలని చూస్తే వారు తిరగబడడంతో వారి నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు.500మందిని డిప్యూ టేషన్‌పై పంపాలని చూస్తున్నారు. కొంతమందని విఆర్‌కు వెళ్ళాలని ప్రతిపాదన చేశారు.కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కూటమి ప్రభుత్వ ఎంపిలపై ఆధారపడి ఉంది.కాబట్టి కేంద్రానికి చంద్రబాబు,పవన్ కళ్యాణ్ డెడ్‌లైన్ పెడితే ఈ విషయంలో ఖచ్చితంగా వెనక్కి తగ్గుతుంది.సీ ్టల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో వెనక్కి తగ్గకపోతే మద్దతు ఉపసంహరించు కుంటామని చంద్రబాబు, పవన్ చెప్పాలి. రాష్ట్రానికి వస్తున్న ప్రధాని మోడీ ఈ విషయంపై అనౌన్స్‌మెంట్ చేయాలి.

# వరుణుడి కరుణ కోసం ఎదురు చూస్తున్న రైతులు



**శ్రీకాళహస్తి,నవంబర్ 21 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి సత్యవేడు నియోజకవర్గాలు ఈ నెల 23 నుంచి తుఫాను ప్రకటనతో రైతుల్లో ఆశ చిగురిస్తుంది.గురువారం వెలువడిన ప్రకటనలో ఈ నెల 23 నుంచి ఐదురోజుల పాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. సాధారణంగా నవంబర్ మాసం చివరిలో ఈశాన్య రుతుపవనాల వల్ల వర్షాలు కురవటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో రైతులు వరుణుని కరుణ కోసం ఎదురు చూస్తున్నారు.ప్రస్తుతం ప్రకటించిన అల్పపీడనం తుఫానుకు సంబంధించి వాతావరణ శాఖ ముందు నుంచి అప్రమత్తం చేస్తుండటంతో అధికారులు పరుగులు తీసి చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల మొదటి వారమే బంగాళా ఖాతంలో ఏర్పడ్డ తుఫాను సమృద్ధిగా వర్షం కురుస్తుందని భావించిన రైతులకు నిరాశ మిగిల్చింది. ఈ ఏడాది నవంబర్ మాసంలో వర్షాలు అంతంత మాత్రంగా ఉంది. సాధారణ సగటు వర్షపాతం కూడా నమోదు కాలేదు.అక్టోబర్ నెల సాధారణ సగటు వర్షపాతం 232 మి.మీలు కాగా 310 మి.మీలు నమోదై రైతుల్లో వ్యవసాయంపై ఆశలు రేపింది. .నవంబర్ సాధారణ సగటు వర్షపాత 332 మి.మిలు వర్షం కురవాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు సగంకూడా నమోదు కాలేదు.నెలలో మూడు భాగాలు పూర్తి అయ్యింది. అయితే సాధారణంగా ఇక్కడ నవంబర్ వర్షపాతం చివరి మూడు రోజుల్లో కురుస్తుంది. ప్రస్తుతం బంగాళా ఖాతంలో అల్పపీడనంతో వర్షాలని ప్రకటించారు.ఈ అల్పపీడనం అయినా కాపాడుతుందో లేదో అని రైతులు ఎదురు చూస్తున్నారు. శ్రీకాళహస్తి సత్యవేడు నియోజకవర్గాలో అక్టోబర్ నెలలో కురిసిన వర్షాలతోఎటు చూసినా రోడ్లు ధ్వంసమయ్యాయి. శ్రీకాళహస్తిలోని ఏర్పేడు, శ్రీకాళహస్తి రూరల్, తొట్టంబేడు, సత్యవేడు నియోజకవర్గంలోని కెవిబిపురం మండలం, బుచ్చినాయుడుకండ్రిగ, వరదయ్యాపాళెం, సత్యవేడు మండలాల్లో ఎటు చూసినా ధ్వంసమైన రోడ్లుతో వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. అక్టోబర్ మాసంలో వర్షంతో కొందరు నార్లు పోసుకున్నారు. మరి కొందరు నాట్లు వేస్తున్నారు. ఈ నెల అడపా దడపా వర్షాలు కురుస్తున్నాయి.కానీ సాధారణ సగటు వర్షపాతం కూడా నమోదు అవుతుందో లేదో అని ఆందోళన చెందుతున్నారు. దాంతో వ్యవసాయ పనులు స్థంభించాయి. నార్లు పోసుకున్న రైతులు నాట్లుకు అవకాశం లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక నాట్లుకు సిద్ధం చేసుకున్న పైరు ముదిగిపోతున్నాయి. నాట్లకు వర్షం అడ్డంకిగా మారింది.

# క్షేత్ర పాలకునికి షోడశాభిషేకాలు : బాబాకు విశేష పూజలు



**శ్రీకాళహస్తి,నవంబర్ 21 ప్రభాతవార్త** దివ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో వెలసిన దేవుళ్ళకు భక్తులు మొక్కులు తీర్చుకుంటూ భక్తి పారవశ్యంతో పులకిస్తున్నారు.ఈ నేపథ్యంలో గురుదక్షిణా మూర్తికి షోడషాభిషేకాలు,పట్టణంలోని రెండు చోట్ల వెలసిన షిరిడి సాయి బాబా ఆలయాల్లో బాబాకు విశేష పూజలు,పారాయణం చేస్తూ భక్తితో మొక్కుకున్నారు.ఈ నేపథ్యంలో కర్నాలవీధిలోనూ, మద్రాసు రోడ్డులో వెలసిన షిరిడి బాబా ఆలయాల్లో భక్తులు కిక్కిరిసిపోయారు.ఇక్కడ అనాధలకు వితరణలు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు.కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది. ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా . ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురు సంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు.ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు. అంతేకాక గురు వారం షోడషా భిషేకాలు నిర్వహించారు. ఉ నుంచి గురు దక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో దీక్షా గురుకుల్ నిరంజన్ గురుకుల్ గురు దక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వ హిం చారు. అనం తరం పాలు, ు ం ం ు, పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణా భారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేద పండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.

# హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేసిన రాంగోపాల్‌వర్మ

## - తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించే అవకాశం ఉందని పిటిషన్‌లో పేర్కొన్న ఆర్జీవి

**ఒంగోలు, ప్రభాతవార్త :** దర్శకుడు రాంగోపాల్‌వర్మకు మాజీ సీఎం జగన్ మద్దతు పలికారు. ఇటీవల రాంగోపాల్‌వర్మకు పోలీసులు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో జగన్ ఘాటుగా స్పందించారు. జగన్ స్పందించిన కొద్ది క్షణాలకే రాంగోపాల్‌వర్మకు పోలీసులు దిమ్మ తిరిగే షాకిచ్చారు. దర్శకుడు రాంగోపాల్‌వర్మ వైసీపీ ప్రభుత్వ హయాంలో సోషల్ మీడియా వేదికగా ప్రస్తుత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌లపై పోస్టులు పెట్టారన్నది ఆరోపణ. అలాగే వ్యూహం సినిమా సమయంలో మార్ఫింగ్ ఫొటోలతో సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారింది. వైసీపీ ఘోర ఓటమిని చవిచూసింది. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం సోషల్ మీడియా యాక్టివ్‌లపై కన్నెర్ర చేసిన విషయం తెలిసింది. ప్రధానంగా సోషల్ మీడియా వేదికగా మహిళలను వ్యక్తిగతంగా వేదించిన ఏ ఒక్కరిని వదిలి పెట్టకుండా పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వివాదస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ పేరు కూడా తెరపైకి వచ్చింది. గత ప్రభుత్వ హయాంలో పలు మార్లు వివాదస్పద రీతిలో పోస్టులు పోస్టు చేశారన్నది అభియోగం. అయితే ఈ క్రమంలో రాంగోపాల్ వర్మ గతంలో చేసిన పలు పోస్టులపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు కూడా అందింది. ఈ ఫిర్యాదుతో పోలీసులు హైదరాబాద్ వచ్చి నోటీసులు ఇచ్చి విచారణకు హాజరు కావాలని కోరారు. రాంగోపాల్ వర్మ మాత్రం తనకున్న వ్యక్తిగత పనుల నిమిత్తం నాలుగు రోజులు గడువు కోరుతూ ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్‌బాబుకు వాట్సప్ ద్వారా విన్నవించారు. అయితే తాజాగా సీఐ శ్రీకాంత్‌బాబు కూడా ఈ నెల 25న పోలీసుల ముందు విచారణకు హాజరు కావాలని మరో మారు ఆర్జీవికి వాట్సప్ నెంబరుకు నోటీసులు పంపించారు. ఇలా రాంగోపాల్ వర్మ వర్సెస్ పోలీసులకు నోటీసుల పర్వం సాగుతున్న క్రమంలో మాజీ సీఎం జగన్ స్పందించారు. గురువారం నాడు ముందస్తు బెయిల్‌కు రాంగోపాల్ వర్మ పిటిషన్ దాఖలు చేశారు. తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించే అవకాశం ఉందని పిటిషన్‌లో ఆయన పేర్కొన్నట్లు సమాచారం. దర్శకుడు రాంగోపాల్ వర్మ సినిమా తీయడమే తప్పు అన్నట్లుగా కేసులు నమోదు చేస్తున్నారు. వర్మ చేసిన సినిమాకు సెన్సార్ బోర్డు అప్పుల్లో ఉందన్న విషయాన్ని గమనించాలని జగన్ కోరారు. రాంగోపాల్‌వర్మను అక్రమంగా అరెస్టు చేయాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, మీకు అనుకూలంగా సినిమాలు తీస్తే మంచిదని ఒకే అని ప్రశ్నించారు. ఈ కామెంట్‌తో రాంగోపాల్ వర్మకు జగన్ మద్దతు తెలిపినట్లే నని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

మొత్తం మీద ఈనెల 25న విచారణకు హాజరు కావాలన్న పోలీసుల నోటీసులకు రాంగోపాల్ వర్మ ఎటువంటి సమాధానం ఇస్తారో వేచిచూడాల్సిందే. విచారణకు డుమ్మా కొడితే ప్రకాశం ఎస్పీ ఏఆర్ దామోదర్ ఏ చర్యలు తీసుకుంటారన్నది కూడా ప్రశ్నార్థకంగా మారింది. అయితే గురువారం నాడు కోర్టులో ముందస్తు బెయిల్ కోసం తనపై థర్డ్ డిగ్రీ ఉపయోగిస్తారని బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేశారన్నది సమాచారం.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 22 - నవంబర్ - 2024


# శరణు ఘోషలతో మారుమోగుతున్న పల్లెలు..వాడవాడలా అయ్యప్ప పూజలు,భజనలు



**కోనసీమ బ్యూరో , నవంబర్ 21 ( ప్రభాతవార్త ) :**

అయ్యప్ప స్వామి మండల దీక్షలు చివరి దశకు చేరుతుండడంతో పల్లెలు శరణు ఘోషలతో మారుమోగుతున్నాయి. గ్రామ గ్రామాన అయ్యప్ప స్వామి భజనలు, పడిపూజలు జోరు అందుకున్నాయి. అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టడంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం ముందుంటుంది. అందులోనూ లంక గ్రామాలైన చెముడులంక, మడికి,చొప్పెల్ల, బడుగువానిలంక, మూలస్థానగ్రహారం గ్రామంలో వందలాది మంది అయ్యప్ప స్వామి దీక్షలు చేపడుతుంటారు. ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకున్న ఈ మండల దీక్షలు వారం పది రోజుల్లో ముగుస్తున్నందున శబరిమల యాత్రకు ఓపక్క ప్రయాణ ఏర్పాట్లు చేసుకుంటూనే మరోపక్క అయ్యప్ప స్వామి వారి పడి పూజలు భజనలు వాడ వాడలా నిర్వహిస్తున్నారు. నాలుగు లైన్ల జాతీయ చెంతన ఉన్న చెముడులంక గారపాటి శివన్నారాయణ గురుస్వామి పీఠంలో ఈ అయ్యప్ప స్వామి పడిపూజ కన్నుల పండువగా జరిగింది. చొప్పెల్ల శివాలయ అర్చకులు రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో పడి పూజ నిర్వహించారు. స్వామి వారికి పంచామృతాలు,పలు రకాల పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు చేసారు.ఆ పడి పూజను తిలకించేందుకు లంక గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.సుమారు అయిదు వందల మంది అయ్యప్ప స్వాములు, భక్తులకు అల్పాహారాన్ని రాజమహేంద్రవరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చింతా సంపత్ కుమార్ ఏర్పాటు చేశారు.

# అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

**- వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బాబురావు**
**- ఎరువులు,పురుగు మందులు,విత్తనాల షాపులలో తనిఖీలు**



**పెద్దాపురం , నవంబర్ 21 ( ప్రభాతవార్త ) :**

జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు జిల్లా పెద్దాపురం పట్టణంలో ఎరువులు పురుగు మందులు విత్తనాలు షాపులను వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బాబురావు గురువారం తనిఖీ నిర్వహించారు. పెద్దాపురం అర్బన్ లో ఉన్న డి.వి. సూర్యనారాయణ అండ్ సన్స్ మరియు తాళ్లూరి సూర్య నారాయణ సన్స్ ఎరువులు, పురుగుమందుల మరియు విత్తనాలు షాప్ లలో తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భ ంగా ఏడి మాట్లాడుతూ పురుగులు ఎరుగు మందుల షాపుల నిర్వహకులు అప్రమత్తంగా నడపా లని ,ఫార్మ ఇంక్లూషన్ లేకుండా ఎరువులు, పి.సి. ఇంక్లూషన్ లేకుండా పురుగుమందులు విక్రయించినచ౯రాదని, మరియు పామ్ ఎన్ లో స్టాక్ రిజిస్టరు, ఫామ్ యంలో బిల్లు రైతులకు తప్పనిసరిగా ఇవ్వాలని, ఎం.ఆర్ .పి.కన్నా అధిక ధరలకు ఎరువులు గాని పురుగు మందులు కానీ అమ్మితే కఠినమైన చర్యలు తీసుకు ంటారని, లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగు తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీ.కే.వీ లక్ష్మీ, పి.ఎ.టు ఏ.డి.ఏ. కాకినాడ మరియు మండల అధికారి పెద్దా పురం కె.సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మనసుకు సాంత్వన చేకూర్చే దివ్య మంత్రం ధ్యానం : బికె మంజునాథ్

**- రావులపాలెం బ్రహ్మ కుమారీస్ ఆశ్రమంలో ఆత్మిక స్నేహ మిలన్**

**రావులపాలెం , నవంబర్ 21 ( ప్రభాతవార్త ) :**

ఎన్నో ఆలోచనలతో సతమతమయ్యే మనసుకు ఒత్తిడిని దూరం చేసి సాంత్వన చేకూర్చే దివ్య మంత్రం ధ్యానం ఒక్కటే అని ప్రముఖ ఆధ్యాత్మిక సాధకులు బికే మంజునాథ్ అన్నారు. పవిత్ర కార్తీక మాసం సందర్భంగా రావులపాలెం బ్రహ్మ కుమారీస్ ఆశ్రమంలో గురువారం ఆత్మిక స్నేహ మిలన్ కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమం ఇన్చార్జి బికే భవానీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక మీడియా ప్రతినిధులకు చిరు సత్కారం చేసారు. ఈ కార్యక్రమంలో మంజునాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని సంస్థ సభ్యులకు ధ్యానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, ధ్యానం విశిష్టతను వివరించారు. ప్రతి ఒక్కరూ తమలోని చెడు ఆలోచనలను పారద్రోలి మంచి వైపు నడవాలని దానికి ధ్యానం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. సమాజంలో మీడియా పాత్ర కీలకమైనదని చెడు జరుగుతుంటే మీడియా ఆ చెడునే చూపించాల్సి వస్తుందని, సమాజంలో మంచి జరిగితే మీడియా కూడా మంచినే చూపిస్తుందని మంచిగా మారాల్సింది మనం, సమాజమే అన్నారు. మనసు నుంచి అహంకారం



తొలగిస్తే ఆత్మానందం కలుగుతుందన్నారు. మనకు మనం మారడం ద్వారా సమాజాన్ని మంచిగా మార్చాలని సూచించారు. ఉదయం నిద్ర లేవగానే 20 నిమిషాలు, ప్రతి గంటకు ఒక నిమిషం, రాత్రి నిద్రపోయే ముందు 10 నిమిషాలు ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. కలియుగం నుంచి సత్య యుగం వైపు నడవడానికి ప్రతి ఒక్కరూ మంచిని అలవర్చుకోవాలన్నారు. ఇదే లక్ష్యంతో 88 ఏళ్ళ క్రితం బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం ఆవిర్భవించిందని, నేడు 140 దేశాల్లో 20 లక్షల మంది సభ్యులు ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు కర్రి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ఉన్నా..కార్యకర్తలకు అండగా

**గోపాలపురం , నవంబర్ 21 ( ప్రభాతవార్త ) :**

అసెంబ్లీ సమావేశాల్లో బిజీగా ఉ న్నప్పటికీ ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు చూపిన చొరవకు కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గోపాలపురం నియోజ కవర్గంలోని యాదవోలుకు చెందిన పదిలం మురళీకృష్ణ అనే తెదేపా కార్యకర్తకు ప్రమాదంలో కాలు విరగడంతో అత్యవసరంగా ఆపరేషన్ చెయ్యాల్సి ఉందని వైద్యులు చెప్పారు. దింతో అతనికి సహాయం అందించే నిమిత్తం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు కేవలం రెండ్రోజుల్లోనే సిఎంఆర్ఎఫ్ నుంచి రూ.1,16 ,000 మంజూరు చేయించి ఎల్ఓసీ చెక్కును అసెంబ్లీ సమావేశాల వద్దే బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే గురువారం అందజేశారు. అదేవిధంగా



కాన్సర్ తో బాధపడుతున్న త్యాజంపూడికి చెందిన టపా నాగేశ్వరరావుకి రూ.3 లక్షల ఎల్ఓసీను అందజేశారు. దీనిపై బాధితులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. బాధిత బంధువులతో కలిసి ఎమ్మెల్యే వద్దకు వెల్లిన వారిలో నుదునుమాటి శ్రీను, ఎర్రగొల్ల అంజిబాబు, మధు, కోడూరి వెంకటరత్నం, శ్రీనివాస్, భూపతిరావు, వెంకటరత్నం, ఆదిరెడ్డి రాంబాబు తదితరులు ఉన్నారు.

# చిన్నారి గురుస్వామికి ఘనసత్కారం



**కాకినాడ రూరల్ , నవంబర్ 21 ( ప్రభాతవార్త ) :**

కాకినాడ రాజారపు వెంకటరమణయ్య (చిన్నారి) గురుస్వామి దంపతులకు కాకినాడ భానుగుడి అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణం లో వారి శిష్య బృందం దుస్సాలువాతో పూలమా లను వేసి ఘనంగా సత్కరించారు.ప్రతి సంవత్స రం ఎంతో మంది స్వాములకు తన సొంత నిధులతో బోజన సదుపాయం కల్పించి నలభై రోజులు అత్యంత భక్తిశ్రద్ధలతో శబరిగిరి అయ్య ప్ప స్వామి పీఠాన్ని ఏర్పాటు చేసి ఉదయం, రాత్రి శ్రీ గణపతి, షణ్ముఖ, లక్మి,అయ్యప్ప అష్టోత్తర శతనామావళి పూజలు చేయడం చిన్నారి గురుస్వామి కే దక్కుతుంది. ఉదయం ఏడు గంటలకు పూజ్య గురువులు వేలు గురు స్వామి వారిచే చిన్నారి శిష్య బృందానికి ఇరు ముడులు కట్టి ఆశీస్సులు అందజేశారు. స్వామి యే శరణమయ్యప్ప అంటూ ఆ ప్రాంత మంతా అయ్యప్ప శరణాలతో మారు మ్రోగింది. ఈ సత్కారంలోనాని,కుమార్, సూరి బాబు, మోహన్, వెంకటేష్, శ్రీనివాసారెడ్డి, బలరామా ముర్తి , ప్రభాకర్ ,సూర్యా,చిన్ని, శ్రీను,శ్రీధర్, లక్ష్మణ్, రాజాపంతుల స్వామి , సత్యనారాయణ, తలా టం వీరబాబు, శ్రీమన్నారాయణ వారి శిష్య బృందం పాల్గొన్నారు.

# సైబల్ నేరగాళ్ల వలలో పడొద్దు : సిఐ భీమరాజు

**అంబాజీపేట , నవంబర్ 21 ( ప్రభాతవార్త ) :**

ఆధునిక ప్రపంచంలో అరచేతిలో ఇమిడిపోయే సాధనాల వినియోగం వలన సైబర్ నేరగాళ్లు అర సెకనులో ప్రజలను మోసం చేస్తున్నారని, వారి వలలో పడకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని పి.గన్నవరం సీఐ ఆర్.భీమరాజు అన్నారు. మండలంలోని ఇరుసుమండ సెయింట్ జోషఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సైబర్ నేరాల నివారణ, చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని మహిళా సంరక్ష ఆధ్వర్యం లో ఎస్సై కె. చిరంజీవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ భీమరాజు మాట్లాడుతూ సోషల్ మీడియా వినియోగం అవసరం మేరకే ఉపయోగిం చుకోవాలనీ, అపరిచిత వ్యక్తులు పంపించే లింకులను, మెసేజ్లను ఓపెన్ చేస్తే వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్లు తస్కరించి ఫోటోలను మార్ఫింగ్ చేసి



బెదిరిస్తున్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై ఎస్సై మాట్లాడారు.ఆపదలో చిక్కుకున్నప్పుడు డయల్ 112కు సమాచారాన్ని అందిస్తే పది నిమషాల వ్యవధిలో పోలీ సులు సహాయ సహకారాలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్స్, స్కూల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# నిడదవోలులో వరల్డ్ టెలివిజన్ వేడుకలు

**నిడదవోలు , నవంబర్ 21 ( ప్రభాతవార్త ) :**

వరల్డ్ టెలివిజన్ డే వేడుకలు గురువారం నిడదవోలు గౌతమి ఎలక్ట్రికల్ & లో ఎలక్ట్రానిక్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. నవంబర్ 21 వరల్డ్ టెలివిజన్ డే సందర్భంగా ఐ.యఫ్.టి.యు యూనియన్ ఆధ్వర్యంలో నిడదవోలు అమ్మ వృద్ధాశ్రమం లో దుప్పట్లు, పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఐ.యఫ్.టి.యు జిల్లా కమిటీ సభ్యులు పామర్తి సత్య నారాయణ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా టెలివిజన్ వచ్చిన తర్వాత ప్రజలు వినోదాన్ని, వార్తల ను త్వరితగతిన చూడగలిగారనీ, కోట్లాదిమంది టెలి విజన్ రిపేరు వృత్తిని ఎంచుకుని ఉపాధి పొందు తున్నారన్నారు. అయితే ఇటీవల యూస్ అండ్ త్రో టెలివిజన్ లు వచ్చిన నేపథ్యంలో టెక్నీషియన్ లు ఉ పాధి కోల్పోతు న్నారన్నారు. ప్రభుత్వం ఆదుకొని ప్రభుత్వ షాపింగ్ కాంప్లెక్స్ లలో తక్కువ అద్దెల తో దుకాణాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు.తమను అసంఘటిత కార్మికులు గా గుర్తించి సంక్షేమ ఆర్థిక ప్రయోజనాల తో కూడిన పథకాలను అమలు చెయ్యా లన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మల్లిడి వెంకట రామిరెడ్డి, మహమ్మద్ అలీ, కోదాటి శ్రీనివాస్, వెలిగట్ల శ్రీనివాస్, యూస్.కె. వలి, కిల్లాని గోపాల్, పుల్లారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన : డిఎస్.పి శ్రీహరి రాజు



**గండేపల్లి , నవంబర్ 21 ( ప్రభాతవార్త ) :**

ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా ఎస్.పి. విక్రాంత్ పాటిల్ ఆదేశానుసారం పెద్దాపురం డి.ఎస్.పి. డి.శ్రీహరిరాజు, జగ్గం పేట సి.ఐ. వై.ఆర్.కె. శ్రీనివాసరావు, గండేపల్లి ఎస్.ఐ. యు.వి. శివనాగ బాబు సైబర్ నేరాలపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహనా సదస్సు కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జరిగే వివిధ సైబర్ నేరాలకు సంబంధించిన వీడియోలను విద్యార్థినీ, విద్యార్థులకు చూపిస్తూ అవగాహన కలుగజేసారు.సైబర్ నేరాలలో చిక్కుకునే వారందరూ కూడా ఎక్కువగా విద్యావంతులు, విద్యార్థులు ఉంటున్నా రని వివరిస్తూ, వాటిని ఏవిధంగా ఎదుర్కోవాలో తెలిపారు.ఈ కార్యక్రమం లో డైరక్టర్ మేనేజ్మెంట్ ఎం. వి. హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎమ్. సతీష్, డైరక్టర్-అకడమిక్స్ డాక్టర్ కె.సత్య నారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నరేష్, డీన్-ఆర్. డి. డాక్టర్ పి. మాచిరాజు, డీన్-కెరీర్ డెవలప్మెంట్ సెల్ డాక్టర్ ఎం. రాధికామణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జా మినేషన్స్ డాక్టర్ వై. జయబాబు, వివిధ విభాగాధిపతులు, యాంటి ర్యాగింగ్ కమిటి మెంబర్లు, సీనియర్ అధ్యాపకులు, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదిత్యలో ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**గండేపల్లి , నవంబర్ 21 ( ప్రభాతవార్త ) :**

ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఫార్మసి,ఆదిత్య డిగ్రీ కళాశాల ఫోరెన్సిక్ గ్రంథాలయ విభాగం, ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు .ఈ వారోత్సవాల లో భాగంగా పుస్తక ప్రదర్శన క్విజ్ పోటీలు, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించారు. వివిధ పోటీల లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధమ ద్వితీయ,తృతీయ బహుమతులను ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రవిశంకర్, ఆదిత్య ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సతీష్ కుమార్, ఫోరెన్సిక్ కళాశాల ప్రిన్సి పాల్ చవాన్,బిజినెస్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ భార్గవి, గ్రంథాలయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత దంత వైద్య శిబిరం



**కె గంగవరం , నవంబర్ 21 ( ప్రభాతవార్త ) :**

ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా వసలరేవు గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ద్రాక్షారామం భీమే శ్వర దంత వైద్యశాల ఆధ్వర్యంలో డాక్టర్ క్రాంతి కుమార్ మత్స్యకారులకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం శిబిరంలో ఉచితంగా మందు లు, టూత్ పేస్టులు పంపిణీచేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# డా.సాంబశివరావుకు ఇంటర్నేషనల్ యూత్ ఐకాన్ అవార్డు

**అమలాపురం , నవంబర్ 21 ( ప్రభాతవార్త ) :**

ఎస్ఎస్ఆర్ఎల్టిఎల్ ట్రైనింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో చిక్కం సాంబశివరావు కి ఇంటర్నేషనల్ యూత్ ఐకాన్ అవార్డు లభించింది.న్యూఢిల్లీలో ప్రధానమంత్రి సంగ్రహాలయాలో వరల్డ్ కల్చరల్ అండ్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ కమిషన్ నిర్వహించిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో అమలాపురం కు చెందిన సాంబశివరావు ఈ అవార్డుకు ఎంపిక అయ్యారు.సుదూర ప్రాంతాల వారికి ఆన్లైన్ ద్వారా అందించే అవకాశం ఉన్నందువల్ల ఈ అవార్డును సాంబశివరావు ఆన్లైన్ ద్వారా డబ్ల్యూ సిఇపిసి ప్రతినిధులు అందించారు.ఈ అవార్డుకు ఎంపిక చేయడానికి పరిగణలోకి తీసుకున్న అంశాల లో ముఖ్యంగా వ్యాపార సంస్థల స్థాపన, నిర్వహణ లతో పాటు అత్యధికంగా సామాజిక సేవలను అందిం చడం అని వాటిలో విశిష్ట స్థానంలో నిలిచాయి.ఎఫ్ఎకో ఎన్విరాన్మెంట్ ఫ్రెండ్లీ ఎనర్జీ కన్వర్జింగ్ హెూమ్స్ అండ్ ఆర్గనైజేషన్స్ కార్యక్రమ రూప కల్పన,ప్లాంట్ ప్రొటెక్ట్ ప్రిజర్వు కార్యక్రమ నిర్వహణ అని వరల్డ్ కల్చరల్ అండ్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ కమీషన్ ప్రశంసించింది. ఈ అవార్డును అందుకున్న



సందర్భంగా అమలాపురం పట్టణ ప్రముఖులు సాంబశివరావుకు అభినందనలు తెలియజేశారు.

# నియోజవర్గంలో అభివృద్ధి పై సిఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే నెహ్రూ భేటీ



**జగ్గంపేట / గండేపల్లి , నవంబర్ 21 ( ప్రభాతవార్త ) :**

అమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు,ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జగ్గంపేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలను తెలిపేందుకు భేటీ అయ్యారు.నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు రోడ్లు డ్రైన్లు నిర్మించుకునేందుకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి ని ఎమ్మెల్యే కోరారు.సిఎం చంద్రబాబు సభ్యత్వ నమోదు, ఎమ్మెల్సీ ఓట్లు నమోదు పై దృష్టి పెట్టి నియోజవర్గంలో అధిక శాతం సభ్యత్వాలు ఎమ్మెల్సీ ఓట్లు నమోదు చేయించాలని ఎమ్మెల్యే నెహ్రూకు సూచించారు.

# కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని తనిఖీ చేసిన యూనిసెఫ్ బృందం

**శంఖవరం , నవంబర్ 21 ( ప్రభాతవార్త ) :**

మండల కేంద్రమైన శంఖవరంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ను యూనిసెఫ్ హెల్త్ న్యూట్రిషన్ ఆడోలసెంట్ డైటరీ బిహేవియర్ కన్సల్టెంట్ జి.నరసింగరావు నేతృత్వంలో స్వరాజ్య అభ్యుదయ సేవా సమితి (ఎస్ఎఎస్ఎస్ - సామర్లకోట) సమన్వయకర్తలు వి.పూజ, కె.అనిల్ కుమార్ బృందం గురువారం తనిఖీ చేపట్టింది బృందం ఆహారం పదార్థాల స్టోర్ రూం, వంటి గది, భోజనశాల, పాఠశాల, మరుగుదొడ్లు, స్నానపు, వసతి గదులు, తాగునీటి సౌకర్యం, వ్యక్తిగత, సామూహిక పరిశుభ్రత, కల్పిస్తున్న భద్రత, పరిసరాల సంపూర్ణ పారిశుధ్యం, వాతావరణం తదితర విషయాలు అన్నింటినీ స్వయంగా



పరిశీలించింది. తాగు నీరు శుద్ధ జలమా కాదా, బియ్యమేనా, విటమిన్ ఎ కలిపిన వంట నూనెలా కాదా అని తనిఖీ చేశారు. విద్యార్థుల కు అందిస్తున్న విద్యా బోధన, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం భోజన సదుపాయం వంటి అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు పరిసరాల నిర్వహణ వంటి అంశాలపై బృందం సంతృప్తి వ్యక్తం చేసింది .2019 సంవత్సరపు మెనూ ధరలనే నేటికీ అమలు చేస్తున్నారని, బడ్జెట్టును పెంచాలని కోరారు. నూతనంగా నిర్మించిన భవనంలోకి పాములు, కోతులు వస్తున్నాయని, గదులకు గ్రిల్సును ఏర్పాటు చేయాలని, ప్రహరీ గోడను నిర్మించాలని కోరారు. కళాశాల ప్రత్యేక అధికారిని బాల మణికుమారి పాల్గొన్నారు

# వారాహీ అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలి

## అమ్మవారి అనుగ్రహంతో సర్వ సౌభాగ్యాలు

**అంబాజీపేట , నవంబర్ 21 ( ప్రభాతవార్త ) :**

ఆదిపరాశక్తి అమ్మవారి సర్వ సైన్యాధికారిగా వెలుగొందుతున్న వారాహీ అమ్మవారి ఆశీస్సులు, అనుగ్రహం అందరికీ ఉండాలనే ఉద్దేశ్యం తో వారాహీ అమ్మవారిని మాచవరం శివాలయం ప్రాంగణంలో ప్రతిష్ఠించినట్లు ఆలయ అర్చకులు మాచరి సూర్య నారాయణ చెప్పారు. మాచవరం గ్రామానికి చెందిన జోగి కృష్ణ చైతన్య,వినోదిని దంపతులతో పాటు గుత్తుల సురేష్ కుమార్, లలితా దంపతులు లక్ష్మీ వారాహీ అమ్మవారిని ప్రతిష్ఠించినట్లు సూర్యనారాయణ చెప్పారు .విగ్రహ ప్రతిష్ఠ



నిర్వాహకులలో ఒకరైన కృష్ణ చైతన్య మాట్లాడుతూ కోనసీమలోనే లక్ష్మీ వారాహీ అమ్మవారి విగ్రహం లేదని, తమకు అమ్మవారి దయతో గత నాలుగేళ్ళుగా మంచి జరుగుతుండటంతో ప్రజలందరికీ మంచి జరగాలని, అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలనే ఉద్దేశ్యంతో విగ్రహాన్ని సుమారు రూ.1 లక్ష వ్యయంతో ప్రతిష్ఠించామన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా వారాహీ అమ్మవారి దీక్షను ఎన్నికల ముందు చేపట్టి అఖండ విజయం సాధించారని,ఆయన ప్రచార వాహనానికి వారాహీ అని పేరుపెట్టినట్లు చైతన్య గుర్తుచేశారు. ఈ విగ్రహాన్ని ప్రత్యేకంగా తెలంగాణాలోని కరీంనగర్ నుండి తీసు కొచ్చామని పేర్కొన్నారు. అమ్మవారి అనుగ్రహం మరింతగా పొందేందు కు ఆషాడ మాసంలో తాము 11 రోజుల దీక్ష తీసుకొని గత 4 ఏళ్లుగా పూజిస్తున్నామని, తమకు అన్నివిధాలా మంచి జరగడంతో ప్రజలందరికీ మంచి జరుగుతుందని భావిస్తూ లక్ష్మీ వారాహీ అమ్మవారిని ప్రతిష్ఠించనట్లు కృష్ణ చైతన్య తెలిపారు. అనంతరం పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# శెట్టిబలిజ సోదరులారా..కదలిరండి



**కోనసీమ బ్యూరో, నవంబర్ 21 ( ప్రభాతవార్త ) :**

ఈనెల 24న శెట్టిబలిజ కార్తీక వన సమారాధన జరుగుతుందని మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. స్థానిక కొంకాపల్లి లోని సత్తెమ్మ చెట్టు ఆలయం వద్ద అమలాపురం శెట్టిబలిజ సంఘీయుల పాత్రికేయుల సమావేశం గురువారం జరిగింది. ఈ వనసమారాధన పార్టీలకు అతీతంగా జరుగుతుందని, జిల్లాలోని శెట్టిబలిజ సంఘ పెద్దలు పిల్లి సుభాష్‌చంద్ర బోస్, చెల్లుబోయిన వేణు, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ, మంత్రి సుభాష్,రెడ్డి సుబ్రహ్మణ్యం

### 24న కార్తీక వనసమారాధన

తోపాటుగా మాజీ మంత్రులు, ఎంపిలు, అమలాపురం సంఘ నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

గత సంవత్సరం జరిగిన వన సమారాధనకు అంతకు మించి అధిక సంఖ్యలో శెట్టిబలిజ సంఘీయులు, మహిళలు, యువకులు ఈ వన సమారాధనకు రానున్నారని, దీనికి సంబంధించి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, వాహనాల నిలుపుదలకు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేయడం జరిగిందని సత్యం తెలియజేశారు. వన సమారాధనకు సంబంధించి విచ్చేసే శెట్టిబలిజ సోదరులకు భోజనాలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండే కాకుండా ఉభయ రాష్ట్రాల నుండి శెట్టిబలిజ నాయకులు, సోదరులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా యువకులు ఏ పార్టీ జెండాలు ఈ వనసమారాధనలో ప్రదర్శించకూడాదని, మోటార్ బైక్‌ల సైలెన్సర్లు తీయడం వంటి పనులు చేయరాదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మామిశెట్టి శివరామ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసరావుకు" కవిత నిధి "పురస్కారం



**పెద్దాపురం , నవంబర్ 21 ( ప్రభాతవార్త ) :**

పెద్దాపురం సాహితి స్రవంతి సభ్యుడు పూడి శ్రీనివాసరావుకు విశాఖపట్నం శ్రీ శివానంద చారిటబుల్ ట్రస్ట్ " కవితా నిధి "పురస్కారంతో సత్కరించింది. ఎర్రవరం సూర్య కళాశాల లో జరిగిన కార్యక్రమంలో ఆయనకు కళాశాల అధినేత కెవి రమణ, జగ్గంపేట రుచి హెూటల్ అధినేత నాగేంద్ర చౌదరి ల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోష్యుల కృష్ణబాబు, సాహితీ స్రవంతి కార్యదర్శి కొత్త శివ, గౌరవాధ్యక్షులు చల్లా విశ్వనాథం, ఉప్పుటి రవి, జయశ్రీ, మంజుల, వంగలపూడి శివకృష్ణ, తాటిగడప సుబ్బారావు, ప్రజానాట్యమండలి మండల అధ్యక్ష, కార్యదర్శులు మంతెన సత్తిబాబు, రొంగల వీర్రాజు, దారపు రెడ్డి కృష్ణ, మహపాతిన రాంబాబు, దారపురెడ్డి సత్యనారాయణ, పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్ కుమార్ తదితరులు అభినందనలు తెలిపారు.

# గోపూజ మహెూత్సవం



**కోనసీమ బ్యూరో ( మండపేట) , నవంబర్ 21 ( ప్రభాతవార్త ) :**

కార్తీక మాసం సందర్భంగా మండపేట లోని ప్రాచీన శ్రీ కామాక్షి దేవాలయం వద్ద గోపూజ మహెూత్సవం వైభవంగా నిర్వహించారు. మండపేట కామాక్షి లలితా గ్రూపు ఆద్వర్యంలో గోపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కామాక్షి ఏకాంబరేశ్వర స్వామి ఆలయం అర్చకులు బంటు మిల్లి చంద్రశేఖర్ మాట్లాడు తూహరిహరులకు ప్రియమైన కార్తీకమాసం పవిత్రతకు మరోపేరన్నారు. ప్రాతఃకాల స్నానం ఉత్తమన్నారు. సంధ్యా కాలపు దీపం సద్గతి ప్రసాదిస్తుందన్నారు. గోపూజ వన మహెూత్సవం ఉత్తమ ఫలితాలు ఇస్తాయన్నారు. కార్తీక మాసం కృష్ణ పక్షంలో పాడ్యమి నుండి అమా వస్య లోపు గోమాతకు పూజలు చేస్తే సర్వదేవ తలు కొలువై ఉంటారని అర్చకులు బంటు మిల్లి చంద్ర శేఖర్ అన్నారు.గోపూజలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ ఉషా కుమారి దంపతులు గోమాత ఆవు దూడలకు పూలమాలలు మెడలోవేసి పసుపు, కుంకుమ, అక్షింతలు పూలతో మహిళా బృందంతో కలిపి పూజలు నిర్వహించారు .గోమా తలకు గోశాల లో ఆహారం అందించడం చాలా ఉత్తమమైనదని తెలిపారు.ఈకార్యక్రమంలో పంపన మంగాయమ్మ ,కోళ్లరత్నం,గొల్తి లక్ష్మి,జక్కా నాగమణి, ఎన్ అనూరాధ,మౌనిక, చిట్టిమణి, రామలక్ష్మి, పెంకేకళ, పుత్సకాయిల.మాదవి, యశోద, మంగి పూడి లక్ష్మి, లీల,కుమారి,గిడుతూరి రజనీ, వెంకట లక్ష్మి, కాళ్లసంధ్య, వాణీ, మహిళలుభక్తులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై శ్రీ హరిబాబు

**శంకవరం , నవంబర్ 21 ( ప్రభాతవార్త ) :**

సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలని అన్నవరం ఎస్సై శ్రీ హరి బాబు పేర్కొన్నారు. సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాలు వాటి నూతన పోకడలు, నేరాల నివారణకు కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు సైబర్ నేరాల పట్ల,మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, మానవ అక్రమ రవాణా అవగాహన కల్పించడంలో భాగంగా మండలంలోని కత్తిపూడి లో గల సీతారామ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సంబంధించిన వీడియోలు మరియు సైబర్ క్రైమ్ పై పవర్





పాయింట్ ప్రజెంటేషన్ లను ప్రదర్శించి, సదస్సుకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, అవగాహనతోనే సైబన్ నేరాల బారిన పడకుండా ఉండగలమని, కావున ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన ఏర్పరచుకొని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని అదనపు ఎస్సై ప్రసాద్ సూచించారు.అనంతరం సైబర్ నేరాల పై అవగాహన వీడియోలను వాట్సప్ ద్వారా షేర్ చేశారు. సదరు వీడియోలను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు చేర్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సైబర్ నేరాల పై రిపోర్ట్ కొరకు సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 సంప్రదించాలన్నారు.సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబర్ 1930కి రిపోర్ట్ చేస్తే తప్పక న్యాయం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో నమోదు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులకు తక్షణమే సంప్రదించి,సైబర్ మోసం యొక్క వివరాలు తెలపాలని సూచించారు. విద్యార్థిని,విద్యార్థులంతా నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు

# జిల్లా ఎస్పీ కిర్లంపూడి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



**కిర్లంపూడి / గండేపల్లి , నవంబర్ 21 ( ప్రభాతవార్త ) :**

జగ్గంపేట సర్కిల్ పరిధిలో ఉన్న కిర్లంపూడి పోలీస్ స్టేషనుని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకస్మిక తనిఖీ చేసి పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజుతో కలిసి పోలీస్ స్టేషన్ పరిసరాలను భవ నాన్ని పరిశీలించారు.ఈ సందర్బంగా ఎస్పి పోలీస్ స్టేషన్ కు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీ లించి కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ కుమార్ కు పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషనుని పరిశుభ్రంగా ఉంచాలని ప్రతి విషయాన్ని రికార్డుల యందు జాగ్రత్తగా నమోదు చేయాలని పోలీస్ స్టేషనుకు వచ్చే వారిని మర్యాద పూర్వకముగా చూసి వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భం గా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మీడియాతో మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సామాజిక మాధ్యమాల్లో హద్దు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రోడ్ల ప్రమాదాల నివా రణకై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని డ్రంక్ అండ్ డ్రైవ్లో కానీ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి గాని పట్టుబడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట సిఐ వై ఆర్ కే శ్రీనివాస్,కిర్లంపూడి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# శ్రీ కృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో కాపు కార్తీక వన సమారాధన

## కర పత్రాలను ఆవిష్కరించిన కాపు పెద్దలు , సంఘం నాయకులు



**కోనసీమ బ్యూరో , నవంబర్ 21 ( ప్రభాతవార్త ) :**

రావులపాలెం లో ఈ నెల 26న జరగనున్న కాపు కార్తీక వన సమారాధన. స్థానిక శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపం వద్ద గురువారం నాడు కాపు సంఘం అధ్యక్షులు నందం వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో కాపు పెద్దలు సంఘం నాయకులు కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నందం మాట్లాడుతూ కార్తీక మాసం పురస్కరించుకుని ఈ నెల 26 తేదీ మంగళవారం నాడు రావులపాలెంలోని వేదిరేశ్వరం వెళ్లే రోడ్డులో ఉన్న కాపు కళ్యాణ మండపంలో కాపు కార్తీక వన సమారాధన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రత్యేకంగా కార్తీక మాసం పూజలు నిర్వహించడం జరుగుతుందని ప్రతీ కాపు కుటుంబ సభ్యులందరు ఉదయం పదకొండు గంటలకు జరిగే ఈ యొక్క కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

# కువైట్ అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు విదేశీ వ్యవహారాల చొరవతో రూ.25 లక్షల 28 వేల పరిహారం

## - ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చెరో 10 లక్షల చొప్పున పరిహారం అందచేత : కలెక్టరు పి. ప్రశాంతి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , నవంబర్ 21 ( ప్రభాతవార్త ) :**

జూన్ 12 న కువైట్ మాంగాఫ్ సూపర్ మార్కెట్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో మరణించిన జిల్లాకు ఇద్దరు వ్యక్తుల కుటుంబాలకు విదేశీ వ్యవహారాల చొరవతో ఒక్కొక్కరికి రూ.12, 64,000 చొప్పున పరిహారాన్ని అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో బాధిత కుటుంబాలకు చెందిన వారికి ఒక్కొక్కరికి రూ.10 లక్షలు చొప్పున పరిహారం అందజేసినట్లు తెలిపారు. గురు వారం సాయంత్రం కలెక్టరు ఛాంబర్ లో బాధిత కుటుంబ సభ్యులకు రూ.12.64 లక్షల రూపాయల చెక్కులను కలెక్టరు అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి జూన్ 12 వ తేదీన కువైట్ మాంగాఫ్ సూపర్ మార్కెట్ లో జరిగిన భారీ అగ్ని ప్రమాదం లో పెరవలి మండలం అన్నవరప్పాడు కు చెందిన మృతుడు మీసాల ఈశ్వరుడు సతీమణి మీసాల చిట్టి కాసులకు, ఖండవల్లి కి చెందిన మృతుడు మొల్లేటి సత్యనారాయణ సతీమణి మొల్లేటి అనంతలక్ష్మిలకు ఒకొక్కరికి రూ.12 లక్షల 64 వేల రూపాయల చొప్పున రు.25 లక్షల 28 వేలు చెక్కుల రూపంలో అంద చెయడం జరిగింది. కేంద్ర విదేశీ వ్యవహారాల



చొరవ తో ఆమేరకు కువైట్ ప్రభుత్వం ప్రకటించిన పరిహారం అందజేసినట్లు తెలిపారు. ఉపాధి కోసం కువైట్ కు వెళ్లి అగ్ని ప్రమాదంలో ఇద్దరు మరణించడం దురదృష్ట కరమని, వారి కుటుంబ సభ్యులకు కలెక్టరు ప్రశాంతి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఇప్పటికే ఇద్దరికీ చెరో రూ.10 లక్షల పరిహారాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,“Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# చదువుతో పాటు ఆధ్యాత్మికత అవసరం



పిల్లలకు చదువు ఎంత ప్రధానమో.. ఆధ్యాత్మిక చింతన కూడా అంతే అవసరం. దీనివల్ల జీవితంలో సన్మార్గంలో నడవడంతో పాటు, సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి, ఒత్తిడిని అధిగమించి మానసిక ప్రశాంతత ఎలా పొందాలి మొదలైన విషయాలు తెలుస్తాయంటు న్నారు నిపుణులు. అయితే పిల్లలకు ఆధ్యాత్మిక చింతనను అలవర్చే తల్లిదండ్రులు కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలంటున్నారు. మరి, అవేంటో తెలుసుకుందామా....

**ముందు మీరు తెలుసుకోండి!** కుటుంబపరంగా, సమాజపరంగా వివిధ ఆచారాలు, సంప్రదాయాలు పాటించడం సహజం. వాటివల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉంటాయి. కానీ, ఈ రోజుల్లో చాలామంది వాటి అసలు అర్థం తెలుసుకోకుండా ఎవరికి నచ్చినట్టు వారు మార్చేస్తున్నారు. ఒకరిని చూసి మరొకరు గుడ్డిగా పాటించేస్తూ అసలు గాలికి వదిలేస్తు న్నారు. కాబట్టి, ముందుగా మీరు పిల్లలకు ఏ విషయాలు నేర్పించాలనుకుంటున్నారో వాటి గురించి పూర్తిగా తెలుసుకోవాలి. ఆ తర్వాత పిల్లలకు నేర్పించడం వల్ల ఆయా ఆచారాలు, సంప్రదాయాల వల్ల కలిగే లాభాలు ఏంటో వారు తెలుసుకోగలుగుతారు. వారికి క్రమేపీ ఆధ్యాత్మికత దిశగా ఆసక్తి కలుగుతుంది..

**కథలు చెప్పాలి...** వివిధ గ్రంథాలు, పురాణాలు మొదలైన వాటిలో ఉండే వివిధ అంశాల గురించి పిల్లలకు చిన్న చిన్న కథల రూపంలో చెప్పడం వల్ల వారిలో ఆధ్యాత్మిక భావన పెరుగుతుంది. అలాగే జీవితంలో వచ్చే ఎత్తుపల్లాలను ఎలా ఎదుర్కోవాలి? ఇతరులతో ఎలా ప్రవర్తించాలి? వంటి విషయాలు వారికి వ్యక్తిగత పాఠాలుగా ఉపయోగపడతాయి.

**చేసి చూపించాలి...** అసలు విషయాలు శోధించాలే కానీ ప్రతి మతంలోనూ ఎన్నో మంచి విషయాలు దాగి ఉంటాయి. చాలామంది వీటి గురించి నలుగురిలో ఉన్నప్పుడు మాట్లాడతారు కూడా. మానవ సేవే మాధవ సేవ, అబద్ధాలు చెప్పకూడదు. మోసం చేయకూడదు.. మొదలైనవన్నీ అందులో భాగమే. అయితే పాటించాల్సి న సమయం వచ్చినప్పుడు మాత్రం చాలామంది వెనకడుగు వేస్తారు. పిల్లల విషయంలో మీరూ ఈ తప్పులు చేయకూడదని నిపుణులు, మంచి అలవాట్లను మీరు పాటిస్తూ, వారినీ పాటించేలా చూడాలన్నారు. అప్పుడే వాళ్ల ఆధ్యాత్మికతకు అసలైన అర్థమేంటో . తెలుసుకోగలుగుతారు.

**ధ్యానం..** ధ్యానానికి ఎంతో ప్రాముఖ్యం ఉంటుంది. అయితే ఒక్కొక్కరు ఒక్కో విధంగా ధ్యానం చేస్తారు. ఎలా చేసినా అంతిమంగా కలిగే ప్రయోజనాలు మాత్రం దాదాపు ఒకేవిధంగా ఉంటాయి. కాబట్టి మీ పిల్లలు క్రమం తప్పకుండా ధ్యానం చేసేలా ప్రోత్సహించండి. దీనిద్వారా వారికి ఆధ్యాత్మిక భావన కలగడంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుంది. ఫలితంగా చదువులోనూ రాణించగలుగుతారు.

చదువుకు ఆటంకం కలగకుండా..!

పిల్లలకు చదువుకునే వయసులోనే ఆధ్యాత్మిక చింతనను కూడా అలవరిస్తే వారు మంచి విజయాలను సొంతం చేసుకునే అవకాశం ఉం టుంది. అయితే ఆధ్యాత్మికతను అలవాటు చేయాలంటే వారి చదువుకు భంగం కలగకుండా జాగ్రత్త పడాలి. ఎక్కువ సమయం పట్టే కార్యక్రమాలను ఆరోజు వరకు సెలవు రోజుల్లోనే సాధన చేయడం. అందువల్ల వారి చదువుకి ఎలాంటి ఆటంకం కలగదు.

# పగిలిన హృదయాలు అతకవని ..



**పెళ్లితో సంతోషంగా ముడిపడే రెండు మనసులు.. విడాకుల సమయంలో బాధతో వీగిపోతాయి. నిజానికి ఇది ఎంతో భావోద్వేగ పూరిత సమయం. జంటలే కాదు.. వాళ్ల కుటుంబ సభ్యులు, చుట్టూ ఉన్న వారి హృదయాలూ బాధతో బరువెక్కు తాయి. ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్‌సైరా భాను దంపతులు తమ విడాకులు ప్రకటించిన క్షణం ప్రతి ఒక్కరి గుండె ఇలానే బరువెక్కింది. 29 ఏళ్ల సుదీర్ఘ వివాహ బంధంలో ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ ముందుకు సాగిన ఈ జంట.. ఇలా చూపించండి తమ బంధానికి స్వస్తి పలకడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.**

ప్రముఖ సంగీత దర్శకుడిగా.. రెండుసార్లు ఆస్కార్ అవార్డులు, రెండు గ్రామీలు అందుకున్నారు. ఏఆర్ రెహమాన్, భారతీయ మ్యుజీషియన్గా.. దేశ సంగీత చరిత్రలో తనకంటూ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్నారు.

తన పాటలతో ప్రత్యేకమైన బ్రాండ్‌ని సృష్టించుకున్న ఆయన.. కెరీర్ పరంగానే కాదు.. వ్యక్తిగత జీవితంలోనూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. అయితే ఏఆర్ రెహమాన్, తన భార్య సైరాబాను విడాకులు తీసుకుంటున్నట్లు తాజాగా ప్రకటించి అందరినీ షాక్‌కి గురిచేశారు.

**పగిలిన హృదయాలు అతకవు! రెహమాన్**

సైరాను 1985లో వివాహం చేసుకున్నారు. వీరిది పెద్దలు కుదిర్చిన పెళ్లి. 29 ఏళ్ల తమ వివాహ బంధానికి గుర్తుగా ఖతీజా, రహీమ అనే ఇద్దరు కూతుళ్లు, అమీన్ అనే కొడుకు ఉన్నారు. వీరిలో రహీమ అమీన్ కవలలు. అయితే ఇన్నేళ్ల తమ అనుబంధంలో ఎన్నో మధురానుభూతులను, తీపి జ్ఞాపకాలను మూటగట్టుకున్న ఈ జంట.. తాజాగా విడాకుల ప్రకటన తెలిపింది.

మా వివాహ బంధుత్వరలోనే 30 ఏళ్లకు చేరుతుందని మేం సంతోషించాం. కానీ ఇలా ముగింపు పలకాల్సి వస్తుందని ఊహించలేదు. ఒక్కసారి పగిలిన హృదయం తిరిగి ఎప్పటికి అతకదు. విడిపోయినా మా దారుల్ని అర్థవంతంగా మార్చుకోవడానికి ప్రయత్నించాం.. ఎక్స్ వేదికగా ఎమోషనల్ గా పోస్ట్ పెట్టారు రెహమాన్. దీనితో చాలామంది స్పందిస్తూ 'ఇది నిజం కాకపోతే బాగుండు'నని కామెంట్లు పెడుతున్నారు.

**అమ్మ తెచ్చిన సంబంధం!** సాధారణంగా సెలబ్రిటీలందరూ ప్రేమ వివాహాలు చేసుకోవడం చూస్తున్నాం. కానీ రెహమాన్ సైరాలది పెద్దలు కుదిర్చిన వివాహం. ఈ సంబంధం అమ్మ కుదిర్చిందేనంటూ గతంలో ఓ. సందర్భంలో పంచుకున్నారీ మ్యూజిక్ మ్యాస్ట్రో, 1994లో నాకు పెళ్లి చేసుకోవాల్సి ంది.. పిల్లను చూడమని అమ్మతో చెప్పా. ఆపై కొన్ని రోజులకు అమ్మ, అక్క ఓ దర్గాను దర్శించడానికి చెన్నై వెళ్లారు. అక్కడికి కొంత దూరంలోనే సైరా వాళ్ల ఇల్లు ఉంది. ఆ సమయంలోనే తొలిసారి సైరాను చూసింది మా అమ్మ. తొలి చూపులోనే ఆమె తన కోడలు కావాలనుకుంది! ఇక మరుసటి ఏడాది జనవరి 6న నా 28వ పుట్టినరోజు సందర్భంగా తొలిసారిగా సైరాను కలుసుకున్నాను.

తనెంత అందంగా ఉందో..

తన మనసూ అంత సున్నితమైనదని అప్పుడే గ్రహించాను. ఆపై తరచూ ఇద్దరం ఫోన్‌లో మాట్లాడుకునే వాళ్లం. మధ్యమధ్యలో కెరీర్ ప్రాధాన్యాల గురించి కూడా చర్చకు వచ్చేది. అలా ఓ సందర్భంలో... ఉదాహరణకు.. మనం డిన్నర్‌కి ప్లాన్ చేసుకున్నాం.. అదే సమయంలో ఓ కెరీర్ అవకాశం వచ్చిందనుకో.. అప్పుడు మనం డిన్నర్ వదిలేసి కెరీర్‌కే ప్రాధాన్యమివ్వాల్సి ఉంటుంది.. మరి, నువ్వేమంటావ్! అని అడిగాను. అందుకు తానూ సరేననడంతో.. ఆ క్షణం నాకు తగిన అమ్మాయి.

జీవిత భాగస్వామిగా దొరికిందని సంబరపడిపోయా.. అంటూ చెప్పుకొచ్చారు. రెహమాన్

**భర్తకు వెన్నుదన్నుగా...!** భార్యాభర్తలంటే ఒకరి జీవితంలో మరొకరు భాగం పంచుకోవడమే కాదు.. వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాల్లో ఒకరికొకరు వెన్నుదన్నుగా నిలవాలి.. ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలి తన కెరీర్‌లో ఇలాంటి ప్రోత్సాహం తన భార్య నుంచి వంద శాతం అందిందని మరో సందర్భంలో చెప్పుకొచ్చారీ లెజెండరీ మ్యూజీషియన్ ఈ విషయంలో తన భర్త విజయాల్లో పాలుపంచుకోవడంతో పాటు, అతి పెద్ద విమర్శకురాలిగా ఉంటూనే ఉన్నారు. ప్రోత్సహించడం. ఇలా అర్ధాంగికి అసలు సిసలైన అర్థం చెప్పింది సైరా.

**అంతేకాదు..** రెహమాన్ రూపొందించిన 'లే మస్క్' అనే వర్చువర్ రియాల్టీ చిత్రానికి సంబంధించిన కాన్సెప్ట్ సలహా కూడా ఇచ్చింది తనభార్యామణే అంటూ చెప్పుకొచ్చాడీ మ్యూజిక్ మ్యాస్ట్రో, 'ఆలిగా, ఇల్లాలిగా, అమ్మగా, నాకు అతి పెద్ద సపోర్టర్‌గా.. ఇలా సైరా నా జీవితంలో ఎన్నో పాత్రలు పోషించింది. నా బిజీ వర్క్ షెడ్యూల్‌లోనూ నాకు తోడుగా ఉంటూ నాలోని ఒత్తిడిని దూరం చేస్తుంది. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే తత్వాన్ని తన వద్ద నుంచే నేర్చుకున్నా.. అని ఓ సందర్భంలో రెహమాన్ అన్నారు. తన కెరీర్‌లో హిట్ రికార్డును సొంతం చేసుకున్న ఈ సంగీత లెజెండ్.. రెండు ఆస్కార్లు, రెండు గ్రామీలు అందుకోవడం వెనుక తన భార్య ప్రోత్సాహం ఉండటం అతిశయోక్తి కాదు. సింప్లిసిటీకి మారుపేరు!

**సైరా బాను..** ఏఆర్ రెహమాన్ భార్యగానే కాదు.. తన సింప్లిసిటీతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారామె. గుజరాత్ కచ్లో ఓ సాధారణ కుటుంబంలో పుట్టి పెరిగిన ఆమె.. చిన్నతనం నుంచి కుటుంబ విలువల్ని బాగా నమ్మేవారు. రెహమాన్ కంటే సైరా వయసులో ఏడేళ్లు చిన్న వారు. అయితే పెళ్లికి ముందు ఎంత సింపుల్గా ఉండే వారో.. రెహమాన్తో పెళ్లయ్యాక, ఆయనకు ప్రపంచవ్యాప్త గుర్తింపు వచ్చాకా.. అదే సింప్లిసిటీని కొనసాగించారా. ఇలా తన నిరాడంబరతతో ఎంతోమంది మనసులు గెలుచుకున్న సైరాకు సమాజ సేవ అంటే ప్రాణం. ఈ మక్కువతోనే పలు సేవా కార్యక్రమాలు చేపడుతుంటారామె. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, కమ్యూనిటీ అభివృద్ధి తదితర అంశాల్లో తన సేవల్ని విస్తరించారు సైరా, అంతేకాదు.. రెహమాన్ చేపట్టిన సేవా కార్యక్రమాల్లోనూ భాగమయ్యేవారమే. ఇలా తన సేవా దృక్పథంతో ఎంతోమంది మనసుల్లో చెరగని ముద్ర వేశారు. అయితే తమ సుదీర్ఘ ప్రేమ ప్రయాణానికి ఈ జంట ఇలా విడాకులతో ముగింపు పలకడం నిజంగా విచారకరం!

# అందానికి యాలకులు !

**మిఠాయిలకు సువాసనలిచ్చే యాలకులు నోటి ఇన్ఫెక్షన్లను దూరం చేస్తున్నారు. ఆహారం జీర్ణమయ్యేలా చేయడంతోపాటు ఎన్నో అనారోగ్య సమస్యలకూ చెక్ పెడతాయనీ తెలుసు. అందాన్నీ పెంచుతాయనీ తెలుసా?**



స్పూను చొప్పున యాలకుల పొడి, పంచదార, తేనె తీసుకుని బాగా కలపాలి. దీన్ని ముఖానికి మృదువుగా రుద్ది, పదినిమిషాలయ్యాక గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి. ఈ స్క్రాబ్ మృతకణాలను తొలగించ డంతోపాటు చర్మానికి కావాల్సి న తేమని అంది స్తుంది. మాస్క్ ప్రయత్నిం చాలంటే స్పూను యాలకుల పొడికి చిటికెడు పసుపు, కొన్ని చుక్కల నిమ్మరసం కలిపితే సరి. దీన్ని పావుగంటే నపు ముఖాని కి రాసి, కడిగేయాలి. కప్పు రోజ్వాటర్కి స్పూను యాలకుల పొడి కలిపి, అరగంటసేపు నానబెట్టాలి. తరవాత వడకట్టి, స్ప్రే బాటిల్లో పోసు కోవాలి. దీన్ని ఫ్రిజ్‌లో ఉంచుకుంటే టోనర్లా పనిచేస్తుంది. యాలకుల్లో అక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్‌లో పోరాడి వృద్ధాప్యరాయలు త్వరగా దరిచేరకుండా చూడటమే కాదు... అనేక చర్మసమస్యల నుంచీ కాపాడతాయి. రక్తప్రసరణ మెరుగయ్యేలా చూస్తూనే చర్మకణాలకు న్యూట్రియంట్లు, ఆక్సిజన్ సరఫరా మెరుగయ్యేలా చేస్తుంది. తద్వారా యవ్వనవంతమైన చర్మం సొంతమయ్యేలా చూస్తాయి. ఎన్ని సుగుణాలో కదా... అలాగని చకచకా పూయడం మొదలు పెట్టేయొద్దు. ఇతర ఉత్పత్తుల్లాగే దీన్ని ముందు స్కిన్ టెస్ట్ చేసుకోండి. ఎర్రబడటం, దద్దుర్లు లేకపోతే... చక్కగా కొనసాగించండి.

# పోట్లాటలు వీటిపైనే..

వాదనలు, పోట్లాటలు... దాదాపు ప్రతి ఇంట్లోనూ ఉంటాయి. ఇవి ఆలుమగల మధ్యనే కాదు, తల్లిదండ్రులూ, పిల్లల మధ్యా వస్తుంటాయి. ఇవి దేని గురించి ఉంటాయనేదానిపై అమెరికాలో ఓ పరిశోధన చేశారు. ఇంట్లో 417 ఏళ్ల మధ్య వయసు పిల్లలు ఒక్కరైనా ఉన్న 593 మంది తల్లిదండ్రులపైన ఈ అధ్యయనం చేశారు. కమ్యూనికేషన్ సరిగ్గా లేకపోవడమే ఆలుమగల మధ్య వాదనలకు ప్రధాన కారణమట. ఆపై వారి భావోద్వేగాలు, పిల్లల పెంపకం, ఇంటి పనులు, ఆర్థిక అంశాలు.. దోహదపడుతున్నాయి. గత యాభయ్యేళ్లలో ఎన్నో సంస్కృతీ సంప్రదాయాలు, సాంకేతికంగా మార్పులు వచ్చినా దంపతుల మధ్య పోట్లాటలకు కారణాలు మాత్రం మారలేదట.



దీన్నిబట్టి భార్యాభర్తల అన్యోన్యతకు అవసరమయ్యే ప్రాథమిక అంశాలను అర్థం చేసుకోవచ్చని చెబుతున్నారు. అధ్యయనకర్తలు. తల్లిదండ్రులుటీనేజర్ల మధ్య చూస్తే... ఇంటి పనులు, గది శుభ్రత, సాంకేతిక అంశాలు, ఫోన్ వినియోగంపై వాదనలు ఉంటాయట. త్వరగా నిద్రకు ఉపక్రమించకపోవడం, 3 నచ్చవంటూ ఆహారంలో కొన్నింటిని వదిలేయడం.. లాంటివి చిన్న పిల్లలతో వాదనలకు దారి తీస్తున్నాయట. చదువు, ఆర్థిక పరిస్థితి, వయసు.. లాంటివాటితో సంబంధం లేకుండా అన్ని ఇళ్లలోనూ ఇవి సాధారణంగా కనిపిస్తాయంటున్నారు. కుటుం బాలు ఈ విషయాన్నిదృష్టిలో ఉంచు కుంటే, ఇంట్లో పోట్లాటలు తగ్గి, బంధాలు మరింత దృఢమవుతా యంటున్నారు పరిశోధకులు.

# వీడియో రెజ్యూమె దశ మార్చింది !

**ఆలోచ నలే వేరు: ప్రతి కొత్తగా, సృజనాత్మకంగా ఆలోచిస్తుంది.** అలాంటి అమ్మాయే చైనా పాటే కూడా సాధారణంగా కుపెనీలకు ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్నప్పటికీ అందరూ పాటించే పద్ధతి రెజ్యూమ్ నీవీ (కవిత్రలమ్ విబిష, ఆ శిక్షణకు స్వస్తి చెబుతూ తనను తాను కొత్తగా ప్రజెంట్ చేసుకోవాలనుకుంది లైబా తన నైపుణ్యా లను, ఉద్యోగ అర్హతలను అందరికంటే, రెజ్యూమెను వీడియో రూపంలో పొందింది. ఈ వర్తిస్తున్న కూడా వివరంగా రాసి ఉంచింది ఆ ఘోస్ట్ రైటింగ్ కంపెనీ సీటు కంపెనీలో 800 మంది అభ్యర్థులకు తగినట్లుగానే ఈమె వినూత్నానికి ఫీదా అయ్యారు జీవితం లో నేను చేసిన ఉత్తమ



నియామకం ఇదే ఇది కూడా అనుభవం లేనివారిని అచ్చమైన జెన్‌జీ స్టైరీ ఆమె రెజ్యూమ్ కూడా ఇవ్వలేదు ఇంతకంటే అద్భుతంగా వీడియోను రూపొందించింది కానీ, నేర్చుకోవటానికి ఉత్సుకత, పట్టుదల ఉన్న అభ్యర్థులను ఎంచుకోవడానికి వారికి కీలకమైన మేనేజర్లు ఇవ్వాలి. దీన్ని వాళ్ళు మన యువతలో చాలా సామర్థ్యం కలిగి ఉంటారు. వాళ్లకు కావాల్సి ంది కొంత మార్గనిర్దేశం మాత్రమేఖి అని కామెంట్లు పెడుతున్నారు. ఏది ఏమైనా ఈతరం అమ్మాయిలు అవకాశాలను అందిపుచ్చుకోవడంలో క్రియేటివ్‌గా ఆలోచించడంలో ముందు ఉంటున్నారనడానికి తెలిపారు.


# 'మారథాన్'కు సిద్ధమవుతున్నారా?

ఈ రోజుల్లో చాలామంది ఆరోగ్యానికే మొదటి ప్రాధాన్యమిస్తున్నారు. ఇందులో భాగంగానే వయసుతో సంబంధం లేకుండా జాగింగ్, రన్నింగ్.. ప్రస్తుతం చేస్తున్నారు. మరో అడుగు ముందుకేసి మారథాన్లలోనూ పాల్గొంటున్నారు. వీరిలో మహిళల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. పరుగు వల్ల కేవలం శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఎన్నో ప్రయోజనాలు న్నాయంటున్నారు నిపుణులు, అయితే మొదటిసారి మారథాన్‌లలో పాల్గొనే వారు మాత్రం కొన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఫలితంగా గాయాలు పడకుండా ఉండొచ్చు. మరి ఆ జాగ్రత్తలేంటో తెలుసుకుందామా...?



**ఆరోగ్యంగా ఉన్నారా?** మారథాన్‌లో పాల్గొనే ముందు ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్య లు లేకుండా ముఖం ముందు ఓసారి హెల్త్ చెకప్ చేయించుకొని, డాక్టర్ సలహాలు తీసు కోవడం మంచిదంటున్నారు నిపుణులు. ఇలా శారీరకంగా సిద్ధపడినప్పుడే గాయాలు పాల య్యే ప్రమాదం తగ్గుతుందని అంటున్నారు.

**లక్ష్యన్ని పెంచుకుంటూ..!** మొదటిసారి రన్నింగ్ చేసేవారు వేగంగా, తొందరగా లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రయత్నిస్తారు. ఫలితంగా మోకాళ్ల నొప్పులు, కండరాలు పట్టేయడం, కీళ్ల నొప్పులు.. వంటి సమస్యలు ఎదురవుతాయి. ఇలా జరగకుండా ఉండాలంటే ముందు నుంచే మారథాన్కు సిద్ధం కావాలి. ఈ కోరికనే ప్రాక్టీస్ చేసేటప్పుడు.. ఒకేసారి లక్ష్యనికి గురిపెట్టకుండా.. కొద్దికొద్దిగా లక్ష్యన్ని చేరుకునేలా సాధన చేయాలి. ఉదాహరణకు.. మొదటి వారమంతా కిలోమీటర్ రన్నింగ్ సాధన చేస్తే.. రెండో వారం పాటు మరో కిలోమీటర్ కలుపుకొని రెండు కార్లు పరిగెత్తేలా ప్రాక్టీస్ చేయాలి. ఇలా వేగం పెంచుకుంటూ పోయినప్పుడు లక్ష్యసాధన సులభమవుతుందంటున్నారు.



నిపుణులు ఈ గాయాలు బారిన పడే అవకాశాలు తగ్గుతాయంటున్నారు.

**మారథాన్ సాధనలో భాగంగా..** రన్నింగ్ చేయడం వల్ల శరీరంలో ఎక్కువ క్యాలరీలు ఖర్చవుతాయి. అందుకు తగ్గట్టుగా ఆహారం తీసుకుంటేనే శరీరం తిరిగి దృఢంగా, ఉత్సాహంగా మారుతుంది. కాబట్టి తీసుకునే ఆహారంలో మార్పులు చేర్పులు చేసుకోవడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. ఈ కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, ఫైబర్.. వంటి పోషకాలు ఎక్కువగా ఉండేలా ప్లాన్ చేసుకోవాలంటున్నారు. అలాగే డీహైడ్రేషన్కి గురి కాకుండా ఉండేందుకు. సరిపడినన్ని నీళ్ల తాగడం కూడా ముఖ్యమే!

**యోగా, ధ్యానం!** రన్నింగ్ చేసేటప్పుడు కేవలం శారీరకంగానే కాదు.. మానసికంగా దృఢంగా ఉండటం ముఖ్యం. ఈ అనుకూల మనసులో ప్రతికూల ఆలోచనలు రాకుండా జాగ్రత్తపడాలి. యోగా, వ్యాసం మేలు చేస్తుంది. అలాగే ఇతరులతో మాట్లాడేటప్పుడు కూడా సానుకూల అంశాలకే ప్రాధాన్యమివ్వాలి. అన్నీ మిమ్మల్ని మారథాన్కు అన్ని విధాలుగా సంసిద్ధం చేస్తాయి.

# కార్తిక బోధ

ఆధ్యాత్మికం

**ద్రవిడ దేశంలో ఒక గ్రామంలో ఒక వితంతువు ఉండేది.** ఆమె కొన్ని ఇండ్లల్లో దాసీ పనిచేసి డబ్బు సంపాదించేది దాన్నీ వడ్డీకి ఇచ్చి ఇంకా ఎక్కువ సంపాదించేది. దొంగలు దొంగిలించి తెచ్చిన సొమ్మును తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్మి బాగా సంపాదించేది. ఇలా సంపాదించి డబ్బును కూడబెట్టేదే కానీ దానం చేసేది కాదు, దానితో తాను అనుభవించేది కాదు, తీర్థ యాత్రలకు పోయేది కాదు. దైవం లేదు, ధ్యానం లేదు, ఉపవాసం చేయటం ఆమెకు ఏ మాత్రం ఇష్టం ఉండేది కాదు. ఒకబ్రాహ్మణుడు శ్రీరంగానికి వెళుతూ ఆ గ్రామంలో సత్రంలో దిగాడు. ఆ పిసినారి తంతువును గూర్చి విని ఆమెను ఉద్ధరించాలన్న తలంపుతో తానే స్వయంగా ఆమె ఇంటికి వెళ్ళి ఎంతో ప్రేమతో " చూడ తల్లీ! నీ గూర్చి విన్నాను. నీకు కోపం వచ్చినా సరే, నేను చెప్పే రెండుమాటలు విను. జీవితం. శాశ్వదం కాదు, ధనం శాశ్వతం కాదు. నీ ధనాన్ని పేదలకు ఇవ్వ శ్రీమన్నా రాయణని నిత్యం స్మరించు కార్తిక మాసమంతా నదీస్నానం చేసి, దాన ధర్మాలు బ్రాహ్మణ భోజనం పెట్టి నీకు శుభం కలుగుగా! అని ఆశీర్వదించి వెళ్ళాడు (పుటలు 13.మీ.30. కార్తీక పురాణము). ఆమె బోధనను పాటించి మోక్షాన్ని పొందింది. ఈ కథనుంచి గ్రహించవలసిన నీతి అజ్ఞానంలో ఎవరైనా జీవిస్తే జ్ఞానులు స్వయంగా వారి వద్దకే వెళ్ళి బోధ చేయాలి. వారు కోపిస్తారేమోనని జంకరాదు. ఉదయాన్నే నదీ స్థానాలు చేయటం ఆరోగ్యాన్నీ ఆనందాన్ని ఇస్తుంది. ఉన్న సంపదను పేదలకు పంచితే తీసుకున్నవారి కంటే ఇచ్చినవారే ఎక్కువ లాభాన్ని పొందుతారు. ధనాన్ని పేదలకు, మనసుని దైవానికి అంకితం చేస్తే కలిగే ఆనందం అనుభవించరాల్సి ందే.

**- రాచమడుగు శ్రీనివాసులు.**

# గుమ్మడి హల్వా



**కావలసిన పదార్థాలు**

ఎర్ర గుమ్మడి తురుము: ఒక కప్పు, నెయ్యి: పావు కప్పు, పాలు: అర కప్పు, చక్కెర: అర కప్పు, యాలకుల పొడి: చిటికెడు, తరిగిన బాదం, కాజు: పావు కప్పు.

**తయారీ విధానం:** స్టవ్ మీద పాన్ పెట్టి ఒక టేబుల్ స్పూన్ నెయ్యి వేసి, బాగా వేడయ్యాక గుమ్మడి తురుమును జోడించాలి. దాన్ని సన్నటి మంటపై ఐదు నిమిషాలపాటు వేయించాలి. వేగిన గుమ్మడి మిశ్రమంలో పాలు పోసి మూత పెట్టి మరో రెండు నిమిషాలు ఉడికించాలి. చక్కెర, యాలకుల పొడి కలుపుతూ దగ్గర పడనివ్వాలి. స్టవ్ మీద మరోపాన్ పెట్టుకుని మిగతా నెయ్యి వేసి కాజు, బాదం వేయించి నెయ్యితో సహా గుమ్మడి మిశ్రమంలో వేయాలి. నెయ్యి పైకి తేలే వరకు వేయించి దించుకుంటే కమ్మని గుమ్మడి హల్వా సిద్ధం.

# పిల్లలు తెగ గోళ్లు కొరుకుతున్నారా..

పిల్లలు కొందరు తెగ గోళ్లు కొరుకుతుంటారు. వారించినా వినరు. బెదిరిస్తే చాటుమాటుగా అయినా కొరికేస్తుంటారు. ఈ అలవాటును మాన్పించిన వారిలో కొందరి అనుసరణీయ చిట్కాలివీ... చేదు రాసి, తినేవి ఇచ్చి... ఎలాగో తెలియదు కానీ మా పాపకి ఏడాదిన్నరకే గోళ్లు కొరకడం అలవాటైంది. గోరుచుట్టూ చర్మాన్నీ వదిలేది కాదు.

ఎంత వారించినా వినదే! అందుకని కాకరకాయ, వేపాకు, కరక్కాయ రసాలు తీసి చేతులకు రాయడం మొదలు పెట్టా. ఆ చేదుకి వేళ్లు నోట్లో పెట్టుకోవడానికి వీలవ్వట్లేదని తెగ ఏడ్చేది. తరువాత మిల్లెట్స్, నువ్వులు, రాగులు, బెల్లం వంటివాటితో చేసిన చక్రాలు లాంటివి ఏదో ఒకటి చేతిలో ఉంచడం మొదలు పెట్టా. అప్రయత్నంగా అయితే వాటిని నోట్లో పెట్టుకునేది. చక్రాలు లాంటివైతే తినేది కానీ చేత్తో అన్నం తినడానికే భయపడేది... ఎక్కడ చేదు తగులనని! దీంతో స్పూను ఇచ్చి తినేలా చేశాం. ఎలాగైతేనేం ఆ చేదు భయంతో వేళ్లు పెట్టుకోవడం, గోళ్లు కొరకడం మాత్రం తగ్గాయి.

# పాలకొల్లులో 'భైరవం' క్యూట్ లవ్ సాంగ్ షూట్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ మోస్ట్ ఎవైటెడ్ క్రేజీ ప్రాజెక్ట్ భైరవం. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పై కెకె రాధా మోహన్ నిర్మిస్తున్నారు. ఈచిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతి లాల్ గదా సమర్పిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ పాలకొల్లులో సాంగ్ షూటింగ్ మొదలుపెట్టారు. హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, హీరోయిన్ అదితి శంకర్‌పై క్యూట్ లవ్ సాంగ్‌ని చిత్రీకరిస్తున్నారు. విజయ్ పోలాకి మాస్టర్ ఈ సాంగ్‌కి కొరియోగ్రఫీ చేస్తున్నారు. శ్రీ



చరణ్ పాకాల చార్ట్ బస్టర్ ట్యూన్‌ని కంపోజ్ చేశారు. మేకర్స్ షేర్ చేసి స్టిల్స్‌లో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ లుంగీ, షేడ్స్‌తో రగ్గడ్ అండ్ మ్యాసీ అవతార్ లో, హీరోయిన్ అదితి శంకర్ పల్లెటూరి అమ్మాయిగా ఆకట్టుకున్నారు. ఇప్పటికే విడుదల లీడ్ యాక్టర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్స్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ మూవీలో అదితి శంకర్, దివ్యా పిళ్లై, ఆనంది హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమా టోగ్రఫీ హరి కె వేదాంతం, సంగీతం శ్రీ చరణ్ పాకాల. ఛోటా కె ప్రసాద్ ఎడిటింగ్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాస్తున్నారు. తారాగణం: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్, అదితి శంకర్, దివ్యా పిళ్లై, ఆనంది, సాంకేతిక సిబ్బంది: స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: విజయ్ కనకమేడల, నిర్మాత: కేకే రాధామోహన్, సమర్పణ: డా. జయంతి లాల్ గడ (పెన్ స్టూడియోస్), సినిమాటోగ్రాఫర్: హరి కె వేదాంతం ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మ కడలి, ఎడిటర్: చోటా కె ప్రసాద్ సంగీతం: శ్రీ చరణ్ పాకాల, డైలాగ్స్: సత్యర్షి, తూమ్ వెంకట్. సాహిత్యం:భాస్కరభట్ల, కాసర్లశ్యామ్, చైతన్య ప్రసాద్, బాలాజీ, తిరుపతి.

# ఓ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సంక్రాంతికి వస్తున్నాం'

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ మూడోసారి సంక్రాంతికి వస్తున్నాయ్ కోసం మళ్లీ చేతులుకలిపారు. గతంలో వీరి కాంబినేషన్ లో వచ్చిన సినిమాలకు భిన్నంగా క్రైమ్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిన ట్రైయాంగిల్ స్టోరీ సంక్రాంతికి వస్తోంది. దిల్‌రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. నిర్మాతలు ముందుగా ప్రకటించినట్లుగా, సంక్రాంతికివస్తున్నాం సంక్రాంతికి ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమా 2025 సంక్రాంతికి జనవరి 14న విడుదల కానుంది. రిలీజ్ డేట్ ప్రెస్ మీట్‌లో హీరో వెంకటేష్ మాట్లాడుతూ, సంక్రాంతికి వస్తున్నాం టైటిల్ అదే. నిజంగానే సంక్రాంతి వస్తున్నాం. (నవ్వుతూ) ఈ సిని మాని మొదలు పెట్టి నప్పుడే సంక్రాంతికి రిలీజ్ చేయాలని ఫిక్స్ అయ్యాం. సంక్రాంతికి ఒక మంచి ఎంటర్టైనర్ ఇవ్వాలనే ఉద్దేశంతో సినిమాని అద్భుతంగా ఫినిష్ చేసి ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తున్నాం. ప్రేక్షకులకి, ఫ్యాన్స్‌కి, ఫ్యామిలీస్‌కి అందరికీ ఈ సినిమా నచ్చుతుంది అన్నారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, గేమ్ ఛేంజర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలతో సంక్రాంతికి వండర్స్ క్రియేట్ చేయబోతున్నాం. అలాగే బాలయ్య బాబు డాకు మహారాజ్ సినిమా కూడా మేమే చేస్తున్నాం. ఈ మూడు సినిమాలు సంక్రాంతి కి పెద్ద విజయాలు సాధించబోతున్నాయి అన్నారు. డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ, సంక్రాంతి వస్తున్నాం జనవరి 14న మీ ముందుకు రాబోతోంది. సంక్రాంతికి నాకు స్పెషల్ కనెక్షన్ వుంది. సంక్రాంతికి వచ్చిన ఎఫ్ 2 హ్యూజ్ బ్లాక్ బస్టర్ అయ్యింది అన్నారు. హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ, భాగ్యంలాంటి పాత్రని స్క్రీన్‌మీదరాలేదు. చాలా స్పెషల్ రోల్. ఈ సంక్రాంతి చాలా స్పెషల్‌గా వుండబోతోంది. దర్శక నిర్మాతలకు థాంక్. ఈ సంక్రాంతి దిల్ రాజుదే అన్నారు. హీరోయిన్ మీనాక్షి చౌదరి మాట్లాడుతూ, ఇది నా డ్రీం క్యారెక్టర్. కాప్ రోల్ చేయాలని ఎప్పటి నుంచో వుండేది. ఈ సినిమాతో ఆ డ్రీం నెరవేరింది అన్నారు. డా.నరేష్ వికె మాట్లాడుతూ, సంక్రాంతి వస్తున్నాం. బ్లాక్



బస్టర్ హిట్ కొడుతున్నాం. వెంకటేష్ నాకు మంచి మిత్రుడు. నేను ఆయన ఫ్యాన్‌ని అన్నారు. వీటీవీ గణేష్ మాట్లాడుతూ, అనిల్ రావిపూడి నా ఫేవరేట్ డైరెక్టర్. తనకి ఏం కావాలో క్లారిటీగా తెలుసు. నిర్మాత, దర్శకుడికి చాలా మంచి సింక్ వుంది. వెంకటేష్ సినిమాలో వర్క్ చేయడం చాలా ఆనందంగా వుంది అన్నారు. భీమ్స్ సిసిరోలియో మాట్లాడుతూ, ఫస్ట్ టైం అనిల్ రావిపూడి తోటి, వెంకటేష్ తోటి సినిమా చేస్తున్నాను. బలగం తర్వాత దిల్‌రాజుతో కలిసి పని చేస్తున్నానన్నారు.



# 'ముఫాసా' ఫైనల్ తెలుగు ట్రైలర్

భారీ జెంకిన్స్ డైరెక్ట్ చేస్తున్న మోస్ట్ ఎవైటెడ్ విజువల్ వండర్ ముఫాసా: ది లయన్ కింగ్ డిసెంబర్ 20, 2024న భారతదేశంలో ఇంగ్లీష్,హిందీ, తమిళం, తెలుగు భాషలలో విడుదల కానుంది. అల్టిమేట్ జింగిల్ కింగ్ ముఫాసా: ది లయన్ కింగ్ లెగసిని గొప్పగా సెలబ్రేట్ చేసుకోవడానికి సమయం ఆసన్నమైంది. 2019లో లైవ్‌యాక్షన్ ది లయన్ కింగ్ బ్లాక్ బస్టర్ విజయాన్ని కొనసాగిస్తూ, విజువల్‌గా అద్భుతమైన లైవ్ యాక్షన్ ముఫాసా: ది లయన్ కింగ్ 20 డిసెంబర్ 2024న విడుదలకు సిద్ధంగా ఉంది. ముఫాసాకి సూపర్ స్టార్ మహేష్ బాబు వాయిస్ ఇస్తున్నారు. తెలుగు ఫైనల్ ట్రైలర్ రిలీజ్ చేశారు. సూపర్ స్టార్ మహేష్ బాబు వాయిస్ ఓవర్ తో ట్రైలర్ అదిరిపోయింది. విజువల్ వండర్ అనిపించిన ఈ ట్రైలర్‌లో మహేష్ బాబు వాయిస్ బిగ్గెస్ట్ సెలబ్రేషన్ గా నిలిచింది. ముఫాసా పాత్రకు మహేష్ బాబు చెప్పిన డైలాగ్ వైరల్‌గా మారాయి. అభిమానులని విశేషంగా అలరించాయి. టాకా పాత్రకు సత్యదేవ్ వాయిస్ ఇచ్చారు, టిమోన్ అండ్ పుంబాగా అలీ, బ్రహ్మానందం డైలాగ్స్ ఆకట్టుకున్నాయి. డిసెంబర్ 20న ప్రేక్షకులు ముందుకు రాబోతున్న ఈ మూవీ లేటెస్ట్ ట్రైలర్ సినిమాపై మరింతగా అంచనాలు పెంచింది.

# 'మెకానిక్ రాకీ'లో డిఫరెంట్ క్యారెక్టర్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ మెకానిక్ రాకీ. డెబ్యూటెంట్ రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ మూవీని ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తాళ్లూరి నిర్మించారు. ఫస్ట్ గేర్, ట్రైలర్స్, సాంగ్స్‌తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం నవంబర్ 22న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రద్ధా శ్రీనాథ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**ఈ కథలో మిమ్మల్ని ఇంప్రెస్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి?** నేను ఒక ఆర్మీ ఫ్యామిలీలో పుట్టాను. ప్రతి రెండేళ్లకోసారి స్టేట్ షిఫ్ట్ అవుతుంటాము. సహజంగానే నాకు డిఫరెంట్ థింగ్స్ ఎక్స్‌పీరియన్స్ చేయడం ఇష్టం. మెకానిక్ రాకీలో నాది డిఫరెంట్ క్యారెక్టర్. ఇప్పటివరకూ చేయని డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను. ఇది నాకు చాలా ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్. ఒక ఛాలెంజ్ తీసుకొని చేశాను. మాయ క్యారెక్టర్‌ని చాలా ఎంజాయ్ చేస్తూ చేశాను. అలాగే విశ్వక్ తో కలసి నటించడం చాలా ఎక్సయిటెడ్‌గా అనిపించింది.

**మీ పాత్ర ఎలా వుండబోతోంది?** కథలో నా క్యారెక్టర్ కాంట్రిబ్యూషన్ చాలా క్రూషియల్‌గా ఉంటుంది. మెకానిక్ రాకీ జీవితంలో మాయ ఎలాంటి రోల్ ప్లే చేసిందనేది చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఆడియన్స్‌కి చాలా సర్ ప్రైజ్‌లు, ట్విస్ట్‌లు వుంటాయి.

**మీనాక్షితో మీకు కాంబినేషన్ సీన్స్ వున్నాయి?** మాకు కాంబినేషన్ సీన్స్ పెద్దగా లేవు కానీ సెట్స్‌లో చాలా సార్లు కలిశాం. తనది కూడా ఆర్మీ కుటుంబమే. మాకు చాలా సిమిలారిటీస్ వున్నాయి.

**గతంలో మీరు విశ్వక్ చెప్పిన ఓ కథని రిజెక్ట్ చేశారని విన్నాం?** అది ఓ రీమేక్. నిజానికి నాకు రిమేక్ సినిమాలు చేయడం అంత ఇష్టం వుంది. అందుకే ఆ సినిమా చేయడం కుదరలేదు. ఫైనల్‌గా మెకానిక్ రాకీలో విశ్వక్‌తో కలసి పని చేయడం చాలా ఎక్సయిటెడ్‌గా అనిపించింది.

**ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో వర్క్ చేయడం గురించి?** చాలా గ్రాండ్‌గా ఈ సినిమాని తీశారు. టెక్నికల్ గా సినిమా టాప్ నాచ్ వుంటుంది. జేక్స్ బిజోయ్ అద్భుతమై మ్యూజిక్ ఇచ్చారు.

**మీ తొమ్మిదేళ్ల సినీ జర్నీ ఎలా అనిపిస్తోంది?** నాకు ఇండస్ట్రీలో గాడ్ ఫాదర్స్ లేరు. ప్రతి సినిమా ఒక లెర్నింగ్ ఎక్స్ పీరియన్స్‌గా తీసుకొని ముందుకు వెళుతున్నాను. ఈ జర్నీలో హైస్ అండ్ లోస్ వున్నాయి. జెర్సీ తర్వాత పీక్స్ చూశాను. కోవిడ్‌లో సినిమాలు ఆగినప్పుడు అందరిలానే నేనూ భయపడ్డాను. నా సినీ జర్నీ జీవితంలానే అలా ముందుకు సాగుతోంది. హిట్స్, ఫ్లాప్స్‌ని ఒకేలా తీసుకోవడం అలవాటు చేసుకున్నాను. నాకు క్యాలిటీ వర్క్ చేయడం ఇష్టం. అందుకే కొంచెం సెలెక్టివ్‌గా వుంటాను.

**మీ కథ ఎంపిక ఎలా ఉంటుంది?** కథ వచ్చినపుడు అది హిట్టా అవుతుందా లేదా అనేది మన చేతిలో వుండదు. పేపర్ మీద అది ఎంత స్ట్రాంగ్‌గా వుందో చూసుకుంటాను. అలాగే నా క్యారెక్టర్‌కి వున్న ప్రాధాన్యత చూస్తాను. ఒక ఆడియన్‌గా ఎలాంటి సినిమాలు చూడటానికి ఇష్టపడతానో అలాంటి కథలు చేయడానికి ఇష్టపడతాను.



హీరోయిన్ శ్రద్ధా శ్రీనాథ్



సాక్షి మాలిక్ న్యూ లుక్

# 'ఆర్‌ఎపిఒ 22' లాంఛనంగా ప్రారంభం

ఉస్తాద్ రామ్ పోతినేని కథానాయకుడిగా అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న గురవారం ఉదయం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈచిత్రానికి మహేష్‌బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మాతలు. హీరోగా రామ్ 22వ చిత్రమిది. ఆర్‌ఎపిఒ22లో రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారు. హీరో రామ్



పోతినేని, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే మీద చిత్రీకరించిన ముహూర్తపుసన్నివేశానికి దర్శకుడుగోపీచంద్ మలినేని కెమెరా స్విచ్చాన్‌చేయగా, దర్శకుడు హను రాఘవపూడి క్లాప్‌ఇచ్చారు. తొలిసన్నివేశానికి దర్శకుడు వెంకీ కుడుముల గౌరవదర్శకత్వం వహించారు. చిత్ర దర్శకుడు మహేష్ బాబుకు మైత్రీ మూవీమేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి తో పాటు ఆ సంస్థ సీఈవో చెర్రీ, దర్శకులు గోపీచంద్ మలినేని, హను రాఘవపూడి, వెంకీ కుడుముల, శివనిర్వాణ, పవన్ సాధినేని స్క్రిప్ట్ అందజేశారు.

# 'తల' టీజర్ లాంచ్ ఈవెంట్

సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఎన్నో బ్లాక్‌బస్టర్ సక్సెస్‌లు అందుకున్న నిర్మాత ఆర్బీ చౌదరి, ఆయన సమర్పణలో మెగా సూపర్ గుడ్ ఫిలింస్ తల అనే కొత్తచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. తల చిత్రానికి ఎన్ వీ ప్రసాద్, వాకాడ అంజన్ కుమార్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. టాలెంటెడ్ డైరెక్టర్ అమ్మ రాజశేఖర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంతో అమ్మ రాజశేఖర్ వారసుడు అమ్మ రాగిన్ రాజ్ హీరోగా పరిచయం అవుతున్నారు. త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు ఈ సినిమా రెడీ అవుతోంది. తల సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్ హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అమ్మ రాజశేఖర్ మాట్లాడుతూ తల మూవీ టీజర్ మీకు బాగా నచ్చిందని ఆశిస్తున్నాను. మన బాడీకి తల ఎంత ముఖ్యమో నాకు ఈ తలా సినిమా అంతే ఇంపార్టెంట్. నేను నా కెరీర్‌లో దేవుడిగా భావించేది ఆర్బీ చౌదరి గారిని. ఆయన నాకు డ్యాన్స్ మాస్టర్‌గా ఫస్ట్ అవకాశం ఇచ్చారు. ఆయన సినిమాలతోనే నాకు మంచి గుర్తింపు వచ్చింది. ఇప్పుడు ఆర్బీ చౌదరి గారి నిర్మాణంలో మా అబ్బాయి అమ్మ రాగిన్ రాజ్‌ని హీరోగా పరిచయం చేస్తుండటం సంతోషంగా ఉంది. మా అబ్బాయిని వారి అబ్బాయిలా భావించి ఈ అవకాశం ఇచ్చారు. తల లాంటి డిఫరెంట్ స్టోరీని యాక్సెప్ట్ చేసి ప్రొడ్యూస్ చేస్తున్నందుకు ఆర్బీ చౌదరికి కృతజ్ఞతలు చెబుతున్నాను. ప్రేక్షకులు కోరుకునే అన్ని ఎమోషన్స్, ఎలిమెంట్స్ ఉన్న చిత్రమిది. త్వరలోనే గ్రాండ్‌గా మీ ముందుకు తీసుకొస్తున్నాం. మా అబ్బాయి అమ్మ రాగిన్ రాజ్‌కు మీ బ్లెస్సింగ్ అందిస్తారని కోరుకుంటున్నా అన్నారు. నటుడు రోహిత్ మాట్లాడుతూ, తల మూవీలో నా క్యారెక్టర్ గురించి అమ్మ రాజశేఖర్ చెప్పినప్పుడు బాగా నచ్చింది. నాకు కామెడీ ఇష్టం. ఇందులో కామెడీతో పాటు మంచి ఎమోషన్ కూడా ఉంటుంది. అమ్మ రాజశేఖర్ సినిమాల్లో కామెడీ ఎంత కొత్తగా ఉంటుందో మీకు తెలుసు. తల మూవీలోనూ అలాంటి ఎంటర్‌టైన్ మెంట్ చూస్తారు.



ఈ సినిమాతో అమ్మ రాగిన్ రాజ్‌కు మంచి పేరు రావాలని కోరుకుంటున్నా అన్నారు. ఎస్తేర్ మాట్లాడుతూ, తల మూవీలో నటించడం ఒక మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. ఈ సినిమాలో నా క్యారెక్టర్ ఇప్పటిదాకా నేను నటించిన పాత్రలకు భిన్నంగా ఉంటుంది. ఇలాంటి రోల్‌లో నన్ను తీసుకోవడమే సర్ ప్రైజ్ చేసింది. షూటింగ్ అంతా చాలా పాజిటివ్ వైబ్‌తో సాగింది. సినిమా మంచి విజయం సాధిస్తుందని అప్పుడే అనిపించింది. ఎడిటర్ శివ శర్వాణి మాట్లాడుతూ,సూపర్ గుడ్ బ్యానర్‌లో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. సినిమాకు ఫస్ట్ ఆడియెన్ ఎడిటర్ అంటారు. తల మూవీని నేను ఫస్ట్ ఆడియెన్‌గా చూసినప్పుడు ఎంతో థ్రిల్ ఫీలయ్యానుఅన్నారు. హీరో అమ్మ రాగిన్ రాజ్ మాట్లాడుతూ, నేను హీరోగామారినప్పటి నుంచే ప్రేక్షకులే నాకు అన్నీ అనుకున్నాను. వాళ్లు ఎలా ఉండాలని కోరుకుంటారో అలా ఉంటాను. నాన్న తల మూవీ కథ చెప్పినప్పుడు సినిమా, నా క్యారెక్టర్ ఎలా ఉండబోతుందో నేను మనసులో ఊహించుకున్నాను అన్నారు.

# 'ఎం4ఎం' హిందీ ట్రైలర్ రిలీజ్

మూవీ మేకర్ మోహన్ వడ్లపట్ల తెరకెక్కింది. ఈ సస్పెన్స్ థ్రిల్లర్. మును పెన్నడూ ఎరుగని సైకోని ప్రేక్షకులు చూడబోతున్నారని, మర్డర్ మిస్టరీ ఒక సెన్సేషన్ కాబోతుందని ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఒడిశా సూపర్ స్టార్ సంబీట్ ఆచార్య, అమెరికన్ హీరోయిన్ జో శర్మ లకు ప్యాన్ ఇండియా స్కేల్‌లో కొత్త అధ్యాయం మొదలవుతుందని చెబుతున్నారు. బ్యానర్: మోహన్ మీడియా క్రియేషన్స్, ఇన్ అసోసియేషన్ విత్ ఎంసివిన్ గ్రూప్ యుఎస్ఎ. తారాగణం: జో శర్మ (ప్రధాన నటి), సంబీత్ ఆచార్య (ప్రధాన నటుడు), శుభలేఖ సుధాకర్, సత్య కృష్ణ, ఎంఆర్‌సి వడ్లపట్ల, పసునూరి శ్రీనివాస్, సాంకేతిక సిబ్బంది: కథ: మోహన్ వడ్లపట్ల, రాహుల్ అడబాల, జో శర్మ, స్క్రీన్ ప్లే: మోహన్ వడ్లపట్ల, రాహుల్ ఆడబాల,దర్శకత్వం: మోహన్ వడ్లపట్ల డైలాగ్స్: శ్రీచక్ర మల్లికార్జున, సంగీతం: వసంత్ ఇసాయిపెట్టై డిఒపి: సంతోష్ షానమోని, ఎడిటింగ్: పవన్ ఆనంద్, మిక్సింగ్: విష్ణు వర్ధన్ కాగిత, కార్తికేయ స్టూడియో, డిఐ: రత్నాకర్ రెడ్డి, కలర్ లాజిక్స్,సౌండ్ డిజైనర్: సాగర్, దర్శకత్వ శాఖ: రాహుల్ అడబాల, శ్రీచక్ర మల్లికార్జున, హరి కిషన్, సుభాష్ సిరిపెల్లి, గోవింద్, రాజు, వెంకట్, వంశీ పిఆర్ఒ: పర్వతనేని రాంబాబు, కడలి రాంబాబు, దయ్యాల అశోక్.

కెక్కించిన ఎం4ఎం మూవీ దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో ఈ మూవీ హిందీ ట్రైలర్ ప్రతిష్టాత్మక గోవా ఇంటర్నెషనల్ ఫిలిం ఫెస్టివల్ (గోవా ఐఎఫ్ఎఫ్ఐ)లో విడుదల కానుంది. ఈ నెల 23న సాయంత్రం 7 గంటలకు గోవా ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో ప్రెసిడెంట్ ఐఎంపిపిఎ, వైస్ ప్రెసిడెంట్, దేశ విదేశీయ సినీప్రముఖుల సమక్షంలో హిందీ ట్రైలర్ లాంచ్ చేయబోతోంది చిత్రయూనిట్. ఈ సందర్భంగా ఈ మూవీ దర్శక నిర్మాత మోహన్ వడ్లపట్ల మీడియాతో మాట్లాడుతూ, ఎం4ఎం సబ్జెక్ట్ యూనివర్సల్ అని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సినీప్రేక్షకులు మా ఎం4ఎం మూవీని చూసి థ్రిల్ అవుతారని చెప్పారు. మోటివ్ ఫర్ మర్డర్ తెలిసినప్పుడు మైండ్స్ బ్లో అవుతాయని, అనూహ్యమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ నేను మీ అందరికీ అందించబోతున్నాను అంటూ తెలిపారు. త్వరలోనే ఐదు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్టు తెలిపారు. తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళం భాషలలో తెర



# మమ్ముట్టి పాన్ ఇండియా ప్రాజెక్ట్ శ్రీలంకలో షూటింగ్

మలయాళ సినిమా చరిత్రను తిరగరాయడానికి సిద్ధంగా ఉన్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ సూపర్ స్టార్ మోహన్ లాల్ జ్యోతి ప్రజ్వలనతో అధికారికంగా ప్రారంభమైంది. మహేష్ నారాయణన్ దర్శకత్వం వహిస్తున్న ఈ మల్టీస్టారర్ చిత్రం రెండు దశాబ్దాల తర్వాత మమ్ముట్టి, మోహన్‌లాల్‌లను స్క్రీన్స్‌పైకి తీసుకువచ్చింది. ఈ లెజెండ్స్‌తో పాటు ప్రముఖ స్టార్స్ ఫహద్ ఫాసిల్, కుంచాకో బోబన్, నయనతార తదితరులు ఉన్నారు. ఇది పాన్ ఇండియా మోస్ట్ ఎవైటెడ్ ప్రాజెక్ట్‌లలో ఒకటిగా నిలిచింది. మోహన్ లాల్ అంతకుముందే శ్రీలంక చేరుకున్నారు. ఇటీవల మమ్ముట్టి, కుంచాకో బోబన్ చేరడంతో, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం దాని నిర్మాణాన్ని ప్రారంభించింది. వేడుకలను సహ నిర్మాతలు సుభాష్ జార్జ్ మాన్యువల్ స్విచ్ ఆన్ చేయగా, సి.ఆర్.సలీం తొలి క్లాప్ ఇచ్చారు. మోహన్‌లాల్‌తో పాటు, రాజేష్ కృష్ణ, సలీం షార్జా, అనురా మథాయ్, తేజస్ థంపి దీప ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు. సహ నిర్మాతలు సి.ఆర్.సలీం, సుభాష్ జార్జ్ మాన్యుయెల్‌లతో కలిసి ఆంటో జోసెఫ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహేష్ నారాయణన్ కథ అందించారు. రాజేష్ కృష్ణ, సి.వి. సారథి ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. రాంజీ పనికర్, రాజీవ్ మీనన్, డానిష్ హుస్సేన్, షాహీన్ సిద్ధిక్, సనల్ అమన్, రేవతి, దర్శన రాజేంద్రన్, సెరీన్ షిహాబ్, మద్రాస్ కేఫ్, పఠాన్ సినిమాలలో అలరించిన ఆర్టిస్ట్ డైరెక్టర్ ప్రకాష్ బెలవాడి వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ బాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ మనుష్ నందన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ప్రొడక్షన్ డిజైన్ జోసెఫ్ నెల్లికల్, మేకప్ రంజిత్ అంబాడి, కాస్ట్యూమ్స్ ధన్య బాలకృష్ణన్, ప్రొడక్షన్ కంట్రోల్ డిక్సన్ పొడుతాస్. లీను ఆంటోని చీఫ్ అసోసియేట్ డైరెక్టర్‌గా, ఫాంటమ్ ప్రవీణ్ అసోసియేట్ డైరెక్టర్‌గా ఉన్నారు. శ్రీలంక, లండన్, అబుదాబి, అజర్‌బైజాన్, థాయ్‌లాండ్, విశాఖపట్నం, హైదరాబాద్, ఢిల్లీ , కొచ్చితో సహా పలు లొకేషన్‌లలో 150రోజుల పాటు ఈ చిత్రాన్ని చిత్రీకరించనున్నారు. తివివి మెగా మీడియా ద్వారా డిస్ట్రిబ్యూట్ చేయనున్నారు.



నటీనటులు: మోహన్ లాల్, మమ్ముట్టి, ఫహద్ ఫాసిల్, కుంచాకో బోబన్, నయనతార, రాంజీ పనికర్, రాజీవ్ మీనన్, డానిష్ హుస్సేన్, షాహీన్ సిద్ధిక్, సనల్ అమన్, రేవతి, దర్శన రాజేంద్రన్, సెరీన్ షిహాబ్, ప్రకాష్ బెలవాడి దర్శకత్వం: మహేష్ నారాయణన్, నిర్మాత: ఆంటో జోసెఫ్, సహనిర్మాతలు: సి.ఆర్ సలీం, సుభాష్ జార్జ్ మాన్యువల్, సినిమాటోగ్రాఫర్: మనుష్ నందన్, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: రాజేష్ కృష్ణ, సి.వి. సారథి, ప్రొడక్షన్ డిజైన్: జోసెఫ్ నెల్లికలా పీఆర్వో: వంశీ శేఖర్.

# సివిల్ సప్లై హమాలీల కూలీరేటు రూ.28కి పెంపు

## - మంత్రి నాదెండ్లకు కృతజ్ఞతలు కార్మికులు



మంత్రి నాదెండ్ల మనోహర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న ముఠాకార్మిక నేతలు

**విజయవాడ, నవంబర్ 21, ప్రభాత'వార్త' :** సివిల్‌సప్లైస్ హమాలీల కూలీరేటు రు.25 నుండి రు.28కి పెంచుతున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. తద్వారా 5791 మందికి లబ్ధి కలుగుతుందని మంత్రి నాదెండ్ల వెల్లడించారు. సివిల్‌సప్లైస్ ముఠా కార్మికులకు భవిష్యత్తులో మరింత మేలు జరిగేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని హామీనిచ్చిన మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. దీనిపై సివిల్ సప్లైస్ హమాలీల ముఠా యూనియన్ జెఏసి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. హమాలీల కూలీ రేటు పెంచాలని జెఏసి నాయకులు చేసిన అభ్యర్థన మేరకు సివిల్ సప్లైస్ శాఖ ముఠా కార్మికుల జెఏసి నేతలతో వెలగపూడి సచివాలయంలో తన చాంబర్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం సమావేశంలో చర్చించారు. చర్చల అనంతరం వారికి రు.28కి అంటే 3 రూపాయలు పెంచేందుకు మంత్రి అంగీకరించారు. ఈ సందర్భంగా జెఏసి నాయకులు నాదెండ్ల దృష్టికి పలు సమస్యలను తీసుకురాగా సావధానంగా విన్న నాదెండ్ల మరో సమావేశంలో వారి సమస్యలపై లోతుగా చర్చించి పరిష్కరిస్తామని వివరించారు. దీంతో జెఏసి నాయకులు హర్షం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో వున్నా హమాలీలకు కూలీ రేటు పెంచిందని తెలిపారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమీ షనర్ వీరపాండ్యన్, ఎండి మన్‌వీర్ జిల్లాని, సిఐటియుసి గౌరవాధ్యక్షులు ఉమామహేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి ఉదయ్ భాస్కర్ రావు, రాష్ట్ర నాయకులు శేఖర్, శివ శంకర్, పివి యోహాన్, ఏఐటియుసి రాష్ట్రాధ్యక్షులు చిన్న ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య, ఉప ప్రధాన కార్యదర్శి రావుల అంజిబాబు, రాష్ట్ర నాయకులు కోట్ల, దాసు, బండారు శ్రీనుబాబు, భాష, లక్ష్మణ్‌రావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిలో గురు దక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు



హైకోర్టు జస్టిస్ గోపాలకృష్ణ దంపతులకు దుర్గమ్మచిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 21, ప్రభాత'వార్త' :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానం మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ గురు దక్షిణామూర్తి వారికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. - కార్తీకమాస సహస్ర దీపార్చన సహస్ర లింగ అర్చనలు : ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం కార్తీకమాస వేదోక్తంగా పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశ దీపం వెలిగించి, సహస్ర దీపార్చనలు నిర్వహించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కార్తీక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఒ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఈవో కెఎస్ రామారావు ప్రకటించారు. - 29న భక్తులకు శ్రీ మల్లేశ్వరుని అన్నాభిషేక ప్రసాద వితరణ క్రతువు : దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ఈనెల 29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు 25కేజీల అన్నాభిషేకం నిర్వహిస్తామని ఈవో కెఎస్ రామారావు తెలిపారు. అదేరోజు సాయంత్రం ప్రదోష హారతుల అనంతరం భక్తులకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ప్రాంగణంలో 500 మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు కార్తీకమాస ఉత్సవాలకు పూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు.

- కూచిపూడి నృత్యనీరాజనం: కనకదుర్గమ్మకు గురువారం శ్రీ అభినయ నాట్య అకాడమీకి చెందిన కెవి జ్యోతి గురుత్వంలో శిష్యబృందం హేమబిందు దీపిక, నాగదుర్గ, స్నేహశ్రీ, వాగ్మశ్రీ, ధనలక్ష్మి హేమశ్రీ జ్యోతితనమయిశ్రీ, కృతి, తన్వి, ఉష, అవంతిక, వేదమహి, యశశ్రీ, కనిష్క, ప్రజ్వల, దీక్షిత, వాత్సల్య, హర్షిణి, చైత్ర, వర్ధన రితు శ్రిగ్ధ,

అధితి, మౌతిక, దీక్ష లు వినాయకకవుతం, కామాక్షి స్తుతి, ఆనంద నర్తన, లింగాష్టకం, అంబా శాంభవి, శివాష్టకం, నటేశా కవుతం, పూజానృత్యం, అయిగిరి తదితరులు కూచిపూడి నృత్య నీరాజనమర్పించి భక్తుల మన్ననలందుకున్నారు. - దుర్గమ్మ సేవలో విఐపిలు: దుర్గమ్మను గురువారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణ దంపతులు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# మాజీ సర్పంచ్ కుటుంబీకుల కిడ్నాప్ కేసులో ఏడుగురు అరెస్ట్

## - వందకోట్లు కొట్టేయాలనే ఆశతో కోటి రూపాయల సుపారీ :పలమనేరు డిఎస్పీ ప్రభాకర్



.కిడ్నాపర్ల అరెస్ట్ చూపుతున్న డిఎస్పీ ప్రభాకర్, సిఐ మల్లేష్ యాదవ్

**కుప్పం, నవంబర్ 21 ప్రభాతవార్త** తమ వద్ద రైస్ పుల్లింగ్ ద్వారా వచ్చిన సుమారు వంద కోట్ల రూపాయలు ఉన్నాయని అవి రెండువేల నోట్లని వాటిని మార్చేందుకు యాభై శాతం కమీషన్ ఇస్తానని ఓ వ్యక్తి పేర్కొనగా నిజంగా అతని కుటుంబం వద్ద వంద కోట్ల రూపాయలు ఉంటాయని భావించి మాజీ సర్పంచ్ కుటుంబీకుల్ని ఐటి అధికారుల పేరిట బెదిరించి కిడ్నాప్ చేసిన ఏడుమంది నిందితులను అరెస్ట్ చేసినట్లు పలమనేరు, కుప్పం ఇన్‌చార్జ్ డిఎస్పీ ప్రభాకర్ పేర్కొన్నారు. నిందితుల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా ఉన్నట్లు తెలిపారు. గురువారం స్థానిక రూరల్ సర్కిల్ కార్యాలయంలో రూరల్ సిఐ మల్లేష్ యాదవ్‌తో కలసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామకుప్పం మండలం పెద్దకురబలపల్లికి చెందిన మాధవమ్మ గోవిందప్ప గతంలో సర్పంచ్‌గా ఉన్నారు. గోవిందప్ప సోదరుడైన జయ రఘురాం తమ వద్ద రైస్ పుల్లింగ్ ద్వారా వచ్చిన సుమారు వంద కోట్ల రూపాయల నిధులు ఉన్నాయని వీటిని మార్చాలని బెంగళూరుకు చెందిన స్వర్ణలతతో చర్చించాడన్నారు. అయితే కమీషన్ విషయంలో వారి మధ్య ఒప్పందం కుదరలేదన్నారు. తదనంతరం బెంగళూరుకు చెందిన స్వర్ణలత, నవీన్, రామకుప్పం మండలం జవుకుపల్లికి చెందిన సుబ్రమణ్యంలు తిరుపతికి చెందిన అరుణ్‌కుమార్ అనే వ్యక్తికి కోటి రూపాయల సుపారీ ఇచ్చి కిడ్నాప్‌కు ప్రయత్నించారన్నారు. ఈనెల 14వతేది అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు గోవిందప్ప ఇంటికి చేరుకుని తాము ఐటి అధికారులమని చెప్పి వారిని బెదిరించి మాధవమ్మ, గోవిందప్పతో పాటు గోవిందప్ప తండ్రి సిద్ధప్ప, తల్లి గంగమ్మ, పెద్దమ్మ అయిన సుబ్బమ్మ, భార్య మాధవి, కుమారుడు పునీత్‌కుమార్, సోదరుడి కుమారుడు సోమశేఖర్‌లను కిడ్నాప్ చేసి కార్లలో తరలిస్తూ పోలీసులను చూసి పారిపోయారన్నారు. గురువారం బందార్లపల్లి సర్కిల్‌లో నిందితుల్లో ముగ్గురిని, అన్నవరం సర్కిల్‌లో నలుగురు నిందితులను అరెస్ట్ చేశామన్నారు. ఈ కిడ్నాప్ కేసులో మొత్తం 12మంది నిందితులు ఉన్నారన్నారు. అరెస్ట్ చేసిన ఏడుమందిలో జవుకుపల్లికి చెందిన సుబ్రమణ్యం (39) బెంగళూరుకు చెందిన నవీన్‌కుమార్ (39), పులిచెర్ల మండలం కమ్మపల్లికి చెందిన వట్టికుంట అరుణ్‌కుమార్ (31) కడపజిల్లా ఎర్రగుంట్లకు చెందిన మంగపట్నం వరప్రసాద్ (50), షేక్ ఖాదర్ బాషా (33), పఠాన్ మదార్ వలీ (52)లు ఉన్నారన్నారు. మూడు వాహనాలు సీజ్ చేశామన్నారు. మరో ఐదుమంది పరారీలో ఉన్నారన్నారు. పట్టుబడిన నిందితుల్లో పలువురిపై కడపజిల్లా సంబేపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసులు ఉన్నాయన్నారు. నిందితుల్లో కొందరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులని తెలిపారు. గుప్త నిధులు, రైస్ పుల్లింగ్ వంటి వాటితో సులువుగా డబ్బు పొందాలని ఆశపడి అలాంటి వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోరాదని సూచించారు. అలా ఎవరైనా వ్యవహరిస్తే 1930నెంబరుకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు వెంకట మోహన్, శ్రీనివాసులు, నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ

## - ఎంస్సార్సీపీ పార్టీ తరపున పద్దుల కమిటీకి నామినేషన్ వేసిన పెద్దిరెడ్డి

**విజయవాడ,.నవంబరు 21.ప్రభాతవార్తప్రతినిది:** ప్రజాపద్దుల కమిటీ(పీఏసీ) సభ్యత్వానికి వైకాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ వేసారు.ప్రజాపద్దుల కమిటీ(పీఏసీ) చైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ కొనసాగుతోంది. తాజాగా పీఏసీ చైర్మన్ పదవికి నామినేషన్ వేయాలని వైఎస్సార్సీపీ నిర్ణయం తీసుకుంది. వైఎస్సార్సీపీ తరఫున ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ వేశారు. ఇదే సందర్భంలో ఎన్డీఏ కూటమి సభ్యుల్లోనే పద్దుల కమిటీకి చైర్మన్ పదవి ఇచ్చే దిశలో ఆలోచన జరుగుతుందని సమాచారం.,అదే జరిగితే ఎంఎల్ఏ పులవర్తి ఆంజనేయులకు ఈ పదవి దక్కే అవకాశం ఉందంటున్నారు.పీఏసీ సభ్యత్వానికి నామినేషన్ దాఖలు చేసేందుకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అసెంబ్లీ సెక్రటరీ జనరల్ కార్యాలయానికి వచ్చారు. క్యాబినెట్ హోదా కలిగిన పీఏసీ చైర్మన్ ఎన్నికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ప్రతిపక్షపార్టీ సభ్యుడికి పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వటం ఆనవాయితీగా వస్తున్న ప్రక్రియ. ప్రతిపక్ష హోదా లేకపోవడంతో పీఏసీ ఛైర్మన్ ఎవరికి దక్కుతుందనే దానిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. పీఏసీ సభ్యత్వానికి నామినేషన్ దాఖలు చేసేందుకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అసెంబ్లీ ప్రాంగణానికి వచ్చారు.ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి మద్దతుగా తంబాళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారాకానాథ్ రెడ్డి, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ అసెంబ్లీ ప్రాంగణానికి వచ్చారు. ఎమ్మెల్యేలుగా ప్రమాణ స్వీకారం తర్వాత 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తూ వస్తున్నారు. పీఏసీ కావాలంటూ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు ఇవాళ అసెంబ్లీకి రావడం గమనించదగిన అంశం.పీఏసీ ఎన్నికపై (శితిది స్ట్రిప్పు) ఎన్డీఏ పక్షాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. పీఏసీ ఎన్నికలో సంఖ్యాబలం ప్రకారం వెళ్లాలని ఎన్డీఏ పక్షాలు నిర్ణయించాయి. పీఏసీ సభ్యత్వానికి ఎన్డీఏ తరపున తొమ్మిది మంది ఎమ్మెల్యేలు నామినేషన్ దాఖలు చేశారు. అలాగే వైసీపీ తరపున పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి నామినేషన్ వేశారు. తొమ్మిది నామినేషన్‌లు మాత్రమే దాఖలైతే పీఏసీ ఎన్నిక ప్రక్రియ ఏకగ్రీవం కానుంది. పీఏసీలో ఉండాల్సిన సభ్యులకంటే ఒక నామినేషన్ ఎక్కువ దాఖలు కావటంతో పీఏసీ ఛైర్మన్ ఎన్నిక రసవత్తరంగా మారింది. ఎన్డీఏ నుంచి 9 మంది, వైసీపీ నుంచి ఒకటి కలిపి మొత్తం 10 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఒక్కో పీఏసీ సభ్యత్వానికి దాదాపు 20 మంది ఎమ్మెల్యేలు బలం అవసరం. నామినేషన్ దాఖలు చేసిన వైసీపీకి ప్రస్తుతం 11 మంది మాత్రమే సభ్యులు ఉన్నారు. తొమ్మిది మంది సభ్యులు పీఏసీకి ఎన్నికై వెళ్తారు. తరువాత ప్రతిపక్షం నుంచి ఎవరైనా సభ్యుడు వస్తే అతడికి చైర్మన్‌గా నిర్ణయించి బాధ్యతలు అప్పచెబు తారు. కానీ.. టీడీపీ, జనసేన, బీజేపీ నుంచి తొమ్మిది మంది..

వైసీపీ నుంచి ఒకరు నామినేషన్ వేయడంతో ఎన్నిక అనివార్యంగా మారింది. అయితే పీఏసీ సభ్యుడిగా ఎన్నిక కావాలంటే 19.44 ఓట్లు రావాల్సి ఉంది. అంటే సుమారు 20 ఓట్లు అవసరం అవుతాయి. అయితే ఇప్పుడు వైసీపీ వద్ద ఉన్న సంఖ్యాబలం కేవలం 11 మాత్రమే కావడంతో వైసీపీ నుంచి సభ్యుడు ఎన్నిక కాని పక్షంలో.. మొత్తం కూటమి నుంచి పీఏసీకి ఎన్నికయ్యే అవకాశం ఉంది. అప్పుడు ఈ తొమ్మిది మందిలో పీఏసీ చైర్మన్ పదవి ఎవరికి ఇవ్వాలనే దానిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

# ఎన్టీపిసి, గ్రీన్ ఎనర్జీ మధ్య ఒప్పందం

## ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీతో సత్ఫలితాలు,పునరుత్పాదక విద్యుత్ రంగానిదే భవిష్యత్ - సిఎం చంద్రబాబు



సీఎం చంద్రబాబు సమక్షంలో న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ,ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ మధ్య ఒప్పందం

**విజయవాడ నవంబర్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ రంగానికి మహర్దశ ప్రారంభమైంది. మహారత్నలో ఒక్కటైన ఎన్టీపీసీ సంస్థ తన ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆధ్వర్యాన ఈ రంగంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు గురువారం ఏపీ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎన్ఆర్ఈడీసీఏపీ) ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఎన్జీఈఎల్) మధ్య ఒప్పందం జరిగింది. రాష్ట్రానికి భారీ లబ్ధిఈ ఒప్పందం అమలులోకి రావడం ద్వారా రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు నెలకొల్పేందుకు రూ. 1,87,000 కోట్ల పెట్టుబడి ఎన్జీఈఎల్ పెట్టనుంది. దీని ద్వారా దాదాపు రాష్ట్రంలో 1,06,250 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంది. అలాగే రానున్న 25 సంవత్సరాల కాలంలో దాదాపు రూ.20,620 కోట్ల లబ్ది రాష్ట్రానికి వివిధ రూపాల్లో చేకూరనుంది. ముఖ్యమంత్రిఈ ఒప్పందం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఈ జాయింట్ వెంచర్ ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామి చేసే క్రమంలో కీలక అడుగు అన్నారు. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి పునరుత్పాదక విద్యుత్ రంగ ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. భవిష్యత్ అంతా పునరుత్పాదక విద్యుత్ రంగానిదేనని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ఫస్ట్ ఫేజ్ ను 2027 ఏప్రిల్ మే నాటికి పూర్తి చెయ్యాలని సిఎం తెలిపారు. కాలుష్య రహిత ఇంధన వనరుల ఉత్పత్తికి కృషి చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా వచ్చే ఐదేళ్లలో 78.50 గిగావాట్ల సౌరశక్తి, 35 గిగావాట్ల పవన శక్తి, 22 గిగావాట్ల పంప్డ్ స్టోరేజీ, 1.50 ఎంఎంటీపీఏ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ఈ లక్ష్యంతో రాష్ట్ర ఇంధన మౌలిక అవసరాలు తీరడమే కాకుండా, రాష్ట్రానికి భారీగా ఆదాయం సమకూరుతుందన్నారు. పునరుత్పాదక ఇంధన రంగం విషయంలో ఎంతో నిబద్ధతతో, ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని, ఈ విషయంలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలుపుతామని అన్నారు. ప్రాజెక్టుల రాకతో ప్రాంతాల అభివృద్ధిఎన్జీఈఎల్ - ఎన్ఆర్ఈడీసీఏపీ సంయుక్త భాగస్వామ్యంతో 25 గిగావాట్ల సామర్థం వున్న సౌర, పవన, హైబ్రిడ్ సిస్టమ్‌ల ఇంధన ప్రాజెక్టులు అభివృద్ధి చేయాలని ఎన్టీపీసీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇది గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ మిథనాల్ వంటి ఉత్పన్నాలను తగిన పద్ధతుల ద్వారా 0.5 లీలీగశితి(మిలియన్ మెట్రిక్ టన్ పర్ యానం) ఉత్పత్తి చేయడంపై దృష్టి సారిస్తుంది. అదనంగా, రాష్ట్రంలోని అనువైన ప్రదేశాలలో 10 గిగావాట్ల సామర్థ్యంతో పంప్డ్ హైడ్రో ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని యోచిస్తోంది. ఈ జాయింట్ వెంచర్‌తో పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు రావడమే కాకుండా, ప్రాజెక్ట నిర్మాణ ప్రాంతాల రూపురేఖలు మారతాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఒప్పందం కార్యక్రమంలో

ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ఎన్టీపీసి గ్రీన్ మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్ గురుదీప్ సింగ్, ఎన్జీఈఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్. సారంగపాణి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, ట్రాన్స్ కో, జెన్ కో అధికారులు ఉన్నారు.

# మహిళా రిజర్వేషన్‌లు అమలుచేయాలి

## భారత జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన



నర్సాపూర్ సిపిఐ కార్యాలయంలో జరిగిన మహిళా సమాఖ్య మహసభలో మాట్లాడుతున్న భారత జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన తదితరులు

**నర్సాపూర్ నవంబరు 21. ప్రభాతవార్త:** షరతులు లేకుండా మహిళా రిజర్వేషన్‌లు అమలు చేయాలని భారత జాతీయ మహిళా అధ్యక్షురాలు సృజన అన్నారు. గురువారం నర్సాపూర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ అనుభంద భారత జాతీయ మహిళా సమాఖ్య 22 వ మహిళ సభలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన మాట్లాడుతూ మహిళల పై దాడులు అధికమవుతున్న తరుణంలో ఎక్కడ అఘాయిత్యాలు జరిగితే అక్కడ మహిళా సభ్యుల అధ్వర్యంలో ధర్నాలు, పోరాటాలు చేసి పరిష్కారం చేయబడుతుందన్నారు. అంతేగాక ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాల పై ఉధ్యమించే సత్తా కలిగిన ఉన్నదన్నారు. ఈ మహిళా సమాఖ్యలో సభ్యత్వం తీసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయని తెలిపారు. ఈమేరకు మూఢనమ్మకాలు, మోసపూరిత రాజకీయాల పై సమరశంఖరావం పూరించవచ్చని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు, ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అమలు చేయనందున ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూలదోసి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని తెలిపారు.కాగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీలు వృద్ధాప్య, వికలాంగుల పించన్‌లు పెంచుతామని ఇప్పటి వరకు పెంచలేదని, మహిలక్ష్మి పథకం ఏమైందని, రుణ మాఫీ ఎంతవరకు వచ్చిందని ఈ హామీలన్ని అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేనందున ప్రభుత్వాన్ని నిలదీయవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వీటినన్నింటిని నిలదీయడానికి మహిళా సమాఖ్యలో ఒక నాయకురాలు ఉండాలన్నారు ఈ నాయకురాలు అధ్వర్యంలో గ్రామగ్రామాన మహిళా సమాఖ్య కమిటీలు ఏర్పాటు చేసి తద్వార ధర్నాలు, పోరాటాలు చేయాలని ఆమె పిలుపు నిచ్చారు.ఈ మేరకు గతంలో మహిళా సమాఖ్య పోరాట ఫలితంగానే ఇప్పుడున్న మహిళలకు రిజర్వేషన్‌లు కొన్ని పథకాలు అమలు చేసుకున్నామని తెలి పారు. ఈ మేరకు మహిళలందరు భారత జాతీయ మహిళా సమాఖ్యలో సభ్యులుగా చేరాలని అన్నారు. ఇందులో చేరిన సభ్యులకు ఈ నెల 23 న హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో మహిళా సమాఖ్య అధ్వర్యంలో మహిళా సదస్సు ను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. మహిళా సమాఖ్య సభ్యులందరు అదిక సంఖ్యలో ఈ సదసులో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో భారతజాతీయ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఫైమీదాబేగం, జిల్లా నాయకురాలు విజయలక్ష్మి, మెదక్ జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి టిఎం కాలేఖ్, సిపిఐ నాయకులు నాగరాజు, సాయిలు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# అమీన్‌పూర్ మున్సిపాలిటీలో ఎసిబి సోదాలు

## ఇంటి నంబర్ కేటాయింపునకు లంచం అడిగిన గత పంచాయతీ కార్యదర్శి సచిన్

## లంచం ఇస్తూ విడియో తీసిన వ్యక్తి ఎసిబికి ఫిర్యాదు

## అతడిని అదుపులోకి తీసుకున్న ఎసిబి అధికారులు



ఎసిబి అధికారులు అదుపులోకి తీసుకున్న సచిన్

**అమీన్‌పూర్, నవంబరు 21, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఎసిబి మెదక్ జోన్ డిఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో అధికారులతో కలిసి గురువారం సోదాలు నిర్వహించారు.

గ్రామాల రికార్డులను పరిశీలిం చడంతో పాటు ఐలాపూర్‌నకు సంబంధించిన పలు పర్మిషన్‌లపై వచ్చిన ఫిర్యాదులు ఆధారంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో గతంలో ఐలాపూర్ పంచాయతీ కార్యదర్శి అయిన సచిన్‌ను అదుపులోకి తీసుకొని విచారించి లంచం తీసుకున్నట్లు నిర్ధారిం చారు. ఐలాపూర్ పంచాయతీ ఇటీవలే అమీన్ పూర్ మున్సి పాలిటీలో విలీనం అయింది.

తలారి మల్లేష్ ఇంటి నంబర్ కోసం గత పంచాయతీ కార్యదర్శి సచిన్‌ను ఆశ్రయిం చగా మల్లేష్‌తో రూ. 25 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. తొలి విడతగా రూ. 10 వేలిచ్చాడు. మరో రూ.15 వేలు ఇ స్తూ విడియో తీసాడు. ఆ ఆధారంగా సెప్టెంబర్‌లో ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన ఎసిబి అధికారులు సచిన్‌ను విచారించి అతడిని ఇంటి వద్ద అదుపులోకి తీసుకున్నారు.

# 7న 'రాష్ట్రవ్యాప్త ఆటో బంద్': జెఎసి

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 21, ప్రభాతవార్త:** 11 యేళ్లుగా పెం డింగ్‌లో ఉన్న ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ డిమాండ్ చేస్తూ డిసెంబరు 7న 'రాష్ట్రవ్యాప్త ఆటోబంద్' నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఆటోడ్రైవర్స్ యూని యన్స్ జెఎసి కన్వీనర్ బి.వెంకటేశం తెలిపారు. ఆదే రోజున రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మంది ఆటో డ్రైవర్లు ర్యాలీ నిర్వహిస్తారని, భారీ బహిరంగ సభ చేపడతామని

# యువతకు అనేక ఉద్యోగ అవకాశాలు

## మహేశ్వరం నియోజకవర్గం మామిడిపల్లి హార్డ్‌వేర్ పార్కులో వేలాదిమందికి ఉద్యోగాలు

## రఘువంశీ ఎయిరోస్పేస్ యూనిట్ తయారీ కేంద్రానికి శంకుస్థాపన

## ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు




**మహేశ్వరం, నవంబరు 21, ప్రభాతవార్త:** గత దశాబ్దన్నర కాలంలో ఎయిరోస్పేస్‌లో ఉద్యోగులకు అపారమైన ఉద్యోగ అవకాశాలు వచ్చాయని ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గం లోని మామిడిపల్లి గ్రామంలోని హార్డువేర్ పార్కులో రఘువంశీ ఏరోస్పేస్ తయారీ యూనిట్ కేంద్రాన్ని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, చైర్మన్ రఘు వంశీ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..మహేశ్వరం నియోజకవర్గంలో హార్డ్ వేర్ పార్క్, ఫ్యాబ్ సిటీ, ఫోర్త్ సిటీ అనేక అంతర్జాతీయ కంపెనీలు ఉన్నాయని అందువల్ల స్థానిక యువతీ యువకులకు బోలెడన్నీ ఉద్యోగ, ఉపాధి అవకా శాలు దొరుకు తాయని ఆయన చెప్పారు. ఆయా కంపెనీలకు తగినట్లు యువకులు స్కిల్స్ డెవెలప్‌మెంట్ చేసుకోవాలని ఆయన సూచించారు. మహేశ్వరం నియోజకవర్గం ప్రాంతాన్ని ఇతర ప్రాంతాలకు దీటుగా తీర్చిదిద్దడానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనులు చురుకుగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. తద్వారా ఈ ప్రాంతం తో పాటు ఇక్కడి భూముల ధరలు విపరీతంగా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు.అనంతరం సంస్థ చైర్మన్ రఘువంశీ మాట్లాడుతూ.. రఘువంశీ ఏరోస్పెస్ ను 20 ఏళ్ల క్రితం 10 మంది ఉద్యోగులతో తన తండ్రి ప్రారంభించారని నేడు 2 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా సంస్థ ఎదగటం గర్వంగా ఉందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో టీఎస్ ఐఐసి ఎండి విష్ణువర్ధన్ రెడ్డి, ఏరోస్పెస్, డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్, డి ఆర్ డి ఓ శాస్త్రవేత్త యు. రాజబాబు, భారత్ బయోటిక్ సిఐఐ, ఈడి చైర్మన్ సాయి ప్రసాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు జంగారెడ్డి, కృష్ణానాయక్, మదన్ పాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఆదిళ్ల జంగయ్య, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చైనా వరల్డ్ టూర్‌లో భారత్ శుభారంభం

## బ్యాడ్మింటన్ టోర్నీలో మెరిసిన షట్లర్లు

**ఢిల్లీ:** చైనా ఓపెన్ మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ షట్లర్లు మెరిశారు. బరిలోకి దిగిన వారందరూ విజయాన్ని అందుకున్నారు. ఇందులో భాగంగా మహిళల సింగిల్స్‌లో రైజింగ్ స్టార్ మాళవిక బన్సోద్, ప్రపంచ మాజీ నంబర్ వన్ పీవీ సింధు, పురుషుల సింగిల్స్‌లో భారత్ నంబర్ వన్ లక్ష్యసేన్ శుభారంభం చేశారు. ఫలితంగా వీరంతా ప్రిక్వార్టర్ ఫైనల్లోకి, ఫైనల్లోకి దూసుకెళ్లారు. పురుషల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ, మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ



ద్వయం కూడా గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టాయి. ఇక ఈ టోర్నీలో ప్రపంచ 36వ ర్యాంకర్, భారత్ రైజింగ్ స్టార్ మాళవిక బన్సోద్ సంచలన విజయం అందుకుంది. ప్రపంచ 21వ ర్యాంకర్, డెన్మార్క్‌కు చెందిన లైన్ హోమార్క్ జార్స్‌ఫెల్డ్‌తో జరిగిన మ్యాచ్‌లో మాళవిక 20-22, 23-21, 21-16తో గెలుపొందింది. 74 నిముషాల పాటు జరిగిన ఈ పోరులో మాళవిక తొలి గేమ్‌ను కోల్పోయినా, అందోళన చెందకుండా అడి అ తర్వాత రెండు గేముల్లో నెగ్గి ముందంజ వేసింది. అలాగే ప్రపంచ 11వ ర్యాంకర్, థాయ్‌లాండ్‌కు చెందిన బుసానన్ ఒంగ్ బమ్‌రుంగ్‌ఫన్‌పై సింధు తన అధిపత్యాన్ని చాటుకుంది. అమె 21-17, 21-19తో బుసానన్‌ను ఓడించింది. 50 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సింధు గట్టిపోటీ ఎదుర్కొన్నా కీలక దశలో పాయింట్లు గెలిచి విజయాన్ని ఖరారు చేసుకుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో భారత్ స్టార్ లక్ష్యసేన్ సంచలన విజయంసాధించాడు. ప్రపంచ7వర్యాంకర్, మలేషియాకు చెందిన జిజియాతో జరిగిన తొలిరౌండ్‌లో ప్రపంచ17వ ర్యాంకర్ లక్ష్యసేన్21-14,13-21,21-13తో గెలిచాడు. 57 నిముసాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో అత డి అటలో నిలకడ లోపించింది. అయితే కీలక దశలో అతడు గాడిలో పడటంతో విజ యం దక్కింది. నిర్ణాయక మూడో గేమల్లఓ స్కోరు 15-11 వద్ద లక్ష్య సేన్ వరుసగా 5 పాయింట్లు గెలిచి 21-11తో విజయానికి చేరువై, తర్వాత రెండు పాయింట్లు కోల్పోయాక, మరో పాయింట్ నెగ్గి విజయాన్ని ఖరారు చేసకున్నాడు. కాగా మహి ళల డబుల్స్‌లో పుల్లెల గాయంత్రి-ట్రెసా జాలీ జోడీ 21615, 21-14తో చైనీస్ తైపీ హు లింగ్ ఫాంగ్-జెంగ్ యు చియె జంటను ఓడింది. పురుషుల డబుల్ల్ఓ డిఫెండింగ్ జోడీ సాత్విక్-చిరాగ్ శెట్టి జోడీ 12-21, 21-19, 21-18తో లీజె హుయో-యాంగ్ సో సువాన్ జంటను ఓడించింది.



# ఆసియా ఛాంపియన్స్‌గా భారత్

### హాకీ జట్టును విజయ పథంలో నిలిపిన దీపిక

### చైనాకు షాకిచ్చి మూడోసారి అరుదైన రికార్డు



**ఢిల్లీ:** నరాలు తెగేనఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో భారత్ మహిళల హాకీ జట్టు అద్భుతం చేసింది. మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో చూనాను ఓడించి టైటిల్‌ను సొంతం చేసుకుంది. తద్వారా ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. సొంతగడ్డపై జరిగిన ఈ మెగా టోర్నీ భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగింది. అద్భుత విజయాలతో సెమీస్‌కు చేరుకున్న సలీమా బృందం అక్కడ జపాన్‌ను ఓడించి, ఫైనల్‌కు చేరుకుంది. వరుసగా ఆరో గెలుపు నమోదు చేసి తుది పోరుకు అర్హత సాధించింది, ఈ క్రమంలో జరిగిన ఫైనల్స్‌లో పారిస్ ఒలింపిక్స్ సిల్వర్ విజేత, ఆసియా క్రీడల ఛాంపియన్ అయిన చైనాతో తలపడింది. ఆద్యాంతం ఆసక్తి రేపిన ఈ మ్యాచ్‌లో భారత్ మహిళా జట్టు చైనాను 1-0తో ఓడించి ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ మెగా టోర్నీలో భారత్ ఛాంపియన్‌గా నిలవడం ఇది మూడోసారి. దీంతో దక్షిణ కొరియాతో కలిసి ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక టైటిళ్లు సాధించిన జట్టుగా అగ్రస్థానంలో నిలిచింది. ఇక చైనాతో ఫైనల్లో బారతన తరపున దీపికా చేసిన ఒకే ఒక్క గోల్‌తో సలీమా బృందానికి విజయం సొంతమైంది. మూడో క్వార్టర్‌లో ఆమె గోల్ కొట్టి భారత్‌ను విజయపథంలో నిలిపింది. కాగా ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో 2016, 2023లో భారత్ మహిళా హాకీ జట్టు ఛాంపియన్‌గా నిలవగా, 2013, 2018లో రన్నరప్ ట్రోఫీతో సరిపెట్టుకుంది.

## ఫుట్‌బాల్ స్కేటింగ్ వరల్డ్ కప్‌కు ఇండియా టీమ్ ఫైనల్

**ఢిల్లీ:** ఫుట్‌బాల్ స్కేటింగ్ వరల్డ్ కప్‌కు ఇండియా టీమ్ ఫైనల్ అయింది. ఈ మేరకు సీనియర్, జూనియర్ జట్లను ప్రకటించారు. వీటికి అబ్దుల్ క్వాదీర్ కోచ్‌గా వ్యవహరించనున్నాడు. ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో మొత్తం 33 దేశాలు పాల్గొంటున్నాయి. ఈ ఫుట్‌బాల్ స్కేటింగ్ వరల్డ్ కప్ టోర్నీకి టర్కీ వేదిక కానుంది. ఈ టోర్నమెంట్ 26వ వరకూ జరుగనుంది.

ఈ మేరకు సీనియర్స్ జట్టులో తెలంగాణ నుండి మహ్మద్ అబ్దుల్ రకీబ్ ఉద్దీన్, తోట భార్గవ రాకేశ్, సల్లా నేత్ర, గుజరాత్ నుండి బెత్వాల మహ్మద్ హంజా షాబొద్దీన్, ఆంధ్రప్రదేశ్ నుండి మహ్మద్ నసీరుద్దీన్ ఉన్నారు. ఇక జూనియర్స్ టీమ్‌లో తెలంగాణకు చెందిన మహ్మద్ అబ్దుల్ రెహమాన్, మహ్మద్ అలీ అక్బర్, భూసా అనంత లక్ష్మీ గంగా ప్రసాద్, మహామరియం, మిత్ర ఆరోష్, మహారాష్ట్ర నుండి ఆదిత్య అవినాష్ మొగ్రే, రోహిత్ తవాడే, గుజరాత్ నుండి వివేక్ పటేల్, ఆంధ్రప్రదేశ్ నుండి పుసర్ల అభిజిత్ ఉన్నారు.

ఆట

# టాప్ 6లో కీలక మార్పులు

### టీమిండియా ప్లేయింగ్‌లో మార్పు

## గవాస్కర్ ట్రోఫీకై భారత్ వ్యూహం



**ఢిల్లీ:** అందరూ ఆసక్తికంగా ఎదురు చూస్తున్న ప్రతిష్టాత్మక బోర్డర్ గావస్కర్ ట్రోఫీ-2024 మరికొద్ది గంటల్లో ప్రారంభమవుతోంది. ఈ నెల 22 నుండి పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో భారత్, ఆస్ట్రేలియా మధ్య తొలి టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే కెప్టెన్ రోహిత్ శర్మ ఈ జట్టులో లేదు. స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ కూడా గాయపడ్డాడు. ఈ క్రమంలో పెర్త్ వేదికగా ఆస్ట్రేలియాతో తొలి టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. టీ20 వరల్‌న ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు చేరేందుకు ఈ గావస్కర్ ట్రోఫీ టిమిండియాకు కీలకం కానున్న దృష్ట్యా ఇందుకు గాను వ్యూహాత్మకంగా ముందుకెళ్లాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో జట్టులో కీలక మార్పులు చేస్తోంది. ఇప్పటికే టీమిండియా ఆస్ట్రేలియాలో ఈ నెల 19వ తేదీ నుండి మొదటిసారి ఇక్కడ ప్రాక్టీస్ చేసింది. ఈ సమయంలో ఫీల్డింగ్ కసరత్తుల నుండి నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ వరకూ ఇలా ఎన్నో సంకేతాలు వెలువడ్డాయి. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ అందుబాటులో లేకపోవడంతో ప్లేయింగ్ 11 ఎవరుంటారనేది సందిగ్ధమైంది. ఇదే సమయంలో ఈ ఇద్దరి స్థానాన్ని సరిగ్గా ఎవరు భర్తీ చేయగలదనేదానిపై సెలక్టర్ల కమిటీ కసరత్తు చేసింది. పెర్త్ టెస్టులో బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎవరిని చేర్చాలనే విషయంలో టీమిండియా ముందు పెద్ద చిక్కు వచ్చి పడింది. బోర్డర్ గావస్కర్ ట్రోఫీ తొలి టెస్టులో టీమిండియా కీలక ప్లేయర్లు లేకుండానే బరిలోకి దిగుతోంది. అలాగే ఇదే సమయంలో మరికొన్ని ప్రయోగాలకు సిద్ధమైంది. టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ ఎలా ఉంటుందో అనేదానిపై మేనేజ్‌మెంట్ కొన్ని మార్పులు చేసింది. ఆప్టస్ స్టేడియంలో జరిగిన టీమిండియా తొలి ప్రాక్టీస్ సెషన్ నుంచే దీనికి సంబంధిం అమలు చేస్తోంది. ఈ క్రమంలో టీమిండియా ప్లేయింగ్‌లో దీంతో టాప్-6 ఎవరనేది ఖరారైంది. గావస్కర్ ట్రోఫీ మ్యాచ్ ప్రారంభించే ముందు టీమిండియా ఫీల్డింగ్‌లో విభిన్నమైన కసరత్తులు చేసింది. ఈ సమయంలో మ్యాచ్ ఆడబోయే ప్లేయింగ్ 11పై పలు కీలక సూచనలు ఇచ్చింది. ముఖ్యంగా బ్యాటింగ్ లైనప్ గురించి సూచనలు ఇచ్చింది. దేవదత్ పడిక్కల్ మొదటి స్లిప్‌లో వికెట్ కీపర్ రిషబ్ పంత్‌తో పాటు, విరాట్ కోహ్లీ రెండవ స్లిప్‌లో, కెఎల్ రాహుల్ మూడో స్లిప్‌లో ఉండగా, యశస్వి జై స్వాల్ గల్లీ పొజిషన్లఓ ఉండనున్నారు. ఇక ధ్రువ్ జురెల్ సిల్లీ పాయింట్‌లో ఉండనున్నాడు. ఈ ప్లేయరున ప్లేయింగ్ 11లో చోటు సంపాదించడమే కాకుండా, ఫీల్డ్ పొజిషన్ కూడా అదేవిధంగా ఉండనుంది. బ్యాట్స్‌మెన్‌లను వేర్వేరు నెట్‌లలో జోడీగా పంపనున్నారు. ఇందులో కేఎల్ రాహుల్ మొదటి నెట్‌లో ఓపెనర్ యశస్వీ జైస్వాల్‌తో ఉండాడు. పడిక్కల్ తదుపరి నెట్ సెషన్‌లో కోహ్లీతో ఉండనున్నాడు. ఇది శుభ్‌మాన్ గిల్ స్తానంలో పడిక్కల్ 3వ స్థానంలో ఆడతాడు. దీంతో రిషబ్ పంత్, జురెల్ తదుపరి లైన్‌లో అంటే నంబర్ 5, 6 స్థానాల్లో ఉంటారు. ఇక సర్ఫరాగజ్ ఖాన్, రవీంద్ర జడేజాలు త్రోడౌన్ స్పెషలిస్టలను ఎక్కువగా ఎదుర్కేందుకు సిద్దమవుతున్నారు. అలాగే బ్యాకప్ ఓపెనర్‌గా ఆస్ట్రేలియాకు తీసుకెళ్లిన అభిమన్యు ఈశ్వరన్ పెర్త్ టెస్టులో అరంగేట్రం చేయబోడం లేదు. జైస్వాల్‌తో కలిసి రాహుల్ ఓపెనింగ్ చేయనున్నారు. మొత్తం మీద ఈ సారి గావస్కర్ ట్రోఫీని కైవసం చేసుకునే పట్టుదలతో టీమిండియా రంగంలోకి దిగుతోంది.

## ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్‌పై నిషేధం


**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజను ప్రారంభానికి ముందే ముంబై ఇండియన్స్‌కు భారీ షాక్ తగలింది. గత ఐపీ



ఎల్ సీజన్‌లో లక్నోసూపర్ జెయింట్స్‌తో ఆడిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ మెయిన్‌టెయిన్ చేసినందుకుగాను కెప్టెన్ హార్దిక్ పాండ్యాపై ఓ మ్యాచ్ నిషేధం విధించారు. గత సీజన్‌లో అదే చివరి మ్యాచ్ కావడంతో రానున్న ఐపీఎల్ సీజనులోని తొలిమ్యాచ్‌లోనే నిషేధాన్ని అమలు చేస్తున్నట్లు ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిర్వహక బోర్డుప్రకటించింది. ఒకమ్యాచ్ నిషేధంతో పాటు, హారిర్ధక్‌కు రూ. 30లక్షల జరిమానా విధించినట్లు వెల్లడించింది. అంతేకాకుండా తదుపరి మ్యాచ్‌లో హార్థిక్ ఇంపాక్ట్‌ప్లేయర్‌గానూ బరిలోకి దిగకూడదని కండిషన్ పెట్టింది. హార్థిక్‌తో పాటు, నాటి మ్యాచ్‌లోని సభ్యులైని ప్రతీ ఆటగాడికి రూ. 12 లక్షలు, లేదంటే మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా వర్తిస్తుందని స్పష్టం చేసింది.

## ఎస్ఎంఎస్‌లను మాయం చేయడమే గూగుల్ టార్గెట్!

**వాషింగ్టన్, నవంబరు 21:** అంతర్గత కంప్యూటర్‌లో భాగంగా పంపిన కొన్ని రకాల సందేశాలను డిలీట్ చేసేయాలని టెక్ దిగ్గజం గూగుల్ తన ఉద్యోగులకు కొన్నేళ్లుగా చెబుతోంది. అంతే కాదు, కొన్ని రకాల పదాలను వినియోగించడం మానివేయాలని సూచించింది. కంపెనీపై యాంటీ ట్రస్ట్ కేసులు రాకుండా ఈ చర్యలను తీసుకుంటుంది. కానీ, న్యాయస్థానాల్లో అభ్యంతరాలు రావడంతో తన విధానాలను మార్చుకుంది. తన ప్రత్యర్థిగా యాహూ ఉన్న రోజుల్లో ఓ యాంటీ ట్రస్ట్ దర్యాప్తును ఎదుర్కొంది. దీనితో 2008నుంచి గూగుల్ తన ఉద్యోగులకు ఇలాంటి మెమోలను పంపి అప్రమత్తం చేయడం ప్రారంభించినట్లు కథనంలో వెల్లడయింది. ఊహాగానాలు, వెక్కిలింతలకు ఉద్యోగులు దూరంగా ఉండాలి. హాట్ టాపిక్స్ అయిన సందేశాలు ఒకరి నుంచి మరొకరికి పంపే సమయంలో ఒకటికి, రెండుసార్లు ఆలోచించుకోవాలి. అంతేకాదు, మెమోలో వాస్తవాలు తెలియకుండా ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని మెమోలో పేర్కొంది. అదే సమయంలో గూగుల్ తన ఇన్‌స్టెంట్ మెసేజింగ్ యాప్ టెక్నాలజీని కూడా



మార్చింది. కొన్ని రకాల పదాలను మర్నాటికల్లా తొలగించేటట్లు ఏర్పాట్లు చేసింది. అంతేకాదు, వీటిపై అటార్నీక్లైంట్ ప్రివిలైజ్డ్ అని ఉంచమని ఉద్యోగులను ప్రోత్సహించింది. అప్పుడు దానిని రహస్య సమాచారంగా భావించి బహిర్గతం చేయరు. గూగుల్ మొత్తం మూడు యాంటీట్రస్ట్ కేసులను ఎదుర్కొంది. అంతర్గత కమ్యూనికేషన్లలో ఇలాంటిచర్యలతో అన్నిచోట్లా న్యాయమూర్తుల నుంచి విమర్శలు ఎదుర్కొంది. 2008లో పంపిన మెమోలపై ఇంజినీరింగ్ ఎగ్జిక్యూటివ్‌లో వాకర్, బిల్ కొహ్రన్ సంతకాలు చేశారు. విచారణ ఓ కేసు విషయంలో వాకర్ న్యాయమూర్తి ఎదుట కనిపిస్తున్నారు. 'ఇదేమీ రహస్య సంస్కృతిని ప్రోత్సహించడం కాదు' అని పేర్కొన్నారు. గూగులర్లకు కొన్ని అర్థాలు తెలియక పోవడమే సమస్యగా మారిందని పేర్కొన్నారు.

# అదానీ ఇన్వెస్టర్లకు రూ.2.80 లక్షల కోట్ల నష్టం

**ముంబై, నవంబరు 21:** భారీ కాంట్రాక్టులు దక్కిం చుకొని లాభపడేందుకుగానూ భారతీయ అధికారులకు దాదాపుగా రూ.2,236 కోట్ల భారీ లంచాలు చెల్లించడానికి అంగీకరించారంటూ



అదానీ గ్రూప్ అధినేత గౌతమ్‌అదానీపై అమెరికాలో లంచం, మోసపూరిత కుట్ర కింద నేరాభియోగాలు నమోద యిన విషయం విదితమే. అరెస్ట్ వారెంట్ కూడా జారీ అయిందంటూ వార్తలు వెలు వడడం అదానీ గ్రూప్ కంపెనీ ల షేర్లపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపింది. గురు వారం మార్కెట్ ప్రారంభ సెషన్‌లో అదానీ గ్రూపునకు చెందిన 10 లిస్టెడ్ కంపెనీల షేర్లు అమాంతం పతనమయ్యాయి. దాదాపు అన్ని కంపెనీల షేర్లు లోయర్ సర్క్యూట్ స్థాయులకు పడిపోయాయి. సుమారు 20 శాతం మేర షేర్లు క్షీణించాయి. అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ పోర్ట్స్, అదానీగ్రీన్‌తో పాటు అన్నికంపెనీల షేర్లు ఈ జాబితా లో ఉన్నాయి. తీవ్ర అమ్మకాల ఒత్తిడితో అదానీ గ్రూప్ నకు చెందిన 10లిస్టెడ్‌కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లు నిమిషాల వ్యవధిలోనే ఏకంగా రూ.2.80 లక్షల కోట్లకుపైగా నష్టపోయారు. 10 లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ మంగళవారం రూ.14,24,432.35 కోట్లుగా ఉండగా, గురువారం రూ.11,91,557.79 కోట్లకు దిగజారింది. దీనిని బట్టి గురువారం ఆరంభ సెషన్‌లో ఇన్వెస్టర్లు దాదాపు రూ.2.80 లక్షల కోట్ల మేర నష్టపోయారు. అదానీ గ్రూప్‌కు చెందిన తొలి కంపెనీ అదానీ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ అత్యధికంగా వాల్యుయేషన్‌ను కోల్పోయింది. ఈ కంపెనీ షేర్లు 20 శాతం దిగజారాయి. దీంతో మంగళవారం రూ.2,820.2వద్ద షేరు విలువ గురువారం రూ.2,256.2 స్థాయికి పతన మైంది. దీంతో ఈకంపెనీ మార్కెట్ విలువ ఒక్కరోజే రూ.61,096.85 కోట్లు తగ్గి రూ.2,60,406.26కి పడిపోయింది. అదానీపోర్ట్స్ షేర్లు 20శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ షేర్లు 19శాతానికిపైగా, అదానీ పవర్ లిమిటెడ్ షేర్లు 18శాతం, అదానీఎనర్జీ సొల్యూషన్స్ షేర్లు 20శాతం, అదానీ విల్మార్ లిమిటెడ్ షేర్లు 10శాతం మేర నష్టపోయాయి. అదానీ గ్రూప్ పెట్టు బడులు పెట్టిన ఇతర కంపెనీలషేర్లు కూడా భారీ నష్టాలను చవిచూశాయి. అంతేకాకుండా అదానీ గ్రూపునకు భారీగా రుణాలు ఇచ్చిన ఎస్‌బిఐ షేర్లు కూడా గురువారం పతనమ య్యాయి.

## ఐపిఒకు తొలిసారి హైదరాబాద్ కంపెనీ

**ముంబై, నవంబరు 21:** స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులకు అలర్ట్. హైదరాబాద్‌కి చెందిన మరో కంపెనీ తొలి పబ్లిక్ ఆఫర్‌కి వస్తోంది. కంపెనీల్లో మానవ వనరుల విభాగం సంబంధించిన టెక్నికల్ సర్వీసెస్ అందించే సీఐఈఎల్ హెచ్‌ఆర్ సర్వీసెస్ ఐపీఓ త్వరలోనే రానుంది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫ్ (ఐపీఓ)కు వస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. ఇందుకు అనుమతి కోరుతూ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూ రిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాకి ముసాయిదా పత్రాలను అందించింది. సీఐఈఎల్ హెచ్‌ఆర్ సర్వీసెస్ సంస్థ ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.335 కోట్లు విలువైన తాజా షేర్లను జారీ చేయ నున్నట్లు తెలిపింది. ఇక ఆఫర్ ఫర్ సేల్ కింద ప్రమోటర్లు, వాటాదార్లు తమ వాటా నుంచి 47,39,336షేర్లను విక్రయించనున్నారు. ఒక్కో షేరు ఫేస్ వాల్యూ రూ.2గా నిర్ణయించారు. ఈ ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను తమ అనుబంధ కంపెనీల్లో పెట్టుబడి పెట్టడంతో పాటు అదనంగా వాటాల కొనుగోలుకు వినియోగిస్తామని, కంపెనీ మూలధన అవసరాలకు, ఇతర సంస్థల కొనుగోళ్లు చేసేందుకు ఉపయోగిస్తామని సీఐఈ ఎల్ హెచ్‌ఆర్ సర్వీసెస్ తెలిపింది. ఈ సంస్థను పాండియా రాజన్ కురుప్పస్వామి స్థాపిం చారు. ప్రస్తుతం ఆయన చైర్మన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారు. మా ఫియో మేనేజ్మెంట్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే హెచ్‌ఆర్ సంస్థ ప్రమోటర్లుగా ఉన్న హేమలత రాజన్, కురుప్పస్వామి ఈ సంస్థలో ప్రమోటర్ డైరెక్టర్లుగా ఉన్నారు. మా ఫియో మేనేజ్మెంట్ సంస్థను గ్లోబల్ స్టాఫింగ్ కంపెనీ కొనుగోలు చేసిన తర్వాత ఈ సంస్థలను స్థాపించినట్లు తెలుస్తోంది.

## నిధుల దుర్వినియోగంపై అదానీ స్పందన

**ముంబై, నవంబరు 21:** తమపై వచ్చిన ఆరోపణలపై అదానీ గ్రూప్ స్పందించింది. సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి లంచం ఇవ్వజూపారంటూ వచ్చిన అభియోగాలను తోసిపుచ్చింది. అదానీ గ్రూపుపై అమెరికా ప్రాసిక్యూటర్లు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని కొట్టి పారేసింది. చట్టాలకు లోబడి తమ గ్రూపు నడుచుకుంటోందని వివరణ ఇచ్చింది. న్యాయపరంగా ముందుకెళ్లే చూస్తున్నామని, సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడంలో భాగంగా



అదానీ గ్రూప్ రూ.2100 కోట్లు భారత అధికారులకు లంచం ఇవ్వజూపిన ఆరోపణలతో పాటు, దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చారంటూ అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయి. గౌతమ్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదైనట్లు అక్కడి అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో అదానీ గ్రూప్ స్టాక్స్ భారీగా పడిపోయాయి. ఈ వ్యవహారం రాజకీయంగానూ దుమారంరేపింది. దీంతో కాంగ్రెస్, భాజపాల మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. అవి కేవలం నేరారోపణలు మాత్రమేనని అదానీ గ్రూపు ప్రతినిధి పేర్కొన్నారు. దోషులుగా రుజువయ్యే వరకు నిందితులను నిర్దోషులుగా భావించాల్సి ఉంటుందన్నారు. పాలనా వ్యవహారాల్లో, పారదర్శకత విషయంలో అదానీగ్రూప్ ఎప్పుడూ అత్యున్నత ప్రమాణాలు పాటిస్తోంది. తాము కార్యకలాపాలు నిర్వహించే ప్రతిచోటా వీటిని పాటిస్తూ వస్తున్నామని, చట్టాలను గౌరవిస్తూ, వాటికి లోబడి నడుచుకుంటున్నందున వాటాదారులు, భాగస్వాములు, ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని అదానీ గ్రూపు ఓ ప్రకటనలో పేర్కొంది.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.